
వస్తున్నారు
Sree Venkateswara
Killi & Cool Drink Shop,
Near R. T. C. Bus Stand,
CHIRALA: (A. P.)
బుల్లెమ్మ బుల్లోడు
శ్రీ ఫిలింస్
SUVARNA

సచిత్ర మాస పత్రిక

7 A. శివాజీ స్ట్రీట్

టి. నగర్, మద్రాసు-17

ఫోన్ : 442001

విడి ప్రతి వెల

ఒక రూపాయి

ఏడాది చందా

పన్నెండు రూపాయలు

సంపుటి 9

డిసెంబరు 1971

సంచిక 12

సంస్థాపకులు:

కీ. శే. వి. వి. రాఘవయ్య

మేనేజింగ్ ఎడిటర్ :


శ్రీమతి వి. లీలావతి రాఘవయ్య

Edited & Published by V. Leelavaty Raghavaiah, 7-A, Sivaji Street, Madras-17 and Printed by B. V. Narasimha Rao, at Sri Krishna Chitra Printers, 7, Nageswara Rao Road, Madras-17

ముఖచిత్రం

శ్రీ విజయ వెంకటేశ్వర ఫిలిమ్స్

'పవిత్ర హృదయాలు'


డిసెంబర్
4
విడుదల!
అతిగా ప్రేమించిన భర్త
ఆ భర్త తండ్రిపైనే పగబూనింది
పగ-ప్రేమల మధ్య నలిగి
పోయిన పడుచు గాథ!
సుందర్‌లాల్ నహతా
సమర్పించు
శ్రీకాంత్ & శ్రీకాంత్
ఎంటర్‌ప్రైజెస్ వారి
పగబట్టిన పడుచు
దర్శకత్వం:
వి. రామచంద్రరావు B.A., (HONS)
సంగీతం:
ఎమ్. రంగారావు
రాజశ్రీ
రిలీజ్
PARTHAN
MOULIS

తొలిమాట

పచ్చగా కళకళ లాడుతూన్న దేశాన్ని. దేశ సౌభాగ్యాన్ని నాశనం చేయటమే దుర్మార్గుల ఆశయం. వారి కోరిక నెరవేరేంతవరకు నిద్ర పోలేరు. ఇవతలి వారు ఎంత శాంతియుతంగా వున్నా రెచ్చగొట్టేందుకు గిల్లి కజ్జా పెట్టుకునేందుకు ప్రయత్నిస్తూనే వుంటారు. పైగా అనూహ్యమైన నేరారోపణ చేస్తారు. బంగ్లా దేష్‌లో ముక్తివాహినీ విజృంభణ పాకిస్తానీయులకు ఆటకట్టయింది. వారికి ఆయుధాలు, సలహాలు భారత దేశం నుంచే వస్తున్నాయని పాకిస్తాన్ మిలటరీ ప్రభుత్వం నిందారోపణ చేసింది, చేస్తున్నది. అంతేకాదు—భారత దేశానికి పాకిస్తాన్‌పై దురాక్రమణ చేయడమే ముఖ్య ఉద్దేశ్యం అన్నట్లుగా మిలటరీ ప్రభుత్వ కబంధ హస్తాలలో నలిగి పోతున్న పాకిస్తాన్ ప్రజలకు చెప్పి, నమ్మించేందుకు ప్రయత్నిస్తూంది పాకిస్తాన్. సరిహద్దులు దాటి వచ్చిన యుద్ధ విమానాలు గతి ఏమౌతుందో వారికి బాగా తెలిసి కూడా వచ్చారు. మనవారు వాటిని కూల్చి వేశారు. ఇది వారి మనసుల్లో వున్న అవినీతికి నాంది! యుద్ధానికి తిరిగి ఉపక్రమించారు. కానీ, జాతిని కోరే భారత దేశానికి అపజయం జరుగదు. బాగా బుద్ధి చెబుతుంది. పాకిస్తాన్ కిది మరో మారు గుణపాఠం చెప్పడం భారత దేశానికిది మరో సవాల్! ...

జైహింద్!

ఉత్తరాలు

దీపావళి సంచికలో శ్రీ పురాణం సుబ్రహ్మణ్యశర్మగారి ''ఉప్పు బస్తాలు'' కథ మీ పత్రికకి హైలైట్. పేరుకి తగ్గట్టు ఉప్పగా కాకుండా, ఘాటుగా వుంది. ఇటువంటి కథలు ప్రస్తుత పరిస్థితుల్లో చాలా అవసరం. కథకులు కథని బాగా నడిపించారు. వారికి మీ పత్రిక ద్వారా నా ధన్యవాదాలు.

—ప్రవరాజు పాండురంగారావు,
రాజకోట్.

దీపావళి సంచికలో పురాణం వారి ''ఉప్పు బస్తాలు'' కడు రమ్యంగా వుంది. చివరకు, సీత జడలానే కళ్ళ నిండా నీరు తెప్పించింది. ''ఆయమ్మకథ మరోసారి చెబుతా''నని ఆలస్యంగా చెప్పినా. బీనాదేవి కథ "డబ్బు" చాలా బాగుంది.

—శ్రీధరమూర్తి,
రాజ్‌కోట్.

ఈమధ్య 'జ్యోతి' జ్యోతివలె దేదీప్యమానంగా వెలుగుతున్నది. కృషి చేస్తున్న మీరు గొప్పవారు. స్పెషల్ యిష్యూ చాలా బాగుంది. అది ముఖ్యంగా శ్రీ రాఘవయ్యగారికి అంకితమివ్వటం చాలా సముచితమయిన కార్యము. వారి ఆత్మ ఆనందంతో వెలుగుతూందనటంలో సందియమే మాత్రమూ లేదు.

ఇక కథల గురించి, మిగిలిన వాటిని గురించి వ్రాస్తే పొగడ్త అనిపించుకుంటుంది. కారణము మీకు తెలుసు. చెత్త వాటికి మీరు ప్రాధాన్యము యివ్వరు కదా?

—కె. రవీంద్రప్రసాద్,
అంగలకుదురు.

ఈ నెల మీ (మా) "జ్యోతి" నిజంగా మా హృదయాల్లో జ్యోతి వెలిగించిందనటంలో అతిశయోక్తి లేదు. ముఖచిత్రం చాలా ముచ్చటగా ఉంది. నవంబరు నెల జ్యోతిలో కథలు, జోక్స్, కార్టూన్స్ చాలా బాగున్నాయి.

—వి. కోటేశ్వరరావు,
విశాఖపట్నం - 1.

నవంబర్ ''జ్యోతి'' బాగుంది కాని స్వర్గంలో అర్ధ రాత్రి సూర్యదర్శనం' కథాగమనంవరకూ బాగుంది కాని చివరన ఏమిటో అర్థం గావటం లేదు. కార్టూన్లు బాగున్నాయి. 'ఇది కలకత్తా' కథ లాంటి స్కెచ్ చిన్నదయినా - అదో తమాషాగా వుంది.

—బి. విష్ణువర్ధనరావు,
వరంగల్.

రాజకీయాలు

శ్రీమతి ఇందిరాగాంధీ విదేశ పర్యటన ముగించుకుని వచ్చారు. పాశ్చాత్య దేశాల నాయకులతో తాను జరిపిన చర్చలు సంతృప్తికరంగా వున్నాయనీ, ఇప్పుడు వారంతా బంగ్లాదేశ సమస్యను మరింత బాగా అర్థం చేసుకున్నారనీ ఆమెఅన్నారు. అయితే బంగ్లాదేశ్ సమస్యపై భారత దేశపుదృక్పథాన్ని పాశ్చాత్యదేశా లన్నిటి లోనూ ఫ్రాన్సు లాగా అర్థం చేసుకున్న దనీ. అన్నిటికంటే అమెరికా చాలా తక్కువ అర్థంచేసుకున్నదనీ విలేఖరులు వ్రాస్తున్నారు. అమెరికాకు మన దృక్పథం బాగా అర్థం కాకపోవడంలో ఆశ్చర్యం లేదు. ఎందుకంటె మొదటినుంచి అమెరికా పాకిస్తాన్‌ను బలపరుస్తూనే వుంది. ఆగ్నేయ ఆసియాలో రాజకీయ బ్యాలన్స్ కోసం పాకిస్తాన్ ముక్కలు కావడం, భారతదేశం రాజకీయంగా బలపడడం దానికిష్టంలేదు. ఇది అమెరికన్ అంతర్జాతీయంగా రాజకీయ వ్యూహంలో ఒక భాగం. అయితే పాకిస్తాన్ చేసిన పనిని సమర్థించడం, కనీసం బాహాటంగా బలపరచడం. యిప్పుడు యిబ్బందికరంగా తయారయింది. కాబట్టే ఆయుధాలసప్లయి ఆపివేశామంది. కాని ఇతర దేశాలద్వారా అమెరికన్ ఆయుధాలు పాకిస్తాన్‌కు ముడుతూనే వున్నాయని పత్రికల్లో వార్తలు వెలువడ్డాయి. యాహ్యాఖాన్ అవామీలీగ్ నాయకులతో సంప్రతింపులు జరిపితే బాగుంటుందనీ. అవామీ లీగ్ నాయకులు పూర్తి స్వాతంత్ర్యం కోరకుండా వున్నట్లయితే సమస్య సుళువుగా పరిష్కార మవుతుందనీ అమెరికా భావిస్తోంది. ఇందులో షేక్ ముజిబుర్ రహమాన్ విడుదల, ఆయనతో సంభాషణల వంటి ప్రసక్తి లేదు. ఇలాంటి రాజకీయాలతో అమెరికా బాంగ్లాదేశ్ సమస్య శాంతియుత పరిష్కారానికి ఎంతవరకు తోడ్పడగలదో మనం అర్థం చేసుకోవచ్చును.

ఏమైతేనేం, ఢిల్లీ అభిజ్ఞవర్గాలవారు చెప్పేదానిని బట్టి, శ్రీమతి ఇందిరాగాంధీ కలుసుకున్న పాశ్చాత్య నాయకులు బంగ్లాదేశ్ సమస్యకు రాజకీయ పరిష్కారాన్ని సాధించామంటూ యాహ్యాఖాన్‌కు లేఖలు వ్రాశారట. అవామీలీగ్ నాయకులతో చర్చలుజరిపి సమస్యను పరిష్కరించమని హితబోధ చేశారట. అయితే ఇదంతా బధిర శంఖారావ మేమోననే సందేహం చాలమందికుంది. చెప్పినమాట వినకపోతే చర్య తీసుకుంటామని వార్నింగిస్తే తప్ప ఉత్తరాలవల్ల ఏమైనా ఫలితముంటుందా? వుండవచ్చు. లేదా ఉండ

పోవచ్చును. అందుకే భారతదేశం తొందర పడి యుద్ధానికి దిగిందని అగ్రరాజ్యాల వారు నిందించకుండా వారికి కొద్దిగా వ్యవధి యివ్వాలని. సాధ్యమైనంతవరకు యుద్ధం లేకుండా సమస్యా పరిష్కారానికి ప్రయత్నించాలనీ ప్రధాన మంత్రి అభి ప్రాయపడుతున్నారు

మొత్తంమీద బంగ్లాదేశ్ విషయంలో ప్రపంచంలోని అన్ని రాజ్యాలవారూ ...నాతో సహా బంగ్లాదేశ్ నాయకులతో చర్చించి సమస్యను పరిష్కరించమని పాకిస్తాన్‌కు నొక్కిచెబుతున్నారు. ఎంత సన్నిహిత మిత్రులకైనా పట్టపగలు తప్పు పని చేసి దొరికిపోయినవారిని బాహాటంగా సమర్థించడం ఇబ్బందిగదా.


అయితే యీ సమస్య అగ్రరాజ్యాలు సావకాశంగా, కర్ర విరక్కుండా పాము చావకుండా, పరిష్కరిస్తాయని కూచోడం భారతదేశానికి సాధ్యంకాదు. ఎందుకంటే ప్రతిరోజూ ఒక కోటిమంది శరణార్థులకు తిండి పెట్టాలి, సేనల్ని సరిహద్దులవద్ద యుద్ధానికి సిద్ధంగా వుంచాలి.

కాబట్టి వ్యవధి అనేది నెలల తరబడి కాకుండా రాబోవు రెండు మూడు వారాలలో అటో ఇటో తేలిపోవచ్చునని అభిజ్ఞ వర్గాలవారు భావిస్తున్నారు. ఎందుకంటె తూర్పు పాకిస్తాన్‌లో వర్షాకాలం అంతం కావచ్చింది. కాబట్టి ముక్తివాహినీ వీరుల దాడి తీవ్రం కావచ్చును. భారతశంఖదే తగుసమయం చూసి, అంటే ఇక యుద్ధం తప్పనిసరి అనుకున్నప్పుడు, బంగ్లాదేశ్‌ను గుర్తించవచ్చును. రెండు మూడు వారాలలో ఏదో ఒకటి జరగడం తప్పదంటున్నారు. వేచిచూడాలి.

* * *

సందట్లో సడేమియా లాగ కొత్త కాంగ్రెసువారు బలవంతంగా. పాత కాంగ్రెసు అధీనంలో వున్న జంతర్ మంతర్ కార్యాలయాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఒక ఏడాదిపాటు కోర్టువెంట తిరిగి కాడెద్దుల చిహ్నాన్ని సంపాదించుకున్నవారు కావాలంటే మరొక ఏడాదిపాటు కోర్టుచుట్టూ తిరిగి కాంగ్రెసు కార్యాలయాన్ని స్వాధీనం చేసుకోరాదా అంటున్నారు పెద్దలు. అంటే వారిభావం? వచ్చిన పాముని కర్రతో కొట్టడ మెందుకని. పెద్ద అన్యాయం జరిగిపోయిందని గగ్గోలుపెడుతున్నారు పాత కాంగ్రెసు నాయకులు, ఈ గొడవంతా ప్రజలు పట్టించుకోక పోయినా, పెద్ద పత్రికలవారంతా పాత కాంగ్రెసు అభిమానులు కావడంచేత ఈ గగ్గోలు తాటికాయలంతేసి అక్షరాలతో అచ్చవుతూంది, చివరికి ఢిల్లీ మేజిస్ట్రేటు ఆజ్ఞానుసారం పోలీసులు జంతర్ మంతర్ కార్యాలయానికి తాళాలువేసి సీలు చేశారట. సాదిక్ ఆలీగారు నిరాహారదీక్ష విరమించారట. తాత్కాలికంగా పాతకాంగ్రెస్ వారి పరువు నిలబడింది.

* * *



కొత్తగా ఐక్యరాజ్య సమితిలో ప్రవేశించిన చైనా ప్రతినిధి తొలి ప్రసంగంతోనే అందరినీ అదరగొట్టేడు. జనరల్ అసెంబ్లీలో 55 మంది చైనాకు స్వాగతమిస్తూ ప్రసంగించిన తరవాత, చైనా డిప్యూటీ విదేశాంగ మంత్రి దయావో కువాన్ హువా వుపన్యసిస్తూ అమెరికా అగ్రరాజ్యంగా పెత్తనం చెలాయిస్తున్నదని దుయ్యబట్టి, వలస విధానాన్నీ సామ్రాజ్యవాదాన్నీ, ఇస్రెయిలీ యందు జాత్యహంకారాన్ని ఖండించాడు. ఇందుకు తటస్థదేశాల ప్రతినిధులంతా హర్షధ్వానాలు చేశారట, అగ్ర రాజ్యాల ప్రతినిధులు విశ్చేష్టులయారట.

ఇరవై రెండేళ్ళపాటు చైనాను మిత్ర రాజ్య సమితిలో అడుగు పెట్టనియ్యకుండా చేసిన అమెరికాను చైనా ప్రతినిధి తిట్టక ముద్దు పెట్టుకుంటాడా? ఇందుకు తక్కిన సభ్యులు ఆశ్చర్యపోవడ మెందుకో అర్థం కాదు.

ఇటీవల చైనా రాజనీతిలో మార్పు వచ్చిందని మన ప్రధానమంత్రితో బాటు అంతా అంటున్నారు. పాకిస్తాన్‌పట్ల ఆ మార్పు స్పష్టంగానే కనిపిస్తుంది. భుట్టో గారి రాయబారం విఫలం కావడం దీనికి తార్కాణం.

అయితే చైనా రాజనీతిలో మార్పు యింకా స్పష్టంగా తెలియడంలేదు. ఐక్యరాజ్య సమితిలో ప్రవేశించడంవల్ల అది యింకా ఏ విధంగా రూపొందుతుందో ఎవరూ చెప్పలేక పోతున్నారు. అది త్వరలోనే స్పష్టం కావచ్చును. అందువల్ల భారత చైనా సంబంధాలు బాగుపడవచ్చును కూడాను.

—కృష్ణవేణి.

రమేష్


వ్వాట్!?.. నాపేరును మీరు ఇంతవరకూ పత్రికలో చూళ్లేదూ? - ప్రతివారం ఉత్తరాల శీర్షికలోనూ - ప్రశ్నలూ-జవాబుల శీర్షికలోనూ నా పేరు వస్తూనే వుంటుంది సార్!
అన్నయ్య సన్నిధి... అదే నాకు పెన్నిధి!!
కొత్తచీర తెచ్చానని కాబోలు!!
నిన్నుప్రేమిస్తున్నాను నీరజా
శ్రీవారు పద్దాక తెలుగు సినిమా చూసొచ్చిన హీరోలా వున్నారే! - ఏం సినిమాండే?
పరంధామయ్య - "నేను మా ఆఫీసు గడియారంలా పని చేస్తానండీ" - అని అన్నది అబద్ధమంటారా?
కాదు! - నిజమే!! - ఆ గడియారం ముల్లు కదలదు!!

కోడలు కోమలి

కొసరాజు సుజాత



వేసవి ప్రకృతిని మాడ్చి వేస్తూంది.

జన సంచారం పూర్తిగా పలచబడింది.

కాకికూత సైతం వినిపించడం కరువైంది.

సుదర్శనం చెమటలు గ్రక్కుతూ యింట్లోకి వచ్చాడు. ఎండ తాకిడికి అతని

ముఖం పూర్తిగా మాడిపోయింది. చేతిలో వున్న ముల్లుకర్ర మూల వుంచాడు. తలకు చుట్టుకొన్న టవలుతీసి మంచంమీద పడేశాడు. ఉస్సురంటూ దానిమీద కూల బడ్డాడు. ఎండలో పొలంనుంచి నడిచి వచ్చినందుకు యిల్లంతా శూన్యంగా కనుపించినట్లయింది. నుదుట చేతులు పట్టుకొని, క్షణకాలం కళ్ళుమూసుకున్నాడు.

"కోమల ...కోమల...." క్షణం తర్వాత మెల్లగానే పిలిచాడు.

సమాధానం రాలేదు.

మరొక్క-క్షణం గడిచింది. పెరట్లో నుండి వాదులాట వినిపించసాగింది. నిశితంగా విన్నాడు. అతనికి అర్థమైంది. రోజూ వున్నదే; అత్తాకోడళ్ళ పోరాటం. చిరాగ్గా పెరట్లోకి వచ్చి నిలుచున్నాడు. భార్య కోమలి వేపచెట్టుక్రింద వేసుకున్న మంచంపై ఠీవిగా పడుకుని తీక్షణంగా సుశీలమ్మను చూస్తుంది.

సుశీలమ్మ అటువైపు తిరిగివున్నందున ఆమె ముఖంలోని భావాలు తెలియటం లేదు.

పేరు కోమలి అయినంత మాత్రాన మనసు కోమలంగా వుంటుందని నమ్మకమేమిటి?

ఇలాటి మహా తల్లులు తెలుగునాట ఎంతమంది వున్నారో!

"కోమల ..." ఈ సారి కొంచెం బిగ్గరగా పిలిచాడు.

సమాధానంగా "ఎంత సేపయిందిరా వచ్చి...." తల్లి సుశీలమ్మ స్వరం వినిపించింది.

"ఇప్పుడేనమ్మా .... అ దేదీ...." కొంచం చిరాగ్గా అన్నాడు.

సుశీలమ్మ జవాబివ్వలేదు. మౌనంగా పెరట్లోకి నడిచింది.

సుదర్శనం మరోమారు చుట్టూ కలయ జూచి నీరసంగా తిరిగీ కళ్ళు మూసుకున్నాడు.

"ఇదుగో మర్యాదగా చెబుతున్నాను, ఇంకోమారు యిలావచ్చి అడిగావంటే తన్ని వూరుకుంటాను, జాగ్రత్త!" మంచానికి మరింత అతుక్కుపోతూ నిర్లక్ష్యంగా అంది.

"అదేమిటే నే నేమన్నానని తంతానంటున్నావు? అబ్బాయొచ్చాడు అన్నం పెట్టమన్నానంతేగా...."సుశీలమ్మ స్వరం పూర్తిగా బొంగురుపోయింది.

"నువ్వేం చెస్తున్నావంటున్నానుగా ...." కోమల మాటల్లో అత్తగా రన్న మర్యాదే ధ్వనించటం లేదు.

"ఏరికోరి చేసుకొన్నాము. ఎందుకే మమ్మల్నందరినీ యిలా బాధ పెడుతున్నావు? ఆ వెధవ పుస్తకాలు కాకపోతే మంచివి దొరకవేమిటే...."

సుశీలమ్మ మాటలు పూర్తి కాకముందే "ఏయ్? మర్యాదగా చెబుతున్నాను. ఏయ్ గీయ్ అన్నావంటే నరుకుతా జాగ్రత్త? నన్ను కొనేసినట్లుగా జబర్దస్తీ చేస్తున్నావు. నేనే మీ అబ్బాయిని డబ్బుపోసి కొన్నాను. ఇంకోమారు ఈ పుస్తకాల విషయం ఎత్తావా నిన్ను ప్రాణాలతో వదలిపెట్టను." కోమలి బిగ్గరగా అరిచింది.

"అంతా వాడికర్మ...." వెనుదిరగేబోయిందామె. "వాడి కర్మకాదు. నాకర్మ ...." అంటూనే చేతిలో వున్న పుస్తకాన్ని సుశీలమ్మ ముఖంమీద విసిరి కొట్టింది. పవిత్రతను చాటిచెప్పే ఆమె నుదుటిపై కుంకాన్ని విసురుగా చెదరగొడుతూ, క్రింద పడిపోయింది పుస్తకం. ఒక పేజీలోని పూర్తినగ్నచిత్రం ఆమెను చూసి వెకిలిగా నవ్వింది. ఆమెకళ్ళనుంచి నీరు బొటబొట కారింది. అవమానానికి కృంగిపోయింది. అంతటిస్థితిలో కూడా సుదర్శనం ఉద్రేకంగా రావటం గ్రహించింది.

"బాబూ .... ఆగరా .. అదేదో తెలియనితనంతో చేసిందది నువ్వు దానిమీద చెయ్యిచేసుకోకురా. .." అంటూ కొడుకు చేతిని గట్టిగా పట్టుకుంది.

"నువ్వాదులమ్మా.... యిది మరీ రెచ్చిపోతుంది. మంచీ మర్యాద లేకుండా...." తల్లిచెయ్యి విదిలించుకొని విసురుగా కోమలిదగ్గరకు వెళ్ళాడు. వెళ్ళివెళ్ళడంతోనే మంచంమీదున్న కోమలిజుత్తు పట్టుకొని, విసురుగా క్రిందికి లాగాడు. కాలితో విసురుగా తన్నాడు, మూలుగుతూ దూరంగావెళ్ళి పడింది. సుశీలమ్మ చూడలేక గుండెలు బాదుకుంది." దాన్ని కొట్టకురా బాబు....చిన్నతనంరా...."అంటూ.

"ముందునువ్విక్కడనుంచివెళ్లు...." తల్లిని కసిరాడు సుదర్శనం.

సుశీలమ్మ ఏడుస్తూ వెళ్ళిపోయింది.

"ఏంటే కూశావ్...."అంటూ క్రింద పడివున్న కోమలిని జుత్తుపట్టుకొని బలవంతంగా లేపదీశాడు సుదర్శనం.

కోమల ఈసారి బెదిరిపోయింది.అతని చేతుల్లోంచి వదిలించుకొనిపారిపోయేందుకు గింజుకుంది. సుదర్శనం వదలలేదు. కోపంతో రెచ్చిపోయాడు. విసురుగా చెయ్యెత్తాడు.

"పిన్ని .... నన్ను చంపేస్తున్నాడు, పిన్నీ...." గావుకేకలు పెట్టింది కోమలి.

అప్పటికే కోమలి చెంపలు ఛెళ్ళుమన్నాయి. మళ్ళీ విసురుగా నేలకు తాకింది.

"అమ్మో....నన్ను చంపేస్తున్నాడు,

పిచ్చి....'' ఈసారి మరింత బిగ్గరగా అరిచింది.

"ఎవరే ఆ పిచ్చి. మా కొంపముంచింది. రావే....'' అంటూ మరలా కోమలిని సమీపించబోయాడు సుదర్శనం.

ఎవరో పరుగెత్తుతూ వచ్చి అతని చెయ్యిపట్టుకున్నారు. విదిలించుకో బోతూ వెను తిరిగి చూశాడు సుదర్శనం—కోమలి పిన్ని దుర్గమ్మ. ఆమెను చూడగానే మరింత రెచ్చి పోయాడు సుదర్శనం.

"నీ మాటలు విని కొంపను నాశనం చేసుకున్నాము. పెద్దవాళ్ళంటే ఆ వెధవకి ఏమైనా మర్యాదుందా? అమ్మను పట్టుకొని నోటికి వచ్చినట్లల్లా తిడుతుందా? ఒక్క క్షణంకూడా ఇక్కడ వుండేందుకువీల్లేదు. మర్యాదగా వాళ్ళంటికి తీసుకెళ్ళి దిగబెడుతావా? నన్నేతన్ని తగలెయ్యమంటావా?'' దుర్గమ్మను నిలదీసి అడిగాడు సుదర్శనం.

"నువ్వూరుకో బాబూ...దీని పొగరు మోత్తనం రోజూ చూస్తూనేవున్నాను. పెద్ద వాళ్ళంటే మరీ మర్యాద లేకుండా పోతుంది. అక్క కూతురుగదా, బాగుపడుతుంది ప్రక్కన వుంటుందని ఈ పెళ్ళి చేస్తే యిది బరితెగించి పోయిందేమిటీ?'' దుర్గమ్మ కూడా కోపంగా అరిచింది.

ఆమె మాటలకు కోమలి దిగ్గున చూచింది. ఆమె కళ్ళల్లో క్రోధం కొట్టచ్చినటు స్పష్టంగా కనిపించింది. సుదర్శనం చూడకుండా దుర్గమ్మ కను సైగజేసింది. వెంటనే అమాయకురాలిలా తలదించేసుకుంది కోమలి.

"బాబూ.... యివి చేతులుకావు. బయట పడితే మనందరి పరువూ పోతుంది. నేను నచ్చచెబుతాగా.... నువ్వెళ్లు బాబు .'' నమ్రతగా ప్రతి మలాడింది దుర్గమ్మ:

"ఇలాచెప్పే ఇన్నిరోజులు మమ్మల్ని మభ్యపెట్టావు. సంసారం చేసుకొనే దానికి ఆ పుస్తకా లెందుకు? పైగానన్ను తీసుకు రమ్మంటుంది. ఎంత ధైర్యం దీనికి....'' కళ్ళురిమాడు సుదర్శనం.

దుర్గమ్మ తెలివిగా ప్రవర్తించింది. వడివడిగా వెళ్ళి క్రిందపడివున్న పుస్తకాన్ని అందుకుంది. ఉద్రేకంగా ముక్కలు చేసింది. చీదరించుకుంటూ విసిరింది. చిరిగిన ముక్కలు అప్రాంతాన్నంతా పరుచుకున్నాయి. కోమలి ఈ సారి మరింత అమాయకురాలి వుండి పోయింది.

"ఛీ . నీ బ్రతుకు తగలెయ్య.'' తుప్పునుమ్మూసి వెళ్ళిపోయాడు సుదర్శనం.

వీధిగుమ్మానికి చేరగిలబడి కన్నీళ్లు తుడుచుకుంటూంది సుశీలమ్మ. ఆమెను చూడగానే విసవిస వెళ్ళి పోతున్న సుదర్శనం ఠక్కున ఆగాడు.

"దాన్నే చేసుకోవాలని నా ప్రాణం తీశావుగా అనుభవించు.'' కసురుకున్నాడు.

''చిన్న పిల్లారా....పిల్లలు పుడితే అదే మారిపోతుంది.'' "దాని మీద చెయ్యి చేసుకోకురా ..అసదాన్ని కొడ్తాడు అని పేరు పడుతావు. కళ్ళతో భయం పెట్టాలి గాని, మరీ అంత చావు దెబ్బలటరా కొట్టేది ." దీనంగా అంది సుశీలమ్మ.

''ఇలా అనే దానిని భయంలేకుండా చేశావు. దీనికంతాకారణం నువ్వే అను భవించు " అంటూనే అశాంతిలో వెళ్ళిపోయాడు.

రోడ్డుమీద పిచ్చివాడులా క్రమంగా కను మరుగై పోతున్న కొడుకుని చూచి కుమిలిపోయింది సుశీలమ్మ పెళ్ళయినప్పటి నుంచి అతనికి మనశ్శాంతే లేదు. రోజూ గొడవలే. అంతా వాడికర్మ. మనసులోనే వాపోయిందామె.

"సుశీలక్కయ్యా ..'' దీనంగా విని పించింది దుర్గమ్మ స్వరం వెనుకనుంచి.

సుశీలమ్మ వెనుదిరిగింది. దుర్గమ్మ మెల్లగా దగ్గర కొచ్చింది.

"దాని వయసు అలాంటిది. ఏదో తెలి యక చేసింది.యిప్పుడు బాధపడుతూంది. చిన్నతనం. క్షమించక్కయ్యా. ఇం కెప్పుడూ ఎవరికీ ఎదురుచెప్పదట బాధ పెట్టదట.'' శాంత స్వరంతో పలికింది దుర్గమ్మ.

''కోమలిని నేను ఎప్పుడైనా ఏమైనా అనవసరంగా మాట్లాడానా? అదేమంటే వేరుపోతామంటుంది. ఎవరైనా వింటే ఏమనుకుంటారు? అత్త రాచింపానెడు తుందనుకోరు?'' అంది.

''జరిగిందానికి అమ్మాయి బాధపడు తూంది. నువ్వొచ్చి కాస్త ఓదార్చు. నీ ముఖం చూచేందుకు సిగ్గుపడుతూంది. రా అక్కా....'' అంటూలోపలికి దారితీసింది. అయోమయంగా వెంట నడించింది సుశీలమ్మ.

పెరటి గుమ్మానికి అనుకొని తల వంచుకుని ఏడుస్తూంది కోమలి.


''ఇదుగో మీ అత్తయ్య వచ్చింది. ఇంకెప్పుడూ మూర్ఖంగా ప్రవర్తించినని చెప్పు." దుర్గమ్మ కోమలిని రహస్యంగా పొడించింది.

కోమలి మెల్లిగా తలెత్తింది. ఆమె కళ్ళనిండా నీరు వుండటం చూసి సుశీ లమ్మ కరిగిపోయింది.

అత్తయ్యా; ఇంకెప్పుడూ మూర్ఖంగా ప్రవర్తించను? వేరుపోయేందుకు యిం కెప్పుడూ ఆయన్ను బాధ పెట్టను.'' దుర్గమ్మ చెప్పిన మాటలు తుచ. తప్ప కుండా మాటలు నేర్పబడిన చిలుకలా అందామె.

కోడలిలో మార్పుకు సుశీలమ్మ అణు వణువూ సంతోషంతో పొంగింది. ఆనం దంతో వూగి పోయిందామె. ఓదార్చేం దుకు మాటలు రాలేదు.

''వాళ్ళిద్దరూ అన్యోన్యంగా వుంటే



నాకు కావలసిందేముంటుందీ?'' అని మాత్రం అనగలిగిందామె.

"వెళ్ళమ్మా వెళ్ళు....అబ్బాయి ఎక్కడున్నాడో వెతికి పంపుతాను. భోజనం వడ్డించి వుంచు....'' అంటూ వీధి గుమ్మం వైపుకు నడిచిందిదుర్గమ్మ.

సుదర్శనం భోజనం చేయలేదని జ్ఞప్తికి రాగానే తనూ దుర్గమ్మను అనుసరించింది. వెళ్ళిపోతున్న యిద్దరినీ నిశితంగా చూస్తూ వుండిపోయింది కోమలి.

* * *

ఆ రాత్రి కోమలి ప్రవర్తనలో చాలా మార్పు కనిపించింది. సుశీలమ్మ, ఆమె భర్త, వీధి బడిలో చదువుకుంటున్న చిన్న మరిది ఆశ్చర్య పోయారు. ఎంతో నమ్రత, ప్రేమ, అణుకువ కనబరచింది అందరికీ భోజనాలు తానే వడ్డించింది.

ప్రొద్దు పోయి యింటికి వచ్చిన సుదర్శనానికి యింట్లోకి వచ్చీ రాగానే వేడినీళ్ళు తోడి పెరట్లో వుంచింది వినయ విధేయతలతో భయపడుతున్న దానిలా గుమ్మానికి ఆనుకొని, స్నానానికి పిలిచింది. ఆమెలోని మార్పుకు ఆశ్చర్య పోవడమే గాక, తృప్తిగా సంతోషించాడతను.

స్నానం చేస్తున్నపుడు ఎప్పుడూ లేనిది దగ్గరే నిలుచుంది. "కొంచం త్వరగా యింటికి వస్తుండండి.'' మెల్లిగా పలికింది కోమలి.

సుదర్శనం అయోమయంగా ఆమె ముఖంలోకి చూచాడు. గ్రుడ్డి వెలుతురులో మార్పుకు కారణాలు స్పష్టంగా అవగాహన చేసుకోలేక పోయాడు. వారి పెళ్ళయిన క్రొత్తలో యిలాగే వున్నట్లు జ్ఞప్తికి వచ్చిందతనికి.

సుదర్శనం మారు మాటాడకుండా స్నానం ముగించి యింట్లోకి నడిచాడు.

భోజనం ముగించి పడక గదిలోకి వచ్చిన సుదర్శనం వెనకనే మౌనంగా వచ్చింది కోమలి. ఆమెలో మార్పు కన పించినా సుదర్శనం మాత్రం నమ్మలేకున్నాడు. నటిస్తుందని మాత్రం ఊహించుకున్నాడు.

అతను తనను నమ్మటం లేదని గ్రహించుకుంది కోమలి. వడివడిగా వచ్చి తలగడల క్రిందనున్న అర్ధనగ్న పుస్తకాలను అందుకుంది. అతను చూచేట్లు ముక్కలు ముక్కలుగా చించి కిటికీ లోంచి విసిరింది. సుదర్శనం అటు వైపుకు తిరిగి పడుకున్నాడు

''ఏమండీ! నన్ను అర్థం చేసుకోండి. తెలియక యేదో మూర్ఖంగా ప్రవర్తించానని నన్నెందుకండీ యిలా బాధ పెడతారు?'' దీనంగా పలికింది కోమలి.

ఆ మాటలకు సుదర్శనం మనసు కరిగిపోయింది. యిటు తిరిగి చూశాడు. దీపపు వెలుగులో ఆమె కళ్ళు నీటికుండలైనటు గ్రహించాడు. మెల్లగా దగ్గరకు తీసుకున్నాడు. బాధ దుమిపేస్తూ అతని గుండెలపై వాల్చింది కోమలి.

"నీ మీద నా కెప్పుడూ కోపం లేదే. ఉమ్మడిగా వుండే ఈ కుటుంబం ఎన్నడూ విడిపోకూడదు. అన్నయ్య లందరూ దూరంగా వుండి వుద్యోగాలు చేసుకుంటున్నారు. వారికి పొలాలమీ దొచ్చేలాభాన్ని మనమేకదటే అనుభవిస్తున్నాం. వారేమైనా ఎప్పుడైనా అడిగారా? ఇంకెన్నడూ మూర్ఖంగా ప్రవర్తించకు. మనిద్దరం సఖ్యంగా వుంటే అమ్మ ఎంత ఆనందిస్తుందో ఎప్పుడైనా ఆలోచించావా? తమ్ముడు కూడా పెద్దవాడైన తరువాత వాడూ ఉద్యోగం వెతుక్కుంటూపోతాడు. విడిపోయేందుకు అప్పుడు అందరం కలిసి ఆలోచించవచ్చు. అంతేకాదు. అమ్మ కంఠంలో ప్రాణం వుండగా మేమంతా విడిపోవడం జరగదు. అమె మనసు మేము బాధపెట్టలేము. ఇవన్నీ నువ్వెందుకు ఆలోచించవో అర్థంకావడంలేదు.'' మెల్లగా తల నిమురుతూ అన్నాడు.

పశ్చాత్తాపపడుతున్నట్లు వెక్కి వెక్కి ఏడుస్తూ అతని హృదయంలో చోటుచేసుకుంది కోమలి. సుదర్శనం నవ్వుతూ ఆమెను అక్కున చేర్చుకున్నాడు.

సుశీలమ్మ తెల్లవారి లేచేసరికి పాలు పితుకుతూన్న కోమలిని చూసి ఆశ్చర్యపోయింది. పెరడంతా శుభ్రంగా వుంది. సుశీలమ్మను చూసి చిన్న చిరునవ్వు విసిరింది కోమలి. ఆమె వుబ్బి తబ్బిబ్బయిపోయింది.

పితికినపాలు తీసుకొచ్చి పొయ్యి ముట్టించి దానిమీదుంచింది.

"అత్తయ్యా పాలుపొంగుతా యేమో చూస్తూవుండండి" అంటూ చీపురు పుచ్చుకొని వీధిగుమ్మంలోకి వెళ్ళింది కోమలి. ఉత్సాహంగా ఊడుస్తున్న కోడల్నిచూసి తనకళ్ళను తానే నమ్మలేకపోయింది సుశీలమ్మ. ఆమె క్షీపూర్తిగా మారిపోయినందుకు భగవంతుడికి మనసారా నమస్కరించింది.

(ముగింపు వచ్చే సంచికలో)

మీ ప్రశ్నలకు

కుమారి వాణిశ్రీ

జ వా బు లు



యం. శంకరరెడ్డి, బెల్లంపల్లి

ప్ర: వాణిశ్రీ గారూ! ఐదుగురు భర్తలుగల ద్రౌపది గొప్పనా లేక ఆరుగురు భర్తలు గల కుంతి గొప్పనా కాక పదహారువేల భార్యలుగల కృష్ణుడు గొప్పనా పోతే ఇప్పుడు కంట్రోలు అంటూ ఇద్దరు భార్యల మధ్య చిటికి వేసారి చావలేనివాడు గొప్పనా? ఇంత మందిలో ఎవరు గొప్పో మీరే చెప్పండి.

జ: మీరు చెప్పిన పై ముగ్గురూ అంత గొప్పవాళ్ళేం కాదు. ఎందుకంటే వాళ్ళ యుగంలో బియ్యం కంట్రోలు, బట్ట కంట్రోలు లేదు. ఈ విధంగా చూస్తే మీరు సూచించిన చివరి వ్యక్తి చాలా గొప్పవాడు. కొంపదీసి మీరలాంటి వారు కారు కదూ?!

భూపతి రామకృష్ణ, ఆముదాలవలస

ప్ర: అక్కయ్యా! 'సరస్వతి' అని అర్థమిచ్చే ఒక పదం ప్రక్కనే గౌరవనీయమైన ఒక అక్షరాన్ని పెడితే ఒక మహానటి పేరౌతుంది. ఆ నటి పేరు చెప్పుకోండి చూద్దాం!

జ: అలాగా తమ్ముడూ! లక్ష్మి అని అర్థమిచ్చే అక్షరానికి ముందు వాణి అని చేర్చబడ్డ ఆ నటీమణి... నాకూ తెలుసు!

పి. అశోక్, అసిఫాబాద్

ప్ర: ప్రేమించుట పిల్లల వంతు దీవించుట పెద్దల వంతు అంటుంది లోకం. కారణం

జ: ఈ పాట యెక్కడో సినిమాలో

విన్నట్టుందే? పెద్దలు విన్నారంటే తప్ప కుండా దీవిస్తారు... కాదు... కాదు... దేహశుద్ధి చేస్తారు!

నందం రామకృష్ణ. వాగల్లు

ప్ర: సమాధానాలు మీరే స్వయంగా ....లేక మీ పర్సనల్ సెక్రటరీ....?నా అనుమానం అంతే। మీరు నా అభిమాన తార.

జ: నేనే స్వయంగా వ్రాస్తాను. మెనీ మెనీ థాంక్స్.

బి. హనుమంతరావు సోమాజిగూడ

ప్ర: వాణిశ్రీగారూ। విన్న 'కోడలు దిద్దిన కాపురం'లో ఒకతను కన్ను కొట్టి రమ్మన్నందుకు అతనిని చావ కొట్టావు. ఇనుక నీవు ఎప్పుడైనా అనుకోకుండా బజారుకు వెళ్ళావనుకో. ఎవరైనా అలా కన్ను కొడితే అలాగే చేస్తావా చెప్పు?

జ: అది సినిమా కాబట్టి నేను కొట్టాను. విడిగా బజార్లో అయితే నా చుట్టూ వున్న వాళ్ళే బాగా తగిలిస్తారు.

విజయకుమారదేవి, విటలమ్మ (చిట్టి) నెల్లూరు

ప్ర: మీరు నటించిన మొదటి చిత్ర మేదీ? చారిత్రాత్మక చిత్రంలో మీరు నటించారా? ఆ చిత్రం పేరేమిటి?

జ: భీష్మ. చారిత్రాత్మక చిత్రంలో నేను నటించలేదు.

పి. శ్రీరంగా సత్యనారాయణ. మొగల్తూరు

ప్ర: పద్మశ్రీలు ఎన్. టి. రామా రావు, నాగేశ్వరరావులపై మీఅభిప్రాయం తెలియజేస్తారా?

జ. పెద్దలు, గౌరవనీయులు, మహా నటులు–ఇదే వారిపై నాకున్న అభి ప్రాయం.

కూచిమంచి సత్యవాణి, హైదరాబాద్-20

ప్ర: ఈ మధ్య ప్రదర్శింపబడుతున్న 'ప్రేమనగర్'లో మీ నటన అద్భుతం. కథలోని లతను మీరు చక్కగా ప్రద ర్శించి మా మనసుల్లో ఎలా నాటుకొని పోయారు?

జ: మీలాంటి అభిమానుల హృద యాల్లో చోటు దొరకడం నా అదృష్టం.

మానం వెంకట విజయకుమార్. మసూలా

ప్ర: మీ రేడియో బ్యాటరీ ఫ్యాక్టరీ నిర్మిస్తున్నారని విన్నాము. ఎంతవరకు నిజం అక్కయ్యా?

జ: బిల్డింగ్ పూర్తయింది. బహుశా జనవరి నెలలో ప్రారంభోత్సవం జరుగు తుంది.

వై. వివేకానందం, దాదిరెడ్డిపల్లి

ప్ర: వాణిశ్రీగారూ! సిఫార్సు లేనిదే సినిమా రంగమందు దొరకదు ఎవంత చోటు. అది నా ఉద్దేశ్యం. దీనితో మీరు ఏకీభవిస్తారా? లేదా?

జ: వివేకానందముగారూ! సినిమా రంగమండే కాదు. ఏ దేశ మేగినా, ఎందు కాలిడినా, ఏ పీఠ మెక్కినా జరగదన్నా సిఫార్సు లేనిదే ఏ పనైనా.

కె. చంద్రశేఖరం. బెల్లంపల్లి

ప్ర: ఏమండీ! వాణిశ్రీగారూ! మీ ఫాదర్‌గారు తెగసినిమాలు చూస్తాడని గాలివార్త. కాని. మీరు నటించిన సినిమాలు చూడడాన్ని నిరాకరించుతాడని కూడా గాలివార్తే. ఎంతవరకు నిజమండీ? ఒకవేళ నిజమైతే కారణం ఏదో వుండి వుంటుంది. ఆ కారణం ఏంటో తెలియ జేయగలరు.

జ: అసలు మీ ప్రశ్నే ఒక గాలి ప్రశ్న. మా నాన్నగారు నా ఎనిమిదవ ఏటనే చనిపోయారు.

లక్ష్మణస్వామి శెట్టి. కర్నూలు

ప్ర: ప్రస్తుతం మీరు ఏ ఏ చిత్రాల్లో నటించుచున్నారు. అందులో కలర్ చిత్రాలెన్ని?

జ: మొత్తం 15 చిత్రములు. రంగులవి ఆరు.

అందేపాక నరహరి. సైదాబాద్

ప్ర: ప్రేమంటే ఏమిటి? మీ జీవితంలో యింతవరకు ఎవరినైనా ప్రేమించారా?

జ: ప్రేమంటె యిద్దరి మనసుల మధ్య వున్న అనురాగము. ప్రేమించాను, ప్రేమిస్తున్నాను - నాకు జన్మ యిచ్చిన తల్లిని.

సుంకర రామారావు. యలమంచిలి

ప్ర: తిరుపతిలో 'దసరా బుల్లోడు' ఫంక్షనులో జరిగిన గలాటాపై మీ అభిప్రాయం ఏమిటి?

జ: ఆంధ్ర ప్రజలలో అభిమానము ఎక్కువైనా కష్టమే అని.

ఎ. జి. కృష్ణప్రియ. జగ్గి

ప్ర: మీ జీవితంలో ఏ ష్టూ రా లు. చీత్కారాలు మీకు ఎదురయ్యాయా? మీ ముఖంలోకి గుచ్చిచూస్తే ఏదో వైరాశ్యం గోచరిస్తూంది. ఎందుచేత?

జ: జీవితం అంటే ఏమిటో తెలియాలంటే కష్టనిష్టూరాలు చాలా అవసరం. అవి తెలియని నాడు మానవుడు అభివృద్ధి చెందలేడు. ముఖ్యంగా నా అభివృద్ధికి కారణం కూడా అవే! అందుకని మీకలా అనిపించి వుంటుంది.

అడ్వాన్స్ హస్‌బాండ్

భార్యంటే అతిగా భయపడే భర్త, భార్య కలసి ఒకరింటికి విందుకు వెళ్ళవచ్చారు

"మీరు విందులో ఏం చేశారో తెలుసా?" అంది గట్టిగా భార్యామణి.

"ఏమో కాని చేసింది తప్పనిమాత్రం తెలుసు." అన్నాడా పత్నీవ్రతుడు ఆమె చెబుతున్నది వినిపించుకోకుండా ముందుజాగ్రత్తగా.

సమరవేదికమీద శస్త్రి నైవేద్యం

—జ్వాలిత్

రాత్రి
కమ్ముకున్న చిమ్మచీకటి
వోట్లో విషపు కోరల్ని
నెత్తిమీద యినపకొమ్ముల్ని
దాల్చి
విలయ తాండవం చేస్తూ
విజృంభిస్తూ-
నిప్పు
నివురుగప్పి నిట్టూర్పులతో
నివ్వహాయంగా
దగా పడిన గుండెల్లో
కుంపటిలా-
కత్తులు
రక్తాన్ని తాగే రాక్షసుల చేతుల్లో
అమాయక పసికూనల
కుత్తుకలమీద
కత్తులు
గడగడ లాడే గడ్డిపరకలమీద
భయం
రెపరెప లాడే కన్నుల్లో
గుబగుబ లాడే గుండెల్లో
మద మెక్కిన పశువాంఛకు
భగ్నమైన కన్నెపిల్ల
శీలంలో
కన్నీట్లో భయం
భయంకరంగా
ఉదయం
హృదయాల్లో అధరాల్లో
రక్తంలో తడిసిన వసుధమీద
ఆశల్లా అందంగా
హృదయాల్ని వూగిస్తూ-
నిప్పు
రాజుకుని రాజుకుని
నిర్భయంగా
ఆశయాల ధనువు సంధించి
అడవుల్లో కొండల్లో
ఉజ్వలంగా ప్రజ్వలిస్తూ-
గడగడ లాడ్డం మాని
గండ భేరుండాలై
గడ్డి పరకలు గడ్డపారలై
కషాయి మిలిట్రీ ముష్కరుల్ని
మట్టుపెడుతూ
భయంలేని బెబ్బులిలా
గర్జిస్తూ-
కన్నుల పిడుగులజడి కురిపిస్తూ
కన్నెలు వీరవనితలై
కదం తొక్కుతూ
కదనంలో కరవాలంతో
వ్యష్టి సమిష్టిగా
వ్యక్తి శక్తిగా
కత్తికి కత్తిలా కాళికలా
కాళికలా-

(అంకితం: స్వాతంత్ర్యంకోసం పోరాడు
తున్న బంగ్లా యోధులకి)

పునర్జన్మలున్నాయా?

—కొల్లుకుదురు రాజశేఖరరెడ్డి

ఉత్తర అమెరికా వాసి శ్రీమిల్ 'ప పీపుల్' అనే పత్రికలో కొన్ని వింత సంగతులు వ్రాశాడు. అతడు మొదటసారి ఎక్స్‌ప్లోరర్ (భూమి పరిశోధకుడు)గా దక్షిణ అమెరికా వెళ్ళినపుడు ఎదురైన విషయాల్ని చర్చించాడు.


"నాకు ఎందుకనో కొన్ని దక్షిణ అమెరికా ప్రాంతాలు పరిచయం వున్నట్టు తోచింది. నేనెప్పుడో ఈ ప్రాంతాలో భూమి పరిశోధనకై తిరుగాడి నట్టుగా వుంది. ఒకసారి నాకొక కల వచ్చింది. దట్టమైన ఒక అడివిలో అన్వేషణకై సాగిపోతుండగా ఒక అడవి మనుష్యుల గుంపు ఎదురొచ్చారు. వారితో వారి భాషలో మాట్లాడాను. ఎందుకో వారికి నాపై కోపం వచ్చింది. వారి నాయకుడు నన్ను నెట్టి క్రింద పడవేశాడు. ఆ తర్వాత కల చెదిరిపోయింది. ఇదే కల ఎన్నోసార్లు వచ్చింది. దీని అర్థం ఏమిటో నాకేం అంతు పట్టలేదు.

కొన్నాళ్ళకు నేను రాయల్ మైన్‌లో మేస్త్రీగా వుంటూ దక్షిణ అమెరికా వెళ్ళాను. అక్కడ అంతా నాకు పరిచిత మైనట్టు తోచింది. అక్కడి దారులూ, భవంతులూ, హోటళ్ళూ, ఎరిగివున్నట్టు భావన కలిగింది. రియోడిటనరో నగరం నుండి బ్యూనోస్ ఏరైస్ వెళ్ళేదారి అంతా కొట్టిన పిండిలా అనిపించింది. ఆ ప్రయాణాల్లో దేసిష్ రచయితతో పరిచయం ఏర్పడింది. ఒకరోజు ఆయన తన యింటికి రమ్మని కబురంపాడు.

నేను అతని దగ్గరకు వెళ్ళాను, నన్ను చూడగానే 'నేస్తం నీకొక కాకతాళీయ మైన అద్భుతాన్ని చూపిస్తాను. దాన్ని చూసి నువ్వు ఆశ్చర్యంలో మునిగి పోతావు" అన్నాడు.

లోపలకెళ్ళి ఒక మనిషి తలకాయను తెచ్చి "ఇది నేను అమెజాన్‌లో మనుషుల్ని చంపే జాతి వారివద్ద సేకరించాను. అన్నాడు.

దాన్ని పరిశీలనగా చూచాను. ఏవో రసాయనిక ద్రవాలతో జాగ్రత్తగా పెట్టి నట్టు అనిపించింది. అయితే దాని పరిమాణం కొంత తగ్గినట్టు తోచింది. దాన్ని చూస్తుంటే నా శరీరంలో వణుకుడు ప్రవాహంలా మారింది. ఆశ్చర్యం.... భయం....నన్ను ముంచెత్తాయి. నేను చూస్తున్న ఆ తల....ఆ మొహం అచ్చం



నాదిలా కనుపించింది. ఆ తల నాదే! నా కొచ్చిన కలయొక్క అర్థం ఏమిటో ఇప్పుడే ఇప్పుడు తెలిసిపోయింది.

* * *

ఫరీద్ పూర్ సమీపంలో వున్న బాజిత్ పోసు గుమస్తా కొడుకు ఉన్నట్టుండి ఒక రోజు ఏడవడం మొదలు పెట్టాడు. ఎంత సముదాయించినా ఊరుకోలేదు. 'మా యింటికి పోతాను మా వూరు పోతాను' అని ఒకటేగా అరిచాడు.

ఆ పిల్లవాడ్ని కొన్ని ప్రశ్నలు వేశారు. "నేను చిట్టగాంగ్ జిల్లాలోని ఫజిల్ బూర్ గ్రామవాసిని. లుక్సుమ్ రైల్వే స్టేషను నుండి కుడి పక్కగా వెడితే మావూరొస్తుంది. నాకు ముగ్గురు కొడుకులు నలుగురు కూతుళ్ళు వున్నారు. మా యింటికి అతి సమీపంలోనే "మెహర్ యొక్క కాళీబర్" వుంది. శరభానంద ఇక్కడే ముక్తిపొందాడు. అక్కడ ఒక పెద్ద మర్రిచెట్టు వుంది. ఆ చెట్టు మొదట్లో పూజలు చేయడం రివాజు. ఆ చెట్టు పక్కనే పొడవైన తాటి చెట్టు ఒకటుంది"

పోస్టు గుమస్తా తానెప్పుడూ పిల్లవాణ్ని వెంటబెట్టుకుని చిట్టగాంగ్ కానీ లుక్సుమ్ స్టేషనుకుగాని వెళ్ళలేదని చెప్పాడు.

అప్పుడప్పుడూ తన కొడుకు ఏవో అర్థం కాని భాషలో పాటలు పాడుతుంటాడనీ మధ్య మధ్యలో పెద్దగా నవ్వుతూ ఏకాంతంగా ఎవరితోనో మాట్లాడుతుంటాడని చెప్పాడు.

కొందరు ఆ ప్రదేశాలకెళ్ళి పిల్లవాడు చెప్పినట్టు వాకబుచేశారు. అన్నీ సరిపోయాయి.

చిన్నపిల్లలు - సందేహాలు

—వేమూరి సత్యనారాయణ

చిన్న పిల్లలు తమ ప్రశ్నలతో తల్లి దండ్రులను విసిగించటం సహజంగా జరుగుతున్న సంగతే। అయితే ఆ 'విసి గించటం' అనేది ఆ పిల్లల తప్పు కాదు. విసుక్కోవటం తల్లిదండ్రుల తప్పు. వయసు వస్తున్న కొందికీ ప్రపంచం గురించీ, తన పరిసరాల గురించీ, తన దృష్టికి అనే ప్రతి దాని గురించీ తెలుసు కోవాలనేతాపత్రయం పిల్లలలో ఉంటుంది. పరిశోధనలవల్ల నాలుగేళ్ళ పిల్లలు సహ జంగా రోజుకి దాదాపు 15000 మాటలు మాట్లాడుతారనీ, దాదాపు నాలుగొందలు అర్థమున్న ప్రశ్నలూ, అయిదారు అర్థం లేని ప్రశ్నలూ వేస్తారనీ, దాదాపు ముప్పావు గంట నిశ్శబ్దంగా ఉంటారనీ తేలింది.

పిల్లలు తమ తోటివారితో ఆడుకొనే టప్పుడు సహజంగా తమకున్న ఆట బొమ్మల గురించీ, తనకు తెలిసిన విష యాల గురించీ మాట్లాడుకోవటం జరుగు తుంది. అదే పెద్దవారి మధ్య వుంటే తన పసి మనసుకు తోచిన సందేహాలు తీర్చు కోవాలనే కోరికతో రకరకాల ప్రశ్నలు వేస్తారు. 'ఆ పొట్లాంలో ఏముంది?', 'ఆ మనిషి ఎందుకు పరుగెడుతున్నాడు?' ఇటువంటి ప్రశ్నలతో పాటు 'రేడియో ఎలా పాడుతుంది?', 'చీకట్లు పడ్డప్పుడు చంద్రుడెక్కడి కెళతాడు?' ఇటువంటి ప్రశ్నలూ అడుగుతుంటారు. అంతేకాదు అంత చిన్న వయసులోనే భగవంతుని గురించి సందేహాలు పిల్లలకు రావడం ఆశ్చర్యం కలిగిస్తుంది. 'దేవుడెక్క డుంటాడు?', మనిషి చచ్చిపోయిన తరు వాత ఏమౌతాడు?' ఇటువంటి ప్రశ్నలూ వారినుంచీ వింటూంటాం. ఒక్కోసారి తల్లిదండ్రులను మహాయిరకాటంలో పెట్టేస్తారు పిల్లలు. 'అమ్మా....చెల్లి ఎక్కడ నుంచి వచ్చిందమ్మా?' అని అడిగితే తల్లి ఏం సమాధానం చెప్ప గలదు? ఒకవేళ నిజంగా యిలా పుట్టిందని చెబితే దాన్నాధారం చేసుకొని తరువాత అడగబోయే ప్రశ్నలు మరింత యిబ్బంది కరంగా వుంటాయి.

పిల్లలకు కొత్త విషయాలు తెలుసుకో వాలనే ఆకాంక్ష, తెలుసుకొన్న విషయా లను గురించి అబ్బుర పడటం వంటి గుణాలు పుట్టుకతోనే అబ్బుతాయి. వారు పెరుగుతున్న కొలదీ ఇంకా-ఇంకా నేర్చు కోవాలనిపించటం జరుగుతూంది. తమ చుట్టుపట్ల పరిస్థితుల గురించీ, చెట్ల

గురించీ, జంతువుల గురించీ తమ దృష్టిని ఆమె ప్రతి విషయం గురించీ తెలుసుకోవాలనే కోరిక పెరుగుతూంది. వారు తెలుసుకోదలచిన విషయాల వివరాలు సేకరించటానికి పెద్దవారిని ప్రశ్నలడగటం మంచి పద్ధతి అవి పిల్లలకు చిన్నతనంలో తెలవటం భగవంతుని చిత్రమైన సృష్టిగానే చెప్పుకోవాలి. తల్లిదండ్రులు అధ్యాపకులు వారి ప్రశ్నలకనుగుణంగా వారిని ప్రోత్సహిస్తూ జవాబులిస్తే వారిలోని తెలుసుకోవాలనే కోరిక మరింతగా పెరిగి యింకా ఎన్నో ప్రశ్నలు వేసేందుకు దారితీస్తుంది. అంతేగాక పిల్లలడిగే ప్రశ్నలను బట్టి వారికీ విషయాల మీద ఎక్కువ అభిమానమో తెలుసుకొని వారి భవిష్యత్తుని ఆ మార్గాన తీర్చి దిద్దేందుకు ప్రయత్నించ వీలౌతుంది.

పిల్లలు తమ సందేహాలు తీర్చుకొంటూ అనేక క్రొత్త విషయాలు తెలుసుకొంటూనే అనేక క్రొత్త మాటలూ నేర్చుకొంటారు. ఒక పిల్లడు ఓ గొర్రెను చూపి 'అదేమిటమ్మా?' అని అడుగుతాడు. అది 'గొర్రె' అని సమాధానం విని తరువాత ఆ గొర్రెలాగే కన్పించే ఓ మేక కన్పించినా 'అదిగో గొర్రె' అని కేకలు పెట్టి తనకీ విషయం తెలుసునని సంతోషపడతాడు. కాని 'అది గొర్రె కాదురా బుజ్జీ! దాన్ని మేక అంటారు' అని చెప్పటంవల్ల పిల్లలు గొర్రెకూ, మేకకూ గల తేడా తెలుసుకోగలుగుతారు.

పెద్దలకువలెనే పిల్లలకూ సమస్య లుంటాయి. వారూ తమ సమస్యలను తీర్చుకొనే ప్రయత్నం చేస్తారు. అయితే తమ పరిష్కారం ఎంతవరకూ సరియైనదో తెలుసుకొనేందుకు పెద్దలవి ప్రశ్నలేస్తారు. అలా పిల్లల సమస్యల పరిష్కారంలో తల్లిదండ్రులు సరైన రీతిలో తోడ్పడగలిగితే వారిలో 'ఆత్మవిశ్వాసం' నెలకొల్ప గలుగుతారు.

ఏ విషయం గానీ వారికి పూర్తిగా అర్థం గానిదే వదిలెయ్యరు. ఒకవేళ మన మేదేనా పరాకుగా అసమగ్రమైన సమాధానమిచ్చినా మరో రూపంలో అదే ప్రశ్న అడిగి తెలుసుకొనే ప్రయత్నం చేస్తారు. ఒకవేళ ఒక ప్రశ్నకు మనం సరైన సమాధానం చెప్పకపోతే తిరిగి-తిరిగి ప్రయత్నించి కూడా ఆ ప్రయత్నంలో విఫలమయితే ఆ ప్రశ్నకు సమాధానం మనకి కూడా తెలియదేమో అనే నిర్ణయానికొస్తారు తప్ప వారు మాత్రం ఆ ప్రశ్నకు మనం చెప్పిన సమాధానం నిజమైన సమాధానంగా తీసుకోరు.

పిల్లలు ప్రశ్నలు వేయటం తమకు ఆసక్తి కలిగించే కొన్ని విషయాలు తెలుసుకోవటం కోసమే ఎక్కువగా జరుగుతుంది. అయితే అడిగిందే చాలని ఆ పసి మనసు గ్రహించలేనన్ని విషయాలు టకటకా చెప్పెయ్యటం కూడా మనం చెయ్యకూడని పనే. ఉదాహరణకు బలవంతాన

తనను నిద్ర పుచ్చే ప్రయత్నంలో ఉన్న తల్లిని అనేక ప్రశ్నలు వేస్తాడు ఒక పిల్లడు. అది కేవలం తన తల్లి తనను నిద్రపుచ్చే ప్రయత్నంలో ఉందనీ, ఆమె దృష్టిని ఆటువైపు నించి మళ్ళించాలనే తప్ప ఆ సమయంలో ఏదో తెలుసుకోవాలనే ఆసక్తితో వేసిన ప్రశ్నలు కావు. ఆ సమయంలో అతను ప్రశ్నలు వేస్తాడే తప్ప సమాధానం గురించి పెద్దగా పట్టించుకోడు.

అలాగే ఎవరైనా అతిథులు వచ్చినప్పుడు పిల్లలను మరిచి వారితో సంభాషణలో పడ్డప్పుడూ పిల్లలు విసిగిపోతారు. వారిని గురించి పట్టించుకోలేదనే ఆలోచన వారిలో ప్రవేశించి ఇక ఆ ప్రశ్నా-ఈ ప్రశ్నా ప్రారంభిస్తారు. ఈ యిబ్బంది తొలగించుకోవాలంటే మధ్యమధ్య పిల్లల విషయాలూ మాట్లాడుకొంటూ వారేదైనా మాట్లాడబోయినా అడ్డు చెప్పకుండా ఉండాలి.

పిల్లలు వేసే ప్రశ్నలకు సమయానుకూలంగా, సందర్భోచితంగా, పిల్లల మనస్సు నాకట్టుకొనే విధంగా సమాధానాలిస్తూ అప్పుడే వికసిస్తున్న ఆ పసివారి మనసుల్ని సక్రమ ప్రవర్తన వైపు మళ్ళించే అవకాశం ప్రతి తల్లిదండ్రులకీ ఉంది. అసలు ఆ వయసులో పిల్లలకు తల్లిదండ్రులు కాగానే ఉపాధ్యాయ పాత్ర నిర్వహించవలసి ఉంటుంది వారు. చిన్నతనం నుంచీ పిల్లలు వేసే ప్రశ్నలకు మనమిచ్చే సమాధానాలు, అవి వారి మనసుకి నచ్చే విధంగా—అంటే విసుగు లేకుండా నమ్మించేలా చెప్పటం వీటిమీద భవిష్యత్తు ఆధారపడి వుంది.


మొన్నీ మధ్యే నేను చదివిన ఓ పుస్తకంలో ఒక ఫ్రెంచి మనస్తత్వశాస్త్రవేత్త చిన్న పిల్లడిగా తన అనుభవాలు రాశారు. ఆయనకు బాగా గుర్తున్న విషయమేమంటే ఆయిదారు సంవత్సరాల వయసులో తను ఎంతో భయస్తుడిగా వుండేవాడట. చీకటి పడకముందే తన గదిలోని ఆటవస్తువు లన్నీ, ముఖ్యంగా చీకట్లో కొట్టొచ్చినట్లు కన్పించే కళ్ళున్న వాటిని దాచేసే వారట.

డోంట్ వర్రీ

కుమార్తె: అమ్మా, రవికి నరకంలో నమ్మకం లేదట. నే నతన్ని చేసుకోనమ్మా

తల్లి: అయ్యో. అదేం భాగ్యం, నిన్ను పెళ్ళిచేసుకుంటే నరకంఅంటే అతనికే నమ్మకం ఏర్పడుతుంది.

—డి. వి. రత్నకుమారి, ఖుర్దారోడ్



అతని పాఠ్య పుస్తకంలో పొదలమాటున దాగి తీక్షణంగా చూసే ఓ పులి కళ్లు చూసి తనెంత భయపడ్డాడో ఆయన రాశారు. ఆ భయంతోనే ఆయన ఆ పుస్తకంలోని పులి కళ్ళను చించేశాడట.

ఇది పిల్లలు తమ భయాన్నుంచి తప్పించుకొనే మార్గం మరి ..కాని పిల్లల చుట్టుపట్లు మసిలే పెద్దలం.... వారిలోని భయాలను తొలగించటానికి మనమేం చెయ్యాలి?

చీకటంటే చాలు వణికిపోతారు చాలా మంది పిల్లలు. ఆ భయాన్ని సృష్టించేది చాలావరకు పెద్దలే!.....మామూలు సమయాల్లో భయపెట్టడానికి అదిగో 'బూచాడు' వస్తాడు అనీ, పిల్లి వచ్చి కళ్ళు పీకేస్తుందనీ యిలా భయపెట్టేస్తుంటారు. అదెంత మాత్రం మంచిది కాదు. అలాగే చీకటి పడ్డ తరువాత పిల్లలను అటూ-యిటూ తిరగనివ్వకుండా వారిని భయపెట్టేసే అలవాటూ కొందరికుంటుంది. దాంతో చీకటి పడటంతోనే అమ్మ కొంగు పట్టుకొనో, లేక మంచం ఎక్కి దిగకుండానో వణుకుతూ కాలం గడుపుతుంటారు పిల్లలు. వారి మనసుల్లో పెద్దలు ప్రవేశ పెట్టిన భయపు బీజం ఇంతింతై .. వారి మనసులో మనమూహించ లేనన్ని రకరకాల భయంకర జంతువులూ, పాములూ ప్రవేశించి వారిని భీతావహుల్ని చేస్తాయి.

పిల్లలు భయపడుతున్నారన్నందుకు ఒకటి విదర్శనం. ఒక రాత్రివేళ లేచి వారు పడుకొనే తీరు గమనించండి.... అంత సహజంగా ఉండక, బిగదీసుకు పోయినట్లు పడుకొని వుండటం చూడ గలరు. దానికి కారణం వారి మనసులో పెరిగిన భయమే!

మా ప్రక్క యింట్లో అయిదేళ్ళ పిల్ల ఉంది. ఆ పిల్లకు పిల్లి అంటే ఎక్కడలేని భయం. మామూలుగా పగటి పూట కూడా పిల్లి కన్పిస్తే చాలు మంచమెక్కి 'బేర్' మంటూ ఏడుపు లంకించుకొనేది. ఆ పిల్ల ఏడుస్తున్నప్పుడు 'అదిగో పిల్లోస్తూంది' అంటే తక్కున ఏడుపు మానేసి, కళ్ళ నిండా భయం నింపుకొని బిత్తర చూపులు చూస్తుంది. ఒకసారి పిల్లేమీ చెయ్యదని చెప్పి బలవంతాన పిల్లిని ఆ పిల్ల దగ్గరకు తెస్తే గగ్గోలు పెట్టి ఏడిచి, ఆ భయంతో జ్వరంపడటం కూడా జరిగింది. పిల్లి అంటే భయపడకుండా ఆడుకొనే పిల్లాడొకడు వస్తుంటాడు పైన చెప్పిన పిల్లతో ఆడు కోవటానికి, కొంతకాలం 'పిల్లి' విషయం చెప్పి ఆ పాపను భయపెట్ట వద్దని వాళ్ళ తల్లిదండ్రులకు చెప్పాను. కొంత కాలం ఆ పాప, ఆ బాబు పిల్లితో ఆడుకోవటం గమనించింది. ముందు భయం-భయం గానే అయినా నెమ్మదిగా పిల్లి అంటే భయపడటం తగ్గిపోయింది, ఇప్పుడు పిల్లి భుజం పైకి ఎక్కించుకొని ఆటలాడ్తుంది ఆ పిల్ల. అలా తెలివిగా పిల్లల మనసు ల్లోని భయం పోగొట్టాలి తప్ప లేనిపోని భయాలువారి మనసుల్లో సృష్టించ గూడదు.

పూర్ మేడమ్

ఎలిమెంటరీ స్కూలు పంతులమ్మ ఓ అరగంటపేపు పాఠం చెప్పిన తరువాత ఓ అబ్బాయి నిలా అడిగింది:

''వాసూ! 'మామగాని మామ చందమామ; కర్రగాని కర్ర జీలకర్ర' అలాంటివేవైనా చెప్పగలవా?''

వాసు: "జుత్తుగాని జుత్తు విద్యుత్తు మేడం!...."

మేడం; "తప్పు! నువ్వు కృష్ణా?''

కృష్ణ: ''రిక్షాకాని రిక్షా పరీక్ష''

మేడం: ''అదీ తప్పే! నువ్వు రాజు ...''

రాజు: ''పాలుగాని పాలు ప్రిన్సిపాలు''

'గెటౌట్'... అసహనంగా అరిచిందా పంతులమ్మ! పాపం!?

—రామవరపు గిరిజాశంకర్, విశాఖ.



విద్యావంతులైన తల్లిదండ్రులకి విషయాలు తెలవక పోవు. అయితే వారెంత జాగ్రత్త పడ్డా పిల్లల్నెత్తుకొనే పనిపిల్లనో, వారిని ముద్దు చేస్తున్న పక్కింటి వాళ్ళో వీరిని భయపెట్టే అవకాశముంది. అలా కూడా జరుగకుండా చూసుకోవాలి.

ప్రతి తలిదండ్రులూ, తమ చిన్నతనంలో పెద్దలు తమను అదీ ఇదీ చెప్పి భయపెట్టినప్పుడు తమరెంత తల్లడిల్లి పొయ్యేవారో తలచుకొని తమ బిడ్డలకు ఆ పరిస్థితి రానివ్వకుండా చూసుకోవాలి.

ఈ విషయంలో పిల్లల్నర్థం చేసుకొని వారి చిన్నతనం భయాలు లేనిదిగా నడిచేలా చూడగలిగితే పిల్లలు ధైర్యవంతులైన పెద్దలుగా మారటానికి అవకాశం యిచ్చిన వాళ్ళమవుతాము

ఏ తల్లిదండ్రులూ తమ బిడ్డల జీవితాలు కష్టాలతో గడవాలని కోరుకోరు. ఏ తల్లీ తనబిడ్డను అకారణంగా కొట్టదు. అయితే పిల్లలతో తల్లిదండ్రులు మాట్లాడే విధానంలో జాగ్రత్త పడకపోతే పిల్లలను కొట్టడమూ జరుగుతుంది. వారికి తల్లిదండ్రులంటే అనురాగంస్థానే కేవలం భయమే మిగులుతుంది.

లపిల్ల మనమాట వినాలన్నా, మన మంటే గౌరవంగానూ,భయంగానూకూడా ఉండాలన్నా వారితో మనమెంతో లౌక్యముగా సంభాషణ జరగాలి. పిల్లలమీద ప్రేమ లేకపోవడంవల్లా, తెలివి లేకపోవ టంవల్లా తల్లిదండ్రులు పిల్లల్ని కొట్టరు. పిల్లలపైన సానుభూతి, వారితో మాట్లాడే టప్పుడు లౌక్యమూ లేనందువల్లనే అలా పిల్లల్ని విపరీతంగా దండించవలసి వస్తుంది.

తను అందంగా పలకమీద వేసికెళ్ళిన బొమ్మను బాగాలేదని టీచర్ చెరిపేశారని ఏడుస్తూ ఇంటికొచ్చిన బిడ్డను మరి "బొమ్మ సరిగా వెయ్యకపోతే చెరపకేం చేస్తారు' అని గానీ 'మళ్లీ వేసుకురమ్మ న్నారుగా 'వేసుకు పోరాదూ' అని విసు క్కోవటంగానీ చేస్తే పిల్లవాడి 'అహం' దెబ్బతింటుంది. సహజంగా మనం చేసిన పనుల్లో, మనం తీసుకొన్న కొన్ని నిర్ణ యాల్లో దాదాపు అన్నీ సర్వమైనవేననే భావం మనకున్నట్లే పిల్లల్లోనూ తాముచేసే ప్రతిపనీ తప్పుకాదు అనేభావమేఉంటుంది. పైనచెప్పిన సందర్భంలో తల్లి 'అదేమి టిరా బాగానే లేశావురా' అని సానుభూతి చూపించి కుర్రవాడు తను వేసిన బొమ్మ బాగుందనే తృప్తి పొందాక 'అయితేనేం లే బాబూ, నీకు చేతనైందేగా మళ్ళీ వేసు కెళ్ళరాదూ' అంటే మళ్ళీ గొడవపెట్ట కుండా ఆ బొమ్మ వేస్తాడు.

అలాగే పిల్లలకోరికలు తీర్చాలంటే కేవలం వారు కోరినవస్తువు తెచ్చిస్తేనే సరిపోతుందనుకోగూడదు. అలా ఇవ్వ కుండా కూడా పిల్లలను తృప్తిపరచవచ్చు ఒకపాప ఎవ్వరొచ్చినా తన అక్కకే గౌనులు కొనిపెడుతున్నారని పేచీపెట్టింది. అప్పుడు ఆపిల్లకు మనం గౌనులు కొనిస్తే తన మనసులోని బాధపోదు. ఆ పాపను తల్లి ప్రేమగా దగ్గరకు తీసుకొని 'నీకు కూడా గౌనులు కొనిపెడతారమ్మా వాళ్ళు. అక్క పెద్దదిగదా నువ్వూ కొంచెం పెద్ద దానివైతే నీకూ బోలెడు గౌనులు కొని పెడతారు' అని చెప్పి ముద్దులాడితే ఆ పిల్లకూ తనకు గౌనులు రావటం లేదనే బాధపోయి....తను కొంచెం పెద్దది కావ టంతోనే తనకు ఎన్నోగౌనులు కొనిపెడు తారనే ఉత్సాహం కలుగుతుంది.

మీ బిడ్డ పరీక్షల్లో ఫెయిలయ్యాడను కోండి (కోపం తెచ్చుకోవద్దు ఇది ఒక ఊహమాత్రమే) ఏ లెక్కల్లోనో తప్పి నట్లు తెలిసి 'కళ్లు దగ్గిర పెట్టుకు చదివితే పాసవుతారు, అడ్డగాడిద లా తిరిగి ..'' యీ విధంగా మండిపడటంవల్ల మీకంటే భయం కల్గుతుందేమో గాని, చదువుమీద శ్రద్ధరాదు.

అతనంతకుముందు సరిగా చదివి వుండకపోయినా 'లెక్కలు చాల కష్టమే ననుకోరు, ఊరికే అదే భయంపెట్టుకొని సరిగా కృషిచెయ్యలేక పోయినట్టున్నావ్, మరికొంచెం గట్టి కృషిచేస్తే తప్పక పాసయ్యే ఉండేవాడివి ఆ నమ్మకం మాని

అనడంవల్ల మీ బిడ్డ దృష్టి అతనిపైమీకు గల నమ్మకం మీదకు పోతుంది. ఆనమ్మకము ఏ విధంగానైనా నిలుపుకోవాలని తప్పక గట్టి కృషిచేస్తాడు.

ఎక్కడ ప్రేమఉందో అక్కడేద్వేషం కూడా ఉంటుంది. పిల్లలకు తమ పెద్దల యెడల. అధ్యాపకుల యెడల. ప్రేమ. ప్రేమతోబాటు ద్వేషమూ ఉంటుంది. అయితే పెద్దలు జాగ్రత్తపడటంవల్ల వారి లోని ఆ ద్వేషం అనలు బయటపడకుండా నే చేసుకోగల అవకాశం ఉంది.

ప్రతి చిన్నవిషయానికీ మండిపడటం. కోడిగ్రుడ్డు పగలగొడితేనో. ఏ కిటికీ అద్దమో పగలగొడితేనో నానా రాద్ధాంతం చేసి. వారిలోని ద్వేషాన్ని వెలికితీయడమే అవుతుంది. మనం చెప్పే విధానంలో వుంటుంది. కిటికీఅద్దం పగలగొట్టడంవలన డబ్బు ఖర్చవుతుందనే విషయం వారి మనసుకి కష్టం కలగనివిధంగా. వారి మన సుకు హత్తుకొనేటట్లు చెప్పగలగాలి.

పిల్లలు ఒక తప్పు చేసిన వెంటనే వారిని దండించటం పొరబాటు. వారికి అది తప్పని తెలిసేలా నచ్చ చెప్పాలి.... ఆ తప్పు మళ్ళా జరిగితే మీకు కోపం వస్తుందని వాళ్ళకు తెలిసేలా చెప్పాలి.... తప్పకుండా వాళ్ళు తిరిగి ఆ తప్పు రావాలని చెయ్యరు. ఇక పొరపాటున జరిగే తప్పులకు పిల్లల్ని దండించే హక్కు పెద్దలకు న్యాయంగా వుండదు మరి!

అలా అని వారిని మరీ గారాం చెయ్యటమూ ఆగదు. పిల్లలకూ మనకూ మధ్య గల హద్దు దాటి వారిని రానివ్వకూడదు. మనం పోనూ కూడదు ...!

'జ్యోతి' జనవరి-72 సంచిక

కొడవటిగంటి డయరీ

—కొడవటిగంటి కుటుంబరావు

కథకు మూలం

—నవవి నిర్మలప్రభావతి

భవ బంధాలు

—మంగళవల్లి వెంకటసీతారామయ్య

షిఫ్టీ-షిఫ్టీ

—మల్లాది వెంకటకృష్ణమూర్తి

చలీ-చక్కటి అమ్మాయి

—పసుపులేటి మల్లికార్జునరావు

ఇంకా—

సీరియల్స్. నాటకం. ప్రత్యేక శీర్షికలు. సినిమా. జోక్స్. కార్టూన్సుతో సర్వాంగ సుందరంగా వెలువడుతూంది.

వేణుగోపాల్ నీతిబోధ

—రచన: చెఱుకూరి వేణుగోపాలరావు

అల్ప జ్ఞానులకు — అదుపు లెందుకు
ఆవేశా లెందుకు — ఆ వెధవరాత లెందుకు
ఇచ్ఛగింపు లెందుకు — ఇక్కట్టులెందుకు
ఈసడింపు లెందుకు — ఈసురోమని ఎందుకు
ఉడతూపు లెందుకు — ఉడికిపోవుట ఎందుకు
ఊపిరాడక ఎందుకు — ఊచకోతలు ఎందుకు
ఋషిపుంగవు లిపు డెందుకు — ఋబ్బురోలు పట్టేటందుకు
ఐచ్ఛికవాంచ లెందుకు — ఐశ్వర్యం పెంచేటందుకు
ఓనమాలు రాని వెధవలకు — ఒకడిని దూషించేహక్కు ఎందుకు
కడుపుబ్బ నవ్వకు — కడుపులోనొప్పి తెచ్చుకోకు
ఖచ్చితముగా చెప్పకు — ఖండితముగా వ్రాయకు
గతిని నీవు తప్పకు — గంగపాలు అవ్వకు
ఘడియ కొకమాట పల్కకు — ఘడిలేవి తల్పించకు
జడిపిసీవు బ్రతుక(బో)కు — జంతు ప్రవర్తనతో నడచుకోకు
చదివినవాడినని గర్వించకు — చౌకబారు కవిత్వం వ్రాయకు
టక్కరిమాట లాడకు — టక్కున జవాబు చెప్పకు
డబ్బుకోసం గడ్డితినకు — డబ్బు వూరికె ఖర్చుపెట్టకు
తమవుపై ప్రేమెంతవరకు — తాను చచ్చేటంతవరకు
దమ్మున్నది నాకే మనకోకు — దుస్థితి పాలవ్వబోకు
నవ్యవ్రాత లెంతవరకు — నల్గురు నవ్విపోనంతవరకు
పచ్చిబూతు వ్రాతలెందుకు — ఫక్కుమని నవ్వేటంతవరకు
బలిసిన కుక్క(?)లెందుకు — భయపెట్టేటంతవరకు
మదించి మాట్లాడబోకు — మంటలో గలిసిపోకు
యవ్వనుల జాడ తెలిసికోకు — యెందుజూచిన నీ వుండబోకు
రగిలిన హృదయంతో వ్రాయకు — రంమ్మ రారా త్రాగబోకు
లక్షలు వస్తాయనకోకు — లాటరీలు కట్టబోకు
వడివడిగా నడవబోకు — వంగి సలాములు చేయబోకు
శ్రమవిశ్లేషము మర్చిబోకు — శ్రమించుటకు బద్దకించకు
సన్యాసి అవ్వబోకు — సంపద పోగొట్టుకోకు
హల్లో! హల్లో! అనబోకు — హక్కున్న ఆంధ్రభాషను మర్చిపోకు
క్షణికానందము ఆశించబోకు — క్షమార్పణ లెప్పుడు చెప్పబోకు
అంపవుకోత పడబోకు — అంకెలెప్పుడు అకలే వేయకు


దీపశిఖ
శీలా సుభద్రాదేవి

"సుజాతా! అటు చూడు. ఆ అబ్బాయి ఇందాకట్నుంచీ నిన్నే చూస్తున్నాడు," మోచేత్తో పొడిచి మెల్లగా అంది ఉమ.

థియేటర్లో ఎవరన్నా తెలిసిన వాళ్ళు వచ్చారేమోనని చూస్తున్న సుజాత చటుక్కున కళ్ళెత్తి ఉమ వైపు చూసింది.

అంతవరకూ యిటే చూస్తున్న ఆ అబ్బాయి కొద్దిగా కంగారుపడి కళ్ళు అటు-ఇటూ త్రిప్పి మళ్ళీ ఆమె వైపే చూశాడు. విసుగు, కోపం, అసహ్యం కలబోసి ఆమె కళ్ళు చిట్లించటం చూసి ఒక్కసారిగా చిన్నబోయాడు.

సుజాత ఏదో గుర్తు వచ్చినట్లుగా "ఓ...." అంటూ లేచి తనని వింతగా చూస్తున్న ఉమ చెయ్యి పట్టుకొని లాక్కెళ్ళి ఆ అబ్బాయి ప్రక్కనే కూలబడింది.

ఆమె చూపులకే చిన్నబోయిన ఆ చిన్నవాడు ఆమె తన ప్రక్కకి వచ్చి కూర్చునేసరికి బిత్తరపోతూ చూశాడు.

"నువ్వు వాసు కదూ?" సూటిగా కళ్ళల్లోకి చూసింది.

"ఆ....అవును....సుజాతవి కదూ నువ్వు?" మెల్లగా అన్నాడు.

"ఓ...నన్ను గుర్తు పట్టావన్న మాట. అయితే పిలవకుండా ఏమిటలా చూస్తున్నావ్? అది సరేలే. ఇంతకీ యిప్పుడేం చేస్తున్నావు? ఎక్కడున్నావు? ఇక్కడికి ఎప్పుడు వచ్చావు?...."

"సైలెన్స్ ప్లీజ్!" వెనుక వరుసలో కూర్చున్న ఓ కాలేజీ స్టూడెంటు కాబోలు అరిచాడు.

ఆలోచనల్లో పడ్డాడతను.

'సుజాత....సుజీ....ఇప్పుడెంత బాగుంది. కాని....కాని అసలు మారలేదు యీ అమ్మాయి. చిన్నప్పటి ఆ దుడుకుతనం, అల్లరి యింకా ఎక్కువే అయినట్లుంది. పోనీ యిన్నాళ్ళకు కనుపించాము కదా-మెల్లగా మాట్లాడరాదూ....ఊహూ! సీమ టపాకాయలా టపటప లాడటమే.... అందుకే యీమెతో మాట్లాడాలంటే భయం కానీ మాట్లాడకుండా ఉండలేము. ఆ దుడుకుతనం లేకపోతే ఎంత బాగుండును. అసలు యీమెకోసమే యీ ఊరు వచ్చానని తెలుస్తే ఏమంటుందో....విశాఖ పట్నంలో వాళ్ళక్క కనిపించి 'సుజీ ఫలానా వూర్లో ఉంది' అంటూ అడ్రసు యివ్వగానే ఎంత పొంగిపోయాడు తను. కానీ యీ అమ్మాయి ఏ మాట అనేస్తుందోననే బెంగతో మాట్లాడాలంటే భయంగా ఉంటుంది!' ఆలోచిస్తూ సినిమా చూస్తున్నాడే కానీ మనసు గతంలోని స్మృతులను వెతుక్కుంటూ పోయింది. చిన్న

నాటి స్నేహం, ఆ ఆటలు-పాటలు అన్నీ జ్ఞాపకమొచ్చాయి.

* * *

"ఓయ్ వాసూ! నిద్ర పోతున్నావా ఏమిటి? చెప్పు సంగతులు...." అంటూ చెవి దగ్గర గట్టిగా అరచిన సుజాత గొంతు వినేసరికి ఉలిక్కి పడి గతాన్ని విడచి వచ్చాడు వాసు.

"ఏం చదువుతున్నావు? నేను బి. యస్. సి. చదువుతున్నాను. ఇదుగో యీ

"నేనేం కట్నం పుచ్చుకోను.... చూద్దువు గాని...." కళ్ళెగరేశాడు.

"పోనీ మీ నాన్న పుచ్చుకుంటాడు. నువ్వు వద్దనగలవా?"

దీనికి వాసు సమాధానం చెప్పలేదు.

"అది సరే గానీ....మనతో చదివిన అమ్మాయిలందరికీ పెళ్ళిళ్ళు అయి పోయాయి తెలుసా?"

"అయితే ఏమిటి నీ ఉద్దేశం? నన్ను కూడా చదువు మానేసి ఎవరినో మ

దీపశిఖ పదిమందికీ కాంతిని పంచుతుంది.

ఆదమరచి ముట్టిన పురుగు మాడిపోక తప్పదు!

అమ్మాయి నా ఫ్రెండు ఉమ. తను కూడా నా క్లాసే...."

ఉమకు ప్రతి నమస్కారం చేసేసి "ఇంజనీరింగ్ కాకినాడలో చదువు తున్నాను....

"ఓ! కట్నం చదువా...."

చురుక్కున ఆమె ముఖంలోకి కోపంగా చూశాడు.

"అబ్బో....ఏం కోపం....ఇంజనీరిం గులు. మెడిసన్లు యిప్పుడు కట్నం కోసం చదివే వాళ్ళే ఎక్కువ....ఉన్న మాటకి పులుకెందుకు?"

పెట్టేసుకుని ఆ మగ మహారాజుకు సేవలు చేస్తూ ఆదర్శ పతివ్రతగా బతక మంటావా?"

వాసు నీళ్ళు నమిలాడు.

వాళ్ళ సంభాషణ వింటున్న స్నేహితు రాలు ఉమ 'అబ్బబ్బా... ఏం పిల్ల రా బాబూ! పాపం ఆ అబ్బాయిని హడల గొట్టేస్తుంది మాట్లాడనీకుండా' అను కుంది లోలోపలే.

ఒక్క నిమిషం ఊరుకొని "ఏం? పెళ్ళి చేసుకోకుండా అలానే ఉండి పోతావా .. " కొంచెం జంకుతూనే అన్నాడు

"ఓయబ్బో యింజనీరు బాబుకి మాట లొచ్చునే.... అయినా పెళ్ళి చేసుకోక ఏం చేస్తాను కానీ, నాకు నచ్చిన గుణాలు కల వాడు భూలోకం అంతా వెతికినా దొరకటం కొంచెం కష్టమే. అటువంటి వాడు దొర కాలి కదా! అప్పటివరకూ చేసుకోను...."

"ఎలాంటి వాడో...." ఆసక్తిగా అడిగాను.

"ఎలాంటి వాడంటావా? నన్ను గౌర వించే వాడు. నన్ను మనసున్న మనిషిగా గుర్తించే వాడు. మనిషిని స్వయంగా తెలుసుకునే చేసుకుంటాను. అవును గానీ ఏమిటి సంగతి? నువ్వు నాకు వరుని వెతకాలనుకుంటున్నావా ఏమిటి?" చిలిపిగా నవ్వింది.

వాసుకి ఏం జవాబివ్వాలో తోచ లేదు.

అంతలోనే సినిమా మళ్ళా ప్రారం భించేశారు. సుజాత మనస్సుని అర్థం చేసుకోటానికి ప్రయత్నిస్తూ గడిపేశాడు వాసు.

సినిమా పూర్తి కాగానే తన అడ్రసు యిచ్చి రమ్మని చెప్పి వెళ్ళిపోయింది సుజాత.

వెళ్ళిపోతున్న ఆమెను చూస్తుంటే నీలాకాశంలో స్వేచ్ఛగా ఎగురుతున్న రామచిలుక గుర్తుకు వచ్చింది వాసుకు.

ఆ తర్వాత సెలవులకు వాళ్ళ వూరు వెళ్తున్నపుడు ప్రతి మాటు తిప్పకుండా విజయనగరం వచ్చి సుజాతను కలిసి మరీ వెళ్ళటం ఓ అలవాటుగా అయి పోయింది వాసుకు.

ఓ రోజు సాయంకాలం యింట్లో ఎవరూ లేకపోతే ఒంటరిగా గదిలో ఉండ లేక వరండాలో కొచ్చి కాంపౌండులో జాజి పందిరిలో సిగ్గు-సిగ్గుగా విచ్చుకో బోతున్న సన్నజాజుల్ని చూస్తున్న సుజాత గేటు తలుపు శబ్దం విని అటు చూసింది.

ఆమెనే తదేకంగా చూస్తూ కనిపిం చాడు వాసు.

"ఓహో! ఇంజనీరుగారా? ఎప్పుడు రాక?...." నవ్వుతూ పలకరించింది. "బయట హాయిగా ఉంది: ఉండు కుర్చీలు పట్టుకొస్తాను" అని రెండు కుర్చీలు తెచ్చి వేసింది. ఆ మొక్కల మధ్య కబుర్లు చెప్పుకుంటూ చాలా సేపు కూర్చుండి పోయారు.

చివరికి వాసు మెల్లగా తన మనసు లోని ఉద్దేశం బయట పెట్టేడు. "సుజాతా! నువ్వంటే నాకు చాలా యిష్టం. నిన్ను ప్రేమిస్తున్నాను సుజాతా!" అన్నాడు.

అనుకోని ప్రశ్నకు తెల్లబోయిన సుజాత కొంతసేపటికి తేరుకొని కిల-కిల నవ్వింది. నవ్వినప్పుడు ఎర్రనైన చెక్కిళ్ళు సంధ్యారుణ కిరణాల స్పర్శతో కెంపుల్లా మెరిశాయి. ఆమె అంత ప్రస న్నంగా ఉన్నందుకు వాసు గుండె తే

మరి మేరేజికి తప్పకుండా రావాలి. పెళ్ళి కాగానే విజయవాడ వెళ్ళిపోతాం'' అంది. తప్పకుండా వస్తానని అతనిచేతఅనిపించు కుని గాని అతన్ని వెళ్ళనీయలేదు.

రెండు నెలలు తిరిగేసరికి వాసుపేర శుభలేఖ వచ్చింది. కాని అప్పుడు వాసుకు పరీక్షలు కావటాన వెళ్ళటం కుదరలేదు. మరో రెండు నెలలు గడిచాక అనుకో కుండా విజయవాడలో బంధువుల పెళ్ళికి వెళ్ళేపని తగిలింది.

అంతకు ముందే సుజాత ఉత్తరంరాసి యిచ్చిన అడ్రసుకూడాతీసుకొని ప్రయాణ మయ్యాడు.

''ఎవరు కావాలండీ....రండి....లోప లికి'' గుమ్మంలోనే పడక కుర్చీలో కూర్చొని చదువుకుంటున్న వ్యక్తి వాసును ఆహ్వానించాడు.

''నేను ...వాసును....''

''ఓహో .... మీరా .... మీ గురించి సుజాత చెపుతూ ఉంటుంది లెండి. కూర్చోండి .... సుజా ... నీ కోసం నీ ఫ్రెండు వాసు వచ్చాడు... ''అంటూ లోప లికి పిలిచా డాయన.

కొత్త యిల్లు, కొత్త వ్యక్తిముందు కొత్తగా ఫీలవుతూ చుట్టూ దిక్కులు చూస్తూ కూర్చున్నాడు వాసు.

అంతలోనే కర్టెను తెరుచుకొనివచ్చిన సుజాత వచ్చీరాగానే ''నీ కేమన్నా బుద్ధి వుందా....మారేజికి రమ్మని అంతగా చెబితే అప్పుడు మానేసి యిప్పుడు వస్తావా?....'' అంటూ వస్తూనే యుద్ధానికి తయారైనట్లుగా మొదలెట్టింది.

''సుజా నువ్వు ఆయన్ని చీవాట్లతో సత్కరించడం ఆపి, ముందు అంతగా ప్రేమతో వెతుక్కుంటూ వచ్చిన వాసు గారికి కొంచెం కాఫీ గట్రా చూడు.....'' సుజాత భర్త ఆమె వాక్ప్రవాహానికి ఆన కట్ట కట్టాడు. అంతలో లేచి ''మాట్లాడు కుంటూ ఉండండి. నే నిప్పుడే అలా మా

గోపాలరావు దగ్గరికి వెళ్ళి ఆ పని చూసు కొని వచ్చేస్తాను. మరి నే వెళ్ళివస్తాను'' అంటూ వెళ్ళిపోయాడు.

వెళ్ళిపోతున్న అతన్నిచూస్తూ వాసు తెల్లబోయాడు. అతనికి ఏదోస్ఫురించింది. చటుక్కున సుజాత ముఖం చూశాడు. కాని ఆమె ముఖంలో అతననుకున్న మార్పు రాలేదు.

''అదేం ముఖం అలా పెట్టావు? ఓ... నీ ఆలోచనేమిటో తెలిసింది లే, ఆయనకి మనమీద అనుమానం ఉందేమో ననుకుం టున్నావు కదూ: లేదు వాసూ: ఆయనకు మనకథంతా -అంతే చిన్నప్పటినుండి యిప్పటివరకు జరిగినదంతా తెలుసు. ఒక విషయం గుర్తుంచుకో వాసూ: ఆయనను నేను కోరి చేసుకున్నాను....'' గర్వంగా నవ్వింది.

''మన కథంతా.... తెలుసా?....'' సుజాత అతనికి అర్థంకాలేదు, ఆమె మేడ పైనా, తను క్రింద నేలమీద ఉన్నట్లని పించింది. సుజాత సహజ జలప్రవాహం. దానికి ఎవ్వరూ ఆనకట్ట కట్టలేరు, ఆమెకు హద్దులు ఏర్పరచగలవారు ఎవ్వరూ లేరు. ఆమె నెవ్వరూ శాసించలేరు. ఆమె అంద రినీ శాసించాలి....ఆమె మనుషుల్నేకాదు, చివరికి విధినికూడా డామినేట్ చేయగల దేమో....'' ఆమె ముఖంలోకి చూస్తున్న వాసుకు ఆమె ముందు నిలుచోవడం సాధ్యం కాదనిపించింది,

ఎప్పుడూ లేనిది వెళ్లొస్తానని చెప్పి లేచి చేతులు రెండూ జోడించి నమ స్కారం చేసి గబగబా అరుగుదిగి వెళ్ళి పోయాడు.

*

ఈ క్వాలిటీ

● రోగి తరపున :— మరీ నీరసంగా వుంటోందండీ మా తాతగారికి.

బిజీ డాక్టర్ :—పిండి పదార్థాలుండే పండ్లివ్వండి.

రోగి తరపున :—తినేందుకు పళ్ళు లేవండీ.

బిజీ డాక్టర్ :—అయితే మెత్తగా రుబ్బిన బియ్యమివ్వండి రోజూ మూడు పూట్ల మూడు చెంచాలివ్వండి.

'అనుపమ,



కదలిక

వి.రాజారామమోహనరావు

లక్ష జనాభా వున్న ఆ వూరికి అలంకారంగా ఓ జూట్ మిల్లు ఉంది. మరో వారంలో పన్నెం డేళ్ళొస్తాయి దానికి.

* * *

ఎలక్ట్రిక్ స్థంభం దగ్గర కొచ్చారు గోపాలరావు, నారయ్యా. ఎలక్ట్రిక్ పోల్ మాత్రం వుంది. బల్బ్ లేదు. వెన్నెల తెల్లగా మనుషుల్ని గుర్తు పట్ట టానికి వీలుగా వుంది.

''మీరిక్కడ వుండండి....మా ఆడా ళ్ళని సినిమాకి పంపేసి వస్తా....'' అన్నాడు నారయ్యా.

''ఇక్కడా....'' అన్నాడు గోపాల రావు చుట్టూ చూస్తూ. స్థంభం పక్కగా ఓ పాకుంది. ఆ చుట్టు పక్కల పాకల వాళ్ళకి అదే టీ కొట్టులా వుంది. గుడ్డి లైటు కూడా లేదు... వేసేసిన తలుపులు ఓ చెక్కబెంచీ తప్ప.

''ఎంతసేపయ్యగారూ ...ఓ క్షణంలో వచ్చేయ్యను! ఆ బెంచీ మీద కూచోండి. అదిగో ఆ కనపడేదే మా పాక....'' అని వేలుతో ముందుకి చూపించాడు నారయ్యా.

వెన్నెల్లో ఆ పాకలు—గోడవునులో గుట్టలుగా పరిచిన జూట్ బేల్స్‌లా కన పడాయి గోపాలరావుకి.

''సరే....'' అన్నట్టు తలూపాడు. తలూపుతూనే నారయ్యా వసుగుడు చూశాడు....చూసి ఓ రెండు రూపాయలు తీసిచ్చాడు గోపాలరావు

అవి అందుకుని ''ఇప్పుడే వచ్చేస్తా బాబుగారూ!'' అని మరోసారి భరోసా చెప్పి ముందుకి నడిచాడు నారయ్యా.

నారయ్యా మురిక్కాలువ తూము దాటి. తొందరగా పాక్కుంటూ పోయే జీవిలాగ ఆ పాకల్లో కలిసి పోయేవరకు అటువేపు చూశాడు గోపాలరావు. తర్వాత చెక్క బెంచీ మీద కూచుందామనుకుని తెల్ల పాంటు గుర్తొచ్చి ఆగిపోయాడు.

సహజంగా అన్నిటికీ తేలిగ్గా చిరాకు పడే గోపాలరావుకి అలా నిలబడటం చిరాకనిపించలేదు.

పది దాటకుండానే మనుషుల సందడి చాలా వరకు తగ్గిపోయిందక్కడ.... రెండు-మూడు గాడిదలు నెమ్మదిగా వెన్నె లని పరికిస్తున్నట్టు తూము దాటుతున్నాయి. నారయ్యా తిరిగి రావటానికి కనీసం పది నిముషాలేనా పడుతుందని తెలిసినా ఏం చెయ్యటానికి తోచక అప్పట్నించే ఎదురు చూడటం మొదలెట్టాడు గోపాలరావు.

అయిదు నిమిషాలు గడిచేటప్పటికి కొంచం యిబ్బందిగా అనిపించి సిగరెట్టు వెలిగించాడు. జరగబోయే తంతుని తలచు కుంటూ సిగరెట్ పొగని గట్టిగా పీల్చాడు. సిగరెట్టు పొగలోంచి ఆలోచనలోంచి వేడి వొళ్ళంతా పాకింది.

"ఎంతయినా మగాడి దాటు అడదంటె ఆ హుషారు వేరు." అనుకున్నాడు ముసి ముసిగా నవ్వుకుంటూ.

వెంకడి పెళ్ళామనో, రంగడి పెళ్ళామనో నారయ్య అనటం గుర్తొచ్చింది గోపాలరావుకి. వాడు తన మిల్లులోనే పని చేస్తాడని కూడా చెప్పాడు నారయ్య. అయినా వాడెవడో గుర్తు తెచ్చుకోవాలని ఎంత ప్రయత్నించినా గుర్తు రాలేదు.

అయిపోయిన సిగరెట్టు పారేస్తుంటే- వెన్నెల. రొదలా దూరం నుంచి మోసు

నారయ్య కుడిచెయ్యి బాగా పొడుగ్గా వున్నట్టు కనపడింది గోపాలరావుకి.... నారయ్యకి ఎడం చెయ్యి లేదు. ఇంచు మించు దండవరకు ఆపరేషన్ చేసి తీసే శారు. సన్నగా వేళ్ళాడే చొక్కా అంచులు కనిపిస్తాయి చూసే వాళ్ళకి.

జట్కా తోలుతుండగా బండి తిరగబడి చెయ్యి నజ్జయి పోయిందని కొంద రంటారు. నారయ్యలాగే....కాని యింకా కొందరు ఏదో అటునించి ఆడాళ్ళ గొడవలో చిత్తుగా తన్నారని. ఆ తన్నడంలో

జీవితాన్ని వ్యాపారంగా మార్చుకొన్న వ్యక్తికి మానసిక బాధలు కళ్ళారా చూచినా అతనిలో కదలిక జరగదు. పవిత్రత కూడా వారి దృష్టిలో వ్యాపారమే!

కొచ్చిన మాటలు వినపడ్డాయి గోపాలరావుకి.

తూము దాటుతూ ఎవరో యిద్దరాడాళ్ల రావటం కనిపించింది. వాళ్ళకి పది గజాల దూరంలో నారయ్య కూడా కనిపించాడు. తూము దాటాక వాళ్ళని సాగనంపి నెమ్మదిగా వచ్చాడు గోపాలరావు దగ్గరికి నారయ్య.

"రండి బాబుగారూ! కొంచం ఆలశ్యమయింది....ఆడ మూక ఓ పట్టాన తయారయి చావదు కదండీ...." అన్నాడు.

ఆ మసకవెన్నెల్లో ముందు నడుస్తున్న

చెయ్యి పచ్చడయిందని అంటారు. ఈ రెండు రకాల వార్తలు గోపాలరావు విన్నాడు. వాటితో పాటు....

పరాయి చోట తిరిగివ ఆడిల్లి బాగానే వుంది....దాని మొగుడు....మరొళ్ళు అందరూ బాగానే వున్నారు. వాళ్ళ కాళ్ళు రాలు బాగానే వున్నాయి. మధ్యలో చెయ్యి పోగొట్టుకొన్న వాడు నారయ్య య్యాడు. 'అంతే లోకం తీరు' అని కొందరన్న మాటా విన్నాడు.

ఎంతేనా చెయ్యి పోయాక నారయ్య

జట్కా తోలడం తగ్గిపోయింది. ఒంటి చేత్తో బరువులెత్తి బండిలో పెట్టేడు.

"ఏం టండీ... ఉలుకూ పలుకూ లేకుండా ఏంటో ఆలోచనలో వున్నారు" అన్నాడు నారయ్య.

"అబ్బే ఏం లేదు" అన్నాడు. అంతగా కాకపోయినా ఆతృతగానే వుంది గోపాలరావుకి.

ఇద్దరూ కలిసి తూము దాటుతుంటే నల్లటి వాసన ముక్కు బద్దలు చేసింది. తూము దాటాక యిద్దరూ పాకలున్న పల్లం వేపు నడిచారు.

"ఇక్కడన్నీ పాకలే తప్ప, ఒక్క పెంకుటిల్లైనా లేదే..." అన్నాడు గోపాలరావు - ఏదో వాకటి మాట్లాడాలన్న ధోరణిలో.

"ఫ్యాక్టరీ కూలి వాళ్ళు, రిక్షా వాళ్ళు, బస్తాలు మోసే వాళ్ళు - అందరూ యీ బాపతే. పెంకుటిళ్ళెక్కడ్నించి వస్తాయి బాబుగారూ" అన్నాడు నారయ్య.

అదిగో వాడి పాకలు. ఓ పెండు పేలు పులు. వానకింనీళ్ళు పోక నిలవుండి తయారైన ఓ పిల్లకాలువ దాటాక నారయ్య పాకొచ్చింది. చూరు నీడలో తలుపుకి వేసున్న తెల్లటి తాళం మెరుస్తోంది. నెమ్మదిగా తాళంతీశాడు నారయ్య. లోపలికెళ్ళి లాంతరు గుమ్మందాకా తీసుకొచ్చి లోపలికి రండి...." అన్నాడు.


లాంతరు వెలుగు పాకంతటికీ విందుగా సరిపోటం లేదు. గుమ్మానికి దగ్గరగా వక్కాసున్న నులక మంచం, పక్కనే వాపా... వాపకి పైగా గుడ్డ ఉయ్యాలా.... ఓ మూల కుండ... కుండకి వెనగ్గా పైన దణ్ణెం యిలా కొన్ని కనపడ్డాయి గోపాలరావుకి.

కూచోండి....దాన్నిప్పుడే పిలుచుకొస్తా...." అన్నాడు నారయ్య మంచం చూపిస్తూ.

గోపాలరావు కూచున్నాక లాంతరు ముక్కాలిపీటమీద పెట్టి నారయ్య బైటి కెళ్ళాడు.

ఇదివర కెప్పుడూ యిలాటి హరికెన్ లాంతర్ల అనుభవం లేదు గోపాలరావుకి. ఎప్పుడు నారయ్య ఎవర్ని పిలుచుకొచ్చినా గోపాలరావు రూముకే తీసుకొచ్చేవాడు. లేకపోతే మరే లాడ్జిరూమో... అక్కడ ఎలక్ట్రిక్ దీపాలేతప్ప ఈ గొడవ వుండేది కాదు. మనిషి ఫలానా అని చెపుతూ నారయ్య తన పాక విషయం కూడా చెప్పాడు. అందుకనే పెద్ద యిబ్బందిగా లేదు. గోపాలరావు మరో సిగరెట్టు వెలిగించి పాకతలుపు చప్పుడుకోసం ఎదురు చూస్తూ కూచున్నాడు.

మరో సిగరెట్టున్నర పైగా తర్వాత పాకతలుపు తోసినచప్పుడు వినిపించింది గోపాలరావుకి. నారయ్య లోపలికొచ్చాడు. వెనకాల మనిషి గుమ్మందగ్గరే ఆగిపోయింది.



"బాబుగారు ...మీరు దాన్ని సెకండ్ షో సినిమా అయ్యే టైముకి ఓ అరగంట ముందే వొదిలెయ్యాలి. లేకపోతే చుట్టు పక్కల దానికి లేనిపోని గొడవొస్తుంది. అదీకాక మా ఆవాళ్ళుకూడా వస్తారు... "

నారయ్య అన్న వాటికి...."సరే" అన్నట్టు తలూపాడు గోపాలరావు

"ఆ టైముకి నే నొచ్చి తలుపుతడతా ... విసుక్కోకండేం ..." అని నవ్వి వెళ్ళిపోయ్యాడు నారయ్య.

వింటగా కొంగు కప్పుకున్న తను లోపలికొచ్చి పాకతలుపు గొళ్ళెంవేసింది

• •

గంట గడిచేటప్పటికి ముందున్నంత ఎక్సయిటింగ్‌గా అనిపించలేదు గోపాలరావుకి .. అంతా యిదివరకటిలాగే మామూలే అన్న భావన రావటం మొదలైంది. అలా అనిపించటం అంతగా నచ్చలేదు. అందుకని ఏవేనా కబుర్లలో దిగాలనుకున్నాడు.

అంతవరకూ రవణతో పెద్దగా ఏం మాట్లాడలేదు గోపాలరావు. తను తలుపు వేసొచ్చిన కాస్సేపటికి ...

"పేరేమిటన్నాడు...."

"పేరెందుకులెండి...." అంది నవ్వుతూ.

"పరవాలేదు, చెప్పు....అనిమరోసారి అడిగాక.

"రవణ....'' అంది.

''ఆ తర్వాత గడిచిన గంటలో అంత మాత్రం మాటలూ జరగలేదు. అటు జరుగు....యిటు జరుగు .... అనుకోటం తప్ప.

ఇప్పుడు మాట్లాడా లనిపించినా ,ఏం మాట్లాడటానికి తోచలేదు గోపాలరావుకి, ...చివరికి. ..

''సినిమాలు బాగా చూస్తావా....'' అన్నాడు.

''ఓ'' అంది రవణ....అని తనేచాగా పేపు వాటిగురించి మాట్లాడింది....సినిమా హీరోల గురించి .... కారులో నరపాల గురించి సినిమా కథల్లో పేదవాళ్ళకి గబుక్కుని అదృష్టాలు రావడం గురించి.... యిలా....

మళ్ళీ ఉత్సాహం తెచ్చుకోవాలనే ప్రయత్నంలో గోపాలరావు రవణ మాటల్ని వినీవిన్నట్టు వింటున్నాడు.

అలా వింటూనే.... "యిదివరకు వాళ్ళకన్నా చాలా హుషారుగా ఉంది'' అనుకున్నాడు రవణ గురించి. ఆ మసక వెలుగులో ఓ సారి పరీక్షగా చూశాడు. పాతికేళ్ళైనా ఉండ వనుకున్నాడు. రంగేమిటో సరిగ్గా తెలియక పోయినా. నలుపు కాదనుకున్నాడు.

టా క బి లి టీ

● మెయిల్లో ప్రయాణం చేస్తున్న యిద్దరు - గంటల తరబడి మాట్లాడుకున్నారు. విసుగెత్తి నోళ్ళు మూసుకున్నారు. కొంత సేపటికి,

''ఎవరేం చెప్పినా అందులో సగమే సత్యమని నమ్ముతాను నేను.'' అన్నాడు మొదటతను.

రెండవతను గతుక్కుమన్నాడు. ''మీరేం చేస్తుంటారు?'' అనడిగాడు.

''అడ్వకేటు.'' అన్నాడతను.

రెండవతను కొంచం తమాయించుకొని, ''నేను మీలా తొందర పడను. రెండు సార్లు చెబితేగాని నమ్మను.'' అన్నాడు,

ఈసారి మొదటతని ముఖం పాలిపోయింది. ''మీరేం చేస్తుంటారు?'' అడిగాను.

''జడ్జి .'' ముక్తసరిగా జవాబిచ్చాడు.

—అ ను ప మ

రెండో గంట. మొదటి గంటలా కాకుండా నెమ్మదిగా గంటన్నరలా గడిచింది.

ఇంకో అరగంట గడిచాక నెమ్మదిగా తయారయ్యాడు గోపాలరావు. నారయ్య కోసం ఎదురుచూస్తూ.

"అవును....మీ ఆయన పని చేస్తుండగా....నువ్వెందుకు ఇలా చెయ్యటం ...." అన్నాడు.

రవణ దగ్గరగానే ఉంది. నెమ్మదిగా గొణుగుతున్నట్టు చెప్పింది సమాధానం.

"ఆడపిల్ల, మరిది. అత్తా ... అందరం కలిపి యింటికి ఏడుగురం. వాడిసంపాదన గట్టిగా తిండికే చాలదు....అంది....అని కాస్సేపాగి,


"అదీగాక .... ఆడు పొద్దున్నించీ గొడ్డులా పనిచేసి, అర్ధరాత్రి కెప్పుడో బాగా తాగొస్తాడు. ఈ ధ్యాసే ఉండదు.... ఉన్నా ఏ సరదా, సరసం ఉండదు....', ఏడుపులాంటి నవ్వు నవ్వేస్తూ అంది రవణ.

తలూపటంతప్ప ఏం సమాధానంచెప్ప లేదు గోపాలరావు. రవణ చెప్పిన సినిమా కబుర్లు విన్నట్టే అదీ విన్నాడు. నారయ్య వచ్చేక బైటికొచ్చేసి ఒక్కడూ తనఇంటి వేపు నడుస్తుంటే. రవణ చెప్పినమాటలు అక్కడోటి, అక్కడోటి గుర్తొచ్చాయి కేవలం కబుర్లలా.

చదువుకున్న వాడిగా. కొన్ని వందల మంది పనిచేస్తున్న జూట్ మిల్ పైనే జరుగా.... ఎప్పుడేనా జరిగే వర్కర్స్ ప్రతినిధులకు ఫాక్టరీవాళ్ళతో రాజీ కుదిర్చే పెద్దమనిషిగా....ఆ వూళ్లో చలామణీ అవుతున్న గోపాలరావులో రవణ మాటలు ఏమాత్రం కదలిక కదిలించలేదు.

పదేళ్ళక్రితం మిల్లులో రోజూ జరిగే పనికన్నా ఈ నాడు రోజూ జరిగేపని పదిరెట్లెక్కువ. కాని వర్కర్ల సంఖ్యలో మూడొంతుల పెంపుకూడా లేదు. ఈ విషయం గోపాలరావుకీ తెలుసు... తెలిసి కూడా రవణ మాటలు .... అతనిలో ఏమాత్రం కదలిక కలిగించలేదు. తన మిల్లులో పనిచేసే కూలీ రోజూ మోస్తున్న శ్రమ ఎంత? వాడి బతుకు గడుస్తున్న తీరేమిటి అన్నవి ఆలోచించాల్సినబాధ్యత లేని మనిషి విన్నట్టు విన్నాడు రవణ మాటల్ని.... •

డ్రూడిల్స్



పెద్ద కథ



(గత సంచిక తరువాయి)

"రేడియోలో పాడడానికి మీకు తప్పకుండా ఛాన్సు దొరుకుతుంది ... అంగీకారంగా ఒక మాట చెప్పండి. తరువాత సంగతులన్నీ నేనే చూచుకొంటాను. అప్పుడు రేడియోలో మీ పాట విని ఆనందిస్తాం."

సుధాకర్ మాటకు నవ్వేసి మౌనం వహించింది సావిత్రి. కొంచెం సిగ్గుగా.

"ఏదమ్మా ఇంకొక్కటి." రావుగారు చిరునవ్వుతో అర్థించాడు

సావిత్రి గాన ప్రవాహం ఒక పక్క సాగిపోతుంటే మరెక్కడో కొట్టుకు పోతున్నాడు హరనాథ్ తన ఆలోచనలతో. శాస్త్రబద్ధంగా పకడ్బందీగా ఇంత బాగా పాడగలదని అతడు కూడా ఊహించలేదు. సావిత్రి చెప్పిన కథనం ప్రకారం అలాంటి పేద వాతావరణంలో

పిల్లలతో పేదరికంగా ఉండే ఆ ఇంట్లో ఇంత గొప్ప గానం సాధించడం సాధ్య పడే సంగతి కాదు. ఇంతటి గాన సంపద తండ్రి దగ్గరుంటే అతడిని మరీ అంత దీనుడిగా పేద జీవిగా బరువు లాగే బక్కచిక్కిన ఎద్దులాగా సావిత్రి చిత్రించడం అమరమయిన అతడి ఆత్మకు అవమానకరం. సావిత్రికిచ్చిన మాట ప్రకారం ఇన్నాళ్ళుగా స్మృతి పథంలోంచి తప్పించిన నీలకాంత రూపం చటుక్కున మెరిసింది. కొన్నేళ్ళు నిర్విరామ మానసంతో సాధన సలిపితే గాని పట్టుబడని సంగీత మది. అలాంటి అవకాశం భోగం పిల్ల నీలకాంతకే ఉంది!

కళ్యాణితో ద్రాక్షతోట దిక్కుగా సాగిపోయాగు రావుగారు.

"నలుపు-తెలుపు మేఘాలు ఆకాశంలో పెండ్లి ఊరేగింపులా సాగిపోతుంటే పిచ్చుక గుంపులు చెట్లకొమ్మల్లో కిచ-కిచలాడుతూంటే, ఒళ్ళు గగుర్పొడిచేలా చల్లని పిల్లగాలి సాగి వస్తూంటే పచ్చని నిండైన తోటలో అప్పుడే రెక్కలు మొలిచిన పిచ్చుకమ్మే అయింది సావిత్రి. చెట్ల మధ్య, పరిగెత్తి-పరిగెత్తి చివరికి ఓ జల్లనేరేడు చెట్టు పై [illegible] కూర్చుంది.

క్రింద [illegible] సుధాకర్. "ఆపై కొమ్మ చూడండి. బాగా పండిన పళ్ళున్నాయి దానికి."

పళ్ళు రాల్చి, చేతికందిన రెండు పళ్లు తెంపుకొని ఒకటి నోటికందించి,సుఖంగా ఉన్న కొమ్మ చూసుకొని నింపాదిగా కూర్చొంది సావిత్రి. క్రింద చాలా పళ్ళు రాసిలా పడ్డాయి. కొన్ని చిలకలు కొరికినవి. కొన్ని గాలికి రాలినవి. వాటిలో తాజా పళ్ళను ఏరుకొంటూన్న సుధాకర్ అన్నగారు రావడం చూచి ఏరిన వళ్ళలో నాలుగు పళ్ళు అతడి చేతిలో పెట్టి మరో దిశగా వెళ్ళిపోయాడు.

"పళ్ళు రాల్చేదా అండీ"

"అక్కర్లేదండీ!" కీచుగా వెక్కిరిస్తూ చెట్టెక్కి అతడూ ఓ కొమ్మ మీద కూర్చున్నాడు. "కోతిలా చెట్టెక్కి వచ్చి కాయలు రాల్చేస్తూ కూర్చున్నారు. తోట వాళ్ళు చూస్తే తంతారు."

"తన్నే మాట తరువాతగాని అండీ అంటున్నారేమిటండీ?"

"సంగీత విద్వాంసులు! పట్టు శాలువలతో సత్కరించక పోయినా కనీసం బహువచనం తోనైనా మన్నించ వద్దు?"

"విద్వాంసురాలినా?"

"ఊఁ...."

"రేపు రేడియోలో పాడతారేమో?"

"సినిమాలో కూడా పాడతారేమో"

"ప్రఖ్యాత గాయకురాలివై పోయాక [illegible] వాళ్ళు వస్తారనుకో మీ జీవితంలో విశేషాలు చెప్పమంటే—ఫలానా రోజుల్లో ఫలానా వాళ్ళింట్లో వంట చేసి బ్రతికేవాన్ని అని చెబుతావా?"

అదంతా నిజమే అయినట్టు "అం.... చెబుతాను. తప్పేముంది? రంకుతనం, దొంగతనం కాకపోతే మరేపనైనా తప్పు లేదు. సిగ్గెందుకు?" అంది సావిత్రి చాలా నిర్మలంగా.

సావిత్రి కూడా తాంబూలం వేసుకొంది. ఎర్రగా పండిన పెదవులు నేరేడు పండు కొరకడంతో కొద్దిగా నీలిరంగుకు తిరిగి గమ్మత్తుగా అగుపడుతూంది.

"నిజంగా దురదృష్టవంతురాలివి సావిత్రీ! పుట్టినప్పటి నుండి నిన్ను దౌర్భాగ్యం పీడిస్తూనే ఉంది. కాని, నిన్ను

"అనిపించకనే అడుగుతున్నాను."

"ఒక ముక్కలో చెప్పాలంటే దానికి జవాబు - ఆశ వివరించమంటే..." ఎందుకో ఆగింది సావిత్రి.

"ఉం.... చెప్పు. ఎలాంటి ఆశలో? నీకు ఆశలేవో ఉంటాయని కూడా అనిపించదు"

చిన్నగా నవ్వింది సావిత్రి. "ఈ చెట్టు క్రింద నిన్న మొన్న మొలిచిన లేత గడ్డి కనిపిస్తూంది. ఇదే నెలా-రెణ్నెల్ల తరువాత వచ్చి చూస్తే అంతా పెరిగి నేలంతా అల్లుకుపోయి పచ్చని పచ్చిక

పోల్కంపల్లి శాంతాదేవి

చూస్తే నాకు ఆశ్చర్యం కలుగుతోంది. మొక్కకు చీడలా మనిషికి వ్యాధిలా దరిద్రం మనిషి జీవితం కుంచించుకు పోయేలా చేస్తుంది. నిన్ను చూస్తే అలాంటి వాతావరణంలో పుట్టి పెరిగినదానిలా అగుపించవు. ఇంత [illegible] నవ్వుతూ [illegible] ఎలా [illegible] - ఆశ్చర్యంగా ఉంటుంది. [illegible] ప్రాప్తించిందేమిటా అని నీకెప్పుడూ బాధగా అనిపించదూ?"

"అలా అనిపించినట్టు మీకెప్పుడైనా అనిపించిందా?"

పరుపులా తయారవుతుంది. వాటి మీద ఎన్నో జీవులు పాదాలు పెట్టి నడిచి పోతాయి. ఆ కాస్సేపు వాటి అడుగుల క్రింద అణిగిన గడ్డి అడుగులు తీస్తూనే మళ్ళీ తలెత్తుకు నిల్చుంటుంది [illegible]. మరి కొన్నాళ్ళ తరువాత చూస్తే ఆ పచ్చదనమంతా పోయి ఏదో [illegible] [illegible] తెస్తూ [illegible]వనానికి [illegible] ఉంటుంది. ఆ తరువాత ఎండి ఒరుగ్గా పోతుంది కూడా. కాని వాటి వేళ్ళు నేలలో ఉన్నంతవరకూ దానికి చావు లేదు. తొలకరి చినుకులు పడుతూనే ఇలా చిగుళ్ళ

వేసి పచ్చగా పైకి వచ్చేస్తుంది.

"జీవితం పచ్చిక బయలు అయితే ఆశ వేళ్ళు! ఈ ఆశ ఉన్నంతవరకు జీవితంలో చావు లేదు. ఈ పచ్చని పచ్చిక లాగే ఎప్పుడో అదృష్టం నా జీవితంలో పరుచుకు పోతుంది. ఆ ఆశ ఉండబట్టే నవ్వుతున్నాను, తుళ్ళుతున్నాను, చలాకీగా గంతులు వేస్తున్నాను.

"అదృష్టమంటే ఏవిధమైంది?" కుతూహలంగా చూచాను సావిత్రి ముఖంలోకి.

"జీవితంలో ఏ సమయానికి అది అందడమే అదృష్టమంటే."

"ఓ! తెలిసింది. పెళ్ళి చేసుకోగలిగితే ఇహ సుఖపడిపోగలనన్న ఆశ ఉందేమో నీకు. ఏ జమీందారు ఇంటికో కోడలు కాగలనన్న ఆశ కూడా ఉందేమో!" ఓరగా చూచాను.

ఇంతసేపు స్వచ్ఛంగా, సరళంగా మాట్లాడుతున్న సావిత్రి నేత్రాలలో క్రోధపు జీరలల్లుకు పోయాయి. తీక్షణంగా అంది: "ఉహుఁ.... జమీందారులంటే, శ్రీమంతులంటే మీరు అపోహ పడేంత గొప్ప ఉద్దేశ్యం లేదండీ, నాకు! జమీందారులంటే ఎవరు? ఒక రాత్రికి వెయ్యి రూపాయలిచ్చి ఒక జీవితం బలి గొంటామనే రాక్షసులు. మేడి పండ్లు. అలాంటి వాళ్ళ ఇళ్ళలో పోయి పడాలని నిజం తెలిసిన ఏ ఆడదీ ప్రశాంత జీవనం కోరుకొన్న ఏ ఆడదీ కోరదు." ఆ తరువాత అతడికి మాట్లాడే అవకాశం యివ్వకుండా సర-సర చెట్టు దిగిపోయింది.


తను విసిరిన బాణం ఒడుపుగా పట్టి, తిరిగి తన మీదికే గురిచేసి విసురుతుందని అనుకోలేదు. అమ్మ ఎంత జాణ! పైకి కనిపించేంత అమాయకురాలివి కాదు, సావిత్రీ! అసలు నువ్వు సావిత్రివి కాదు. ఈ తెలివి తేటలు, ఈ వాక్చాతుర్యం భోగంస్త్రీ ప్రియంవద కూతురికే ఉండాలి. సావిత్రిగా నువ్వు చెప్పిన కథంతా ఒక కల్పన!' అనుకొన్నాడు గట్టిగా.

హరనాథ్ ఈ వనభోజనం ప్రోగ్రాం వేసి బలపరిచింది. ఒక విధంగా సావిత్రికి చేరువ కావాలనే. కాని అనుకోకుండా అతడంటే ఆమెకున్న అయిష్టత బయట పడడంతో హరనాథ్ ముఖం నల్ల బడింది.

6

ఒకనాటి ఉదయం ఉమాపతిరావుగారి ఇల్లు సన్నని శోకాలతో-ఆందోళనతో నిండిపోయింది.

మామూలుగా రావుగారి దినచర్య ప్రకారం వేప పుల్ల నోట పెట్టుకొని పొలాలవైపు వెళ్ళారు. ఆయనలో ఈ మధ్య కొంచెం అనారోగ్యం బయల్దేరింది. డాక్టర్లతో పరీక్ష చేయించుకొంటే బ్లెడ్ ప్రెషర్ అన్నాడు. ఇవాళ కాలు



చెయ్యి స్వాధీనం తప్పి పొలం గట్టుమీదే కూలబడి పోయారు. బండిలో ఇంటికి చేర్చబడ్డారు. ఎంతటి దేహదార్ఢ్యం కల మనిషి అయినా వయసు తెచ్చే మార్పుకు తల ఒగ్గక తప్పలేదాయనకు.

ఆ వార్త ఎప్పుడు ప్రాకిపోయిందో గాని ఊరు పూరంతా అక్కడే వచ్చి చేరింది. ఒకవేళ పార్వతీదేవిలా ఉన్న కళ్యాణి పసుపు కుంకుమకు ఏమైనా కీడు జరిగితే? ఆడవాళ్ళు కంట తడి పెట్టారు. దంపతులకు పదిహేను పద్దెనిమిదేళ్ళ వ్యత్యాసం ఉన్నా అంత కనిపించదు... రావుగారు మంచి దృఢమయిన మనిషి. కళ్యాణి తొలిత నుండీ స్థూలకాయురాలు. ఈడూ జోడూ బాగా కనిపించేది ఇద్దరికీ.

"మగవాడికి కుడిపార్శ్వం, ఆడదానికి ఎడమ పార్శ్వంలో పక్షవాత వస్తే కుదరడం కొంచెం కష్టమే. మూడు రోజులు, మూడు నెలలు, మూడేళ్ళు— అదృష్టం ఉండి బ్రతికితే ఆ తరువాత బ్రతుకొచ్చు గాని ఇహ మంచంలోనే అన్నీ. అబ్బా! అలాంటి బ్రతుకు బ్రతకడం కంటే భగవంతుడు తీసుకు పోవడమే మేలు."

ఆ మూల ఎవరి తోటో అంటున్నారు మెల్లగా. ఎంత మెల్లగా అంటున్నా సుధాకర్ చెవిలో పడ్డాయి. చిచ్చుబుడ్డిలా లేచి అందర్నీ తరిమి వేశారేమో. తక్షణ వైద్యం జరగాలంటే ఆ ఊరి ఆయుర్వేద వైద్యుడి శరణు కోరక తప్పలేదు. ఏదో మనసు తృప్తి కోసమే గాని, అతడితో తగ్గుతుందని నమ్మకం లేదు. ఏదో ఉప

ా౦తి, పట్నం నుండి పెద్ద డాక్టరును సుకు వచ్చేవరకు.

కాని, ఏమిటో అధైర్యంతో కుళ్ళి-ళ్ళి ఏడవసాగింది కళ్యాణి.

''ఏమిటమ్మా యిది? ఎందు కేడుస్తున్నావు? నాన్నకేమైందని? మంచి-మంచి మందులొచ్చాయి. పెద్ద డాక్టర్లను తీసుకువస్తాను. తప్పక నయమౌతుంది. నువ్వేం అధైర్య పడకు. నాన్న ముందే నువ్విలా డీలా పడి శోకాలు పెడుతూ కూర్చుంటే ఆయన పరిస్థితి మరీ విషమిస్తుంది.'' తల్లిని అనునయించాడు హరనాధ్.

''ఏం నయమైనా ఆయన మొదటిలా తిరగ్గలుగుతారా? అన్నీ మునుపటిలా చూచుకోగలుగుతారా?

''వయసు వస్తూందా పోతుందా అమ్మా. నాన్నకు? దగ్గర దగ్గరగా ఏభై అయిదేళ్లు వచ్చాయేమోనాన్నకు? విశ్రాంతి తీసుకోవలసిన వయసే కదా యిది? ఏమంటే ఆయన ఆరోగ్యంగా ఉండి అన్నీ చూచుకో గలుగుతున్నారన్న ధైర్యంతో మేం బయట హాయిగా తిరుగుతున్నాం. యిప్పుడు నేనో సుధో ఇంటిదగ్గరఉండి అన్నీ చూచుకోమా ఏమిటి? చెట్టంత కొడుకులను పెట్టుకొని ఏమిటమ్మా ఏమిటీ అధైర్యం?''

తల్లిని ధైర్యంగా ఉండమని చెప్పి పట్నం వెళ్ళిపోయాడు హరనాధ్ డాక్టర్ కోసం.

ఇందరి ధైర్యం ఒకఎత్తు, అందరి అవసరాలు చూస్తూకూడా రావుగారిమీద ఈగ వాలకుండా చేసే సావిత్రిసేవ ఒక ఎత్తు. కాలు చెయ్యి పడిపోయినఆయనకు మనిషి అవసరం ఎంతైనా ఉంది. నవనాడులూ కుంగిపోయి శోకాలుపెట్టడం తప్ప మరేమీ తోచడంలేదు కళ్యాణికి.

రావుగారి పరిస్థితికూడా చాలా దయనీయంగా ఉంది. నిర్జీవంగా పడివున్న కాలు చెయ్యికేసి బాధగా చూచుకొంటున్నారు. గంటక్రితందాకా అన్నీ దీమాగా చూచుకొనే ఆయన కళ్ళలో బిత్తర చూపులు చోటుచేసుకొన్నాయి. మతి స్థిరంగా ఉందో లేదో ఏమిటో అర్థంలేని పిచ్చి చూపులు చూస్తున్నాడు. మాట్లాడబోతే మూతి పక్కకు ఈడుస్తూంది. నాలిక సరిగా దొర్లడంలేదు కూడా. బ్రతికి ఉండగా చావడంకంటె మనిషికి దుర్భరమైన నరకం వేరే ఏముంటుంది?

''మీరేం దిగులుపడకండి బాబాయ్, మీకు తప్పకుండానయమైపోతుంది. అంతవరకు మీ చెయ్యి కాలు నేననుకోండి.''

సావిత్రి అనునయింపుకు ఆయన కళ్ళలో నీళ్ళు తిరిగాయి. ఒకడి రోగ బాధను మరొకడు తీసుకోలేడు. కాని, ధైర్యం యివ్వడంలో సానుభూతి అనునయింపులలో సగంబరువు దించుకోగలడు ఇవతలి మనిషి.



ఆయుర్వేద వైద్యుడు ఏదో తైల మిచ్చాడు. చేతికి కాలుకూ పట్టించి మర్దించమని. ఒకరు కాలూ, ఒకరు చెయ్యీ పుచ్చుకున్నారు సావిత్రీ సుధాకర్ అదంతా చూస్తూంటే రావుగారి ప్రాణాలు పైకి పోతున్నాయి. 'ఇలా ఒకరిచేతిలో చిక్కి ఎన్నాళ్ళు బ్రతకాలి. భగవాన్! గుండె ఆగిఆగి అప్పటికప్పుడు చావడం ఎంత పుణ్యం?' ఉదయంవరకు మృత్యువు రాసే లేనిమనిషి ఇప్పుడు క్షణ క్షణం ఆతురతతో మృత్యువును ఆహ్వానిస్తున్నాడు?

ఆ మధ్యాహ్నానికల్లా పెద్ద డాక్టర్ని తీసుకొని వచ్చాడు హరనాథ్.

డాక్టరు అంతా పరీక్షించి, పిచెంజికి మందు ఎక్కిస్తుంటే గాఢంగా నిట్టూర్చాడు ముసలాయన.

"భీష్ముడు అంపశయ్యమీద పడుకొని మృత్యువుకోసం నిరీక్షించినట్టు. మరణం నన్ను దయతలచి వచ్చేదాక ఈ సూదుల పరంపర మీద ఆధారపడాలి కాబోలు!

కళ్యాణి ఘొల్లుమంది.

"అలా నిరుత్సాహపడకండి రావుగారూ! మృత్యువును దూరంగా తరిమివేసి, ఆరోగ్యం ప్రసాదించడానికే ఈ సూదులు" అంటూ నవ్వాడు డాక్టరు.

వారం పదిరోజులు గడిచిపోయాయి. రావుగారిలో ఆశించినంత మెరుగుదనం కనిపించకపోయినా ఆ పరిస్థితికి అలవాటు పడుతున్నారు ఆయనా, ఇంట్లోవాళ్ళూ.

ఒకనాటి మధ్యాహ్నం భర్త మంచం దగ్గర కూర్చొన్న కళ్యాణి భవిష్యత్తుఏమిటన్న ఆలోచన వెళ్ళదీసింది.

"పెద్దవాడు ఇక్కడుండలేడు. ఈ పల్లెటూళ్ళో ఓ నాలుగు రోజులుంటే మహా భాగ్యం. అలాంటిది ఇక్కడే ఉండిపోయి ఆ జీతగాళ్ళతో వేగుతూ పొలంపనులవీ చూచుకోగల సామర్థ్యం లేదు. ఏమైనాఉంటే సుధే ఉండాలి ఇంటి దగ్గర. నలుగురిలోకి పోగలడు నాలుగు దిక్కులా చూచుకోగలడు. పైరు పచ్చ అంటే వాడికున్న అపేక్ష పెద్దవాడికి లేదు. పెద్దవాడేమైనా పట్నవాసంలో వైభవం వెలగబెట్టదలిచిందే"

ఆవిడ మాటలు భర్తతోపాటు ఇద్దరు కొడుకులూ విన్నారు.

♦ ♦ ♦

హరనాథ్ పొలాలవైపు వెళ్ళి వచ్చేటప్పటికి రాత్రిఅయింది. గుడ్డలు మార్చి, కాళ్లు చేతులు కడుక్కొని భోజనాల గదిలోకి వెడుతూంటే సావిత్రితో సుధాకర్ అంటున్న మాటలు వినిపించాయి

"అన్నయ్య ఇష్టపడి ఉంటానంటే సరే. కాదంటే ఇంటి దగ్గరుండిపోవడానికి నాకేం అభ్యంతరం లేదు"

హరనాథ్ రావడం చూచి పీటవేసి అన్నం వడ్డించింది సావిత్రి.

సుధాకర్ చెయ్యి కడుక్కుని వెళ్ళ బోతూ అన్నగారి మాటలు ఆగివిన్నాడు.

"నీ చదువు ఇక్కడితో ఆపి ఇంటి దగ్గరుండడం ఏం బాగు? నీ కిష్టమైనంత వరకూ చదువుకో. ఎం. ఏ. అయ్యాక రిసెర్చికి వెళ్ళాలని అంటూండేవాడివి కదా? రేపు ఉద్యోగానికి రిజైను పంపె య్యాలని నిశ్చయించుకొన్నాను. మంచి ఉద్యోగమే అనుకో. అయినా ఉద్యోగాల మీదే బ్రతుకు లీడ్వాల్సిన ఖర్మ మనకు లేదుకదా!"

ఎందుకో సావిత్రికేసి చూచాడు సుధాకర్. ముఖం తిప్పుకొందావిడ. బహూశః నవ్వు దాచుకోడాని కేమో!

గమనించక పోలేదు హరనాథ్! 'ఏమిటో ఉంది సంగతి. సావిత్రి తిరస్కారానికి అర్థం బోధపడుతూనే ఉంది' అనుకొన్నాడు కొంచెం ఈర్ష్యగా.

7

ఆ రోజు రాత్రి అందరి భోజనాలూ అయి పోయాయి. కానీ, ఇంకా హర

నాథ్ భోజనానికి రాలేదు. అందరిదీ అయిపోతే ఆఖరుదగాన్ని సావిత్రి భోజనం కాదు. వంట పాత్రలన్నీ ఒక ప్రక్కకు పెట్టి పొయ్యిలో బూడిద ఎత్తివేసి పేడ వేసి అలికి ముగ్గుకర్రకూడా వేసి చెయ్యి కడుక్కొంది. అప్పటికి కూడా హరనాథ్ క్రిందికి దిగే సూచనలు కనిపించలేదు.

ఈ మధ్య ఎంతో అవసరం పడితే గాని పైకి వెళ్ళడంలేదు సావిత్రి. ఇక తప్పనిసరై పైకి వెళ్ళింది. "భోజనానికి రారా?"

హరనాథ్ పక్కమీద పడుకున్నాడు. కళ్ళువిప్పుకొని చూస్తూకూడా మాట్లాడ లేదు.

"ఏం మాట్లాడరూ? భోజనం అక్కర్లేదా?"

"ఉహుం. ఆకలిగా లేదు"

"అయితే ఓ గ్లాసెడు పాలు తెస్తానుండండి. త్రాగి పడుకోండి"

సావిత్రి బలవంతం చేస్తే కొద్దిసేపు బెట్టుచేసి లేవాలనుకొన్నాడు. కర్మ! నిత్యంకంటే ఆకలి దహిస్తూంది బొజ్జలో "కాస్త ఆగు. ఒకమాట."

"పంచదార వేసి తేనా?"

"అదికాదు. ఇలా రా."

"చెప్పండి."

"నేనంటే అయిష్టంగా తిరుగుతున్నావెందుకు ఈ మధ్య?"

"అయితే. ఎప్పుడో ఇష్టంగా తిరిగానన్న మాటనా? మిమ్మల్ని ఒకటి ప్రార్థిస్తున్నాను, హరనాథ్ బాబూ! డబ్బున్నవాళ్ళ మాటకు బలం ఎక్కువ. సావిత్రి ఈ రాత్రి నన్ను పిలిచిందన్నా చప్పున నమ్మేస్తుంది ఈ లోకం. దయచేసి ఆలోచించుకొని మాట్లాడండి. ఈ పేదపిల్లమీద నీలాపనిందల భారం పడద్రోయకండి." ఆ మాటల్లో ప్రార్థనకంటే కటుదనమే ఎక్కువగా గుచ్చిందతడిని.


"ఎలా మాట్లాడినా మీ ఆడవాళ్ళకు చెల్లుతుంది, నే నన్నానా ఆ మాట?"

"అనకపోతే అంటారు. దాని దేం భాగ్యం?"

"ఛీ! ఎంతమాట? నువ్వలాంటిదానివి కాదు. నువ్వంటే నాకు గౌరవం లేదను కొంటున్నావా, సావిత్రీ?"

"గౌరవ ముంటే ఉండనీయండి నేనిలా కొంచెం దూరంగా తిరగడమే క్షేమం. ఏమో ఈ ఇంటికోడల్ని కావాలని ఏ క్షణంలో దురాశపుట్టి మీమీదికి వల విసురుతానో తెలియదు." అంటూ క్రిందికి దూసుకుపోయింది సావిత్రి.

పాలు తీసుకొని వస్తుందని చాలాసేపు ఎదురుచూచాడు హరనాథ్. కాని రాలేదు. అతడే క్రిందికి వచ్చాడు. కళ్యాణికి కొంచెం దూరంలో పడుకొంది సావిత్రి. చప్పుడు కాకుండా వంటింట్లోకి వెళ్ళి



అన్నంగిన్నె అవీ చూచాడు. ఇద్దరికి సరి పడే అన్నం అనుపానాలు అందులో ఉండి పోయాయి.'

బోధపడని సావిత్రి అంతర్యంగురించే ఆలోచిస్తూ తిరిగి పైకి వచ్చేశాడు హరనాధ్, కాని ఒకటి తెలిసింది. సావిత్రి స్వాభిమానం చాలా గొప్పదని. చిన్న మాటకైనా లోతుగా నొచ్చుకుంటుందని!

♦ ♦ ♦

"సావిత్రక్కా! ఓ సావిత్రక్కా!"

ఉమ పిలుపువిని దొడ్లోంచి వచ్చింది సావిత్రి. ఆ పిల్ల ఏదో ఆకులతో చుట్టిన చుట్టసావిత్రి చేతిలో పెట్టి. "అన్నయి చ్చాడు నీ కిమ్మని" అని చెప్పేసి పరిగెత్తి పోయింది.

పొట్లం విప్పితే జాజులూ. బొండు మల్లెలూ బయటపడ్డాయి. 'ఎవరు పెట్టు కోవాలని ఈ పూట!' ఉమకు పువ్వులు పెట్టడానికి రాదు! మొన్న మొన్నే ఆ పిల్ల పుట్టుజుట్టు ఇంటి దేవుడి దగ్గర ఇచ్చారు ఇంకా జడకు పెరగలేదు. ఉమతల్లి భర్తకు అస్వస్థగా ఉన్నప్పుడు ఆమె సిగలో పూలు ముడుచుకొంటుందా? ఇహ పెట్టుకోవలసింది తనా? 'ఛీ! అతడు పువ్వులు తెస్తే నేను పెట్టుకోవడ మేమిటి అసహ్యంగా?' సగం పువ్వులు తీసి పవి మనిషి రంగిచేతిలో పోసి, సగంపువ్వులు దేవుడిగదిలో దేవుడిమీద వెదజల్లింది.

రాత్రి భోజనం చేసి వెళ్ళబోతూ అటు ఇటు చూచి, మెల్లగా అడిగాడు హరనాధ్. "నేను తోటనుండి తెచ్చిన పూలు ఎవరూ పెట్టుకోనట్టుందే?"

''ఎవరు పెట్టుకొంటారు. అమ్మకు పూలమీద-శృంగారం మీద మనసు పోయే సమయం కాదు. ఉమకు ఇష్టంలేదు ''

''మరి, ను. . .వ్వు''

''నాకంతగా పువ్వుల మీద ఉండదు బుద్ధి.''

''ఉఁ. '' దీర్ఘంగా మూలిగాడు. వెళ్ళిపోతూ అన్నాడు: ''ఎలా మాట్లాడినా చెల్లుతుంది మీ ఆడవాళ్ళకు!''

''ఇదొక కొత్త పల్లవి నేర్చుకొన్నా రేమిటమ్మా?' నవ్వుకొంది సావిత్రి.

* * *

హరనాథ్‌కు రోజులు నిరుత్సాహంగా తయారయ్యాయి. సేద్యంలో తను అడుగు పెట్టిన దుర్ముహూర్తమో. మరేమిటో గాని ఆకాశంలో కళ్ళప్పగించి కూర్చో పెట్టాయి పోయింది. వర్షపు చుక్కలేదు వేసవి ఎంచక్కా మండిపోతున్నాయి ఎండలు సాయంత్రం అవుతూనే నల్లని మబ్బులు కమ్ముకు వస్తాయి. చుక్క క్రిందికి రాల్చకుండా ఎటో పారిపోతాయి. నిర్దయగా రోహిణీ కార్తెలో పడిన విత్తనం జానెడు ఎత్తుమొక్కలు పెరిగి వర్షబిందువుల కోసం అలమటిస్తున్నాయి.

సేద్యంలో అడుగు పెడుతూ చాలా కలలే కన్నాడు హరనాథ్. చదువుకొన్న వాడు వ్యవసాయం చేయిస్తే ఎలా ఆదర్శ ప్రాయంగా ఉంటుందో గ్రామసులకు చూపాలనుకొన్నాడు. దున్నడానికి వీలుగా ఉన్నది అంగుళం విడిచి పెట్టకుండా దున్నించాడు. రోహిణీ కార్తెలో విత్తనానికి బలమని విత్తనం వేయించాడు.... ఇప్పుడేమో నింగిలోకి చూస్తూ తపస్సు చేయవలసి వచ్చింది. అసలు ఏ ఆకర్షణ చేత ఇక్కడ ఆగిపోయాడో అదే చాలా నిరుత్సాహ జనకంగా తయారయింది. అది-సావిత్రి! బొత్తిగా అంటే ముట్ట నట్టుగా తిరుగుతూంది ఆమె. 'సుధను ప్రేమిస్తున్నదేమో!' అనుకొంటే బాధగా ఉంది. తను నీలకాంత కథ చెప్పవల సింది కాదేమో అనుకొన్నాడు.

ఒక ఉదయం వేళ సావిత్రి హాలులోకి వచ్చింది, రావుగారిని స్నానానికి తీసుకు పోడానికి. వాకిట్లోకి ఓ మహిళల గుంపు వచ్చింది చప్పట్లు కొడుతూ. ''గ్రక్కున రావయ్యో వానదేవో—ఓ వానదేవో ..'' అంటూ వరుణ దేవుణ్ణి మొరలిడుతూ. చేటలో బియ్యం తీసుకు వచ్చిన సావిత్రి బియ్యం వెయ్యకుండా ఆగిపోయింది ... ఓ చేటలో ఏవో ఆకారం పిండా కళ్ళు చెదరగొడుతూ ఎర్రగా ముదురు రంగులో మోదుగ పువ్వులు. మరొక పిల్ల చేతిలో కప్పను తలక్రిందులుగా చేసి కాళ్ళు కట్టిన కట్టు! 'ఛీ! ఏమిటది? కప్పను తల క్రిందుగా కట్టి వేళాడేసుకు వస్తే వర్షం వస్తుందా? ఇలాంటి పాపాలు నేల మీద ఎక్కువయ్యే వానదేవుడు బొట్టు రాల్చ కుండా పారిపోతున్నాడు.'' బియ్యం తీసు కుని వెనుదిరిగింది.

(సశేషము)

బహుశః యీ వారంలో ఆపరేషన్ జరుగుతుంది. నువ్వేం భయపడకు. ఆపరేషన్ అయిపోగానే నా బాధలన్నీ తగ్గిపోతాయి. ఒక్క నెల రోజులలో ఆరోగ్యంగా తిరుపతిలో అడుగు పెడతాను.

ఇక్కడి ఆస్పత్రి గురించి ఏం రాయను? రోజంతా సముద్రపు గాలి చల్లగా వీస్తుంది. ప్రశాంతమైన రాత్రి సమయంలో సముద్రపు ఘోష నక్షత్రాల నృత్యానికి సాగరం పాడే పాటలా వుంటుంది.

జీవితం. నా కడుపులో బాధ గుర్తుకే వచ్చేవి కావు.

ఎలా వున్నారు మీరంతా? రామచంద్ర విన్ను కలుసుకున్నాడా? నేను రైలెక్కుతూ వుంటే అతని కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. పిచ్చివాడు.

పెద్దన్నయ్య సెలవు పెట్టి వదినతో కలకత్తా నించి వచ్చారు.

నాన్నగారు యిక్కడ క్రొత్త యిల్లు కడుతున్నారు. తెలుసు కదా? ఇంటి పనులకి నా జబ్బు అడ్డం. పాపం అటు

సుఖప్రదమైన వర్తమానం, బంగారంలాటి భవిష్యత్తును జీవితం మోసంచేస్తే చిరునవ్వుతో ఓడిపోగలిగేశక్తి ఎందరికుంటుంది? వారు చనిపోరు, ప్రకృతిలో కలిసిపోతారు.

కాని నాకు తిరుపతి ఆస్పత్రే బాగుంది. రోజూ నా కోసం మీరందరూ వచ్చేవారు. ఎంత మంది స్టూడెంట్స్ వచ్చే వారు! "మిస్, మీకు తొందరగా బాగై పోవాలని మేం ఏడుకొండల వాడిని ప్రార్థిస్తాం!" అంటూ వాళ్ళు చెప్తున్నప్పుడు నా మనసంతా ప్రేమతో కృతజ్ఞతతో నిండి పోయేది. మీ అందరికి నేనంటే అంత అభిమానం ఎందుకు?

రోజూ సాయంత్రం కోసం మీ రాక కోసం ఎదురుచూస్తూ వుంటే. ఆస్పత్రి యిల్లు యిటు ఆస్పత్రి. ఒక పదిహేను రోజులలో యిల్లు పూర్తవుతుంది గృహప్రవేశం నాటికి నేనూ ఆరోగ్యంగా వుంటాను. అందరం సరదాగా క్రొత్త యింట్లో ప్రవేశించాలి.

ఆపరేషన్ అవగానే మళ్ళీ రాస్తాను నువ్వు మాత్రం వారానికి రెండు ఉత్తరాలైనా రాయాలి. తక్కిన మన స్నేహబృందాన్ని అడిగానని చెప్పు.

రోజూ మీరు డాబా ఎక్కి సూర్యాస్తమయం చూస్తున్నారా? సాయంత్రం ఆరు

గంటల రైలు అలా దూర దూరంగా చీకటిలోకి వెళ్ళిపోతూ వుంటే నేను జ్ఞాపకం వస్తానా? నాకా రైలు శబ్దంలో సంగీతం యిప్పటికీ వినిపిస్తోంది.

ప్రేమతో,

చిత్ర.''

2

విశాఖ

25-9-68

''నిర్మలకి,

నీ వుత్తరాలు అందాయి. పదిహేను రోజుల క్రిందట 'లాప్రాటమీ' జరిగింది. అంటే జబ్బు ఏమిటో తెలుసుకోవడానికి కడుపు ఓపెన్ చేసి చూశారు. ఆపరేషన్‌కి పద్దెటు కుట్లు పడ్డాయి. ఓవరీలో ట్యూమర్ వుందిట. చాలా మట్టుకు ఆ కాయని తీసేసారు. కాని యింకా కొంచెం వుండి పోయింది. పూర్తిగా తీసేయడానికి యీ ఆస్పత్రిలో సాధ్యం కాదుట. హైద్రాబాద్ తీసుకెళ్ళమన్నారు.

అన్నయ్యా, వదినా, నేమా ఎల్లుండి బయలుదేరి హైదరాబాద్ వెళుతున్నాం. అక్కడ ట్రీట్‌మెంట్ తీసుకుంటే బాగై పోతుందిట. జబ్బు గురించి నాకు బాగా వివరాలు తెలియవు. అన్నయ్య నాకు సమంగా ఏదీ చెప్పటం లేదు. ఏదో క్రొత్త రోగం అంటాడు. మందులు పెరిగినకొద్దీ క్రొత్త క్రొత్త రోగాలు వస్తున్నాయి కదూ?

నువ్వు తిరుపతి విశేషాలు రాయి కొండమీద వర్షం చూస్తుంటే నేనే జ్ఞాపకం వచ్చానా? వర్షం తగ్గాక, తెల్లటి మేఘాలు కొండ మీద నడిచి షికారు వెళ్ళాయా? కొండ మీదికి పరిగెట్టి ఆ తెల్ల మేఘాలు పటుకోవాలనిపిస్తుంది కదూ?

రామచంద్ర వుత్తరం రాశాను—ఈ వూరు వచ్చి నన్ను చూస్తానని. హైదరాబాద్ వెళుతున్నానని, ఇక్కడికి రావద్దనీ రాశాను.

హైదరాబాద్ నుంచి ఎడ్రస్ యిస్తూ మళ్ళీ వుత్తరం రాస్తాను నువ్వేం గాభరా పడకు. క్రొత్త సంవత్సరానికి మళ్ళీ తిరుపతిలో నీ సమక్షంలో వుంటాను.

ప్రేమతో,

చిత్ర.''

3


హైదరాబాద్

15-10-68

ప్రియ నిమ్మికి,

మేం హైదరాబాద్ వచ్చాం ఇక్కడ ఆస్పత్రిలో కాన్సర్ వార్డులో చేరాను. అన్నయ్యా వాళ్ళు నాకు కాన్సర్ అని చెప్పనే లేదు. భయపడిపోతాననుకున్నారు. ''ఏంరా అన్నయ్యా, నాకు కాన్సర్ అని చెప్పలేదేం?'' అంటే—

''నీ ముఖం, నీకు కాన్సర్ ఏమిటి?



నర్సింగ్ కోర్సింకా, పూర్తికాలేదా నర్స్!"
——— కార్టూనిస్ట్ సరస్వా —

ఏదో అనుమానం తీర్చుకోడానికి యిక్కడికి వచ్చాం. నువ్వేం మనసులో పెట్టుకోకు. అనుమానం తీర్చేసుకుని వెళ్ళిపోదాం!" అంటాడు.

అన్నయ్యని చూస్తే జాలి వేసింది.

ఇక్కడికి వచ్చాక యూరిన్ పాస్ అవక కష్టం కలిగేది. పొత్తికడుపులో ఆపరేషన్ చేసి, యూరిన్ పాస్ చెయ్యడానికి యూరినరీ బ్లాడర్ లోకి ట్యూబ్ పెట్టారు. దీన్ని "సూప్రా ప్యూబిక్ సిస్టాస్టమీ" అంటారుట. మనకి యివన్నీ క్రొత్త పేర్లు కదూ! ట్యూబ్ కోసం పొత్తికడుపులో రంధ్రం చెయ్యవలసి వచ్చింది. ట్యూబ్ క్లిప్‌తో సహా పైకి వేలాడుతూ వుంటుంది. చీరా అదీ కట్టుకో వచ్చును. కాని ట్యూబ్ కొంచం చికాకుగానే వుంది.

ఇక్కడి డాక్టర్లూ, నర్సులూ ఎంతో మంచివాళ్ళు. నాకు పెళ్ళి జరిగినా పిల్లలు పుట్టే అవకాశం లేదుట. పోనీలే, నా టెక్నికల్ వుద్యోగం వుందిగా! అందమైన అమ్మాయిల ముఖాలు చూసేస్తూ గడిపేయ వచ్చును. జీవితంలో అనుభవించడానికి ఎన్ని లేవు? నిమ్మి! నాకు

యిప్పుడుచనిపో వాలని లేదు. ఈ అంద మైన లోకాన్ని, సూర్యోదయం, వర్షం పువ్వులూ, వెన్నెల ఆకాశంలో మెరిసే నక్షత్రాలూ - యివన్నీ వదిలి ఎలా వెళ గలను? నాకెన్నో ప్లాన్స్ వున్నాయి పెళ్ళి చేసుకుని యింకొకడి జీవితాన్ని దుఃఖమయం చెయ్యను. పెళ్ళి కాక పోతేనేం? ఒక బాబునీ, పాపనీ పెంచు కుంటాను.

రామచంద్రకీ యీ రోజే రాస్తున్నాను. నా వుత్తరం చదివి తను చాలా బాధ పడ తాడు.

నువ్వు వుత్తరాలు రాస్తూ వుండు. రోజూ ఉత్తరాల కోసం ఎదురు చూస్తూ వుంటాను. ట్రీట్‌మెంట్ మొదలు పెట్ట గానే మళ్ళీ రాస్తాను. నువ్వేం బాధ పడకు. నేను ఆరోగ్యంగా అయి పోతాను.

చిత్ర.

4

హైదరాబాద్
25-10-68

నిమ్మీకి,

నీ ఉత్తరాలు అందాయి. నువ్వు ఎంతో ఆతృతగా నా ఉత్తరంకోసం ఎదురు చూస్తూఉంటావని తెలుసును. నా కోసం దేముడికి మొక్కుకున్నావా? నాకు బాగై పోతే నడచి కొండ ఎక్కుతావా? నేనూ నీతో వస్తాను. దారి పొడుగునా పాటలు పాడుకుంటూ. సుప్రభాతం చదువుతూ సరదాగా వెళ్ళవచ్చును. తెల తెలవారుతూ వుంటే కొండమీద చెట్లలో పక్షుల కిల కిలలు ఎంత బాగుంటుంది! లోయలోకి చూస్తూ కొంతసేపు విశ్రాంతి తీసు కుందాం. భగవంతుడు యీ లోకాన్ని ఎందు కింత అందంగా సృష్టించాడు!

ఈ మధ్యే మూడు రోజుల క్రిందట నించి నాకు ట్రీట్‌మెంట్ ప్రారంభిం చారు—రేడియో థెరపీ మొదలుపెట్టిన రోజు కొద్దిగా మత్తుమందు యిచ్చారు. రేడియమ్ బాక్సుని యూట్రెస్‌లో పెట్టారు. ఇవాళ మళ్ళీ అవి రిమూవ్ చేసేశారు. లోపలికి పెట్టినపుడూ, తీసివేసి నపుడూ మత్తు యివ్వడంవల్ల. నిజంగా నాకు ఏం చేశారో తెలియనేలేదు. బాధ కూడా అనిపించలేదు. ఈ రేడియంవల్ల లోపల మిగిలిపోయిన కాన్సర్ మాడి పోతుందట.

నేను యిప్పుడు లేచికూర్చుని ఉత్త రాలు రాయలేనిస్థితిలో వున్నాను. నేను చెపుతూవుంటే, మా వదిన రాస్తోంది.

ఈ ఆస్పత్రి బాగుంటుంది. ఎప్పుడు పడితే అప్పుడు కాఫీ త్రాగవచ్చును. మనకి యిష్టమైన వస్తువులు అన్నీ తిన వచ్చు. అన్నయ్య అస్తమానూ నా కిష్ట మని కాడ్‌బరీ చాక్‌లెట్లు తెచ్చియిస్తూ వుంటాడు.

రేడియమ్ యిచ్చిన ముందురోజు తమాషా జరిగింది. సాయంత్రం కిటికీ లోంచి ఆకాశంవైపు చూస్తూ పడుకున్నాను. పావురాలు గుంపులు గుంపులుగా ఎగురుతూ ఆకాశంలో పల్టీలుకొడుతున్నాయి. కిటికీలో హఠాత్తుగా రామచంద్రముఖం కనిపించింది. నేను కల అనుకున్నాను! ఆకాశంమీదనించి ఎలా వూడిపడ్డాడు! కాని కలకాదు. నిజంగానే రామచంద్ర రెండు నిమిషాల తర్వాత నా మంచందగ్గర ప్రత్యక్ష మయ్యాడు. చేతిలో ఎఱ్ఱని గులాబీలు. ఎంత సంతోష మైందో! విన్ననే అతనుతిరుపతివెళ్ళాడు. నిన్ను కలుసుకుంటా నన్నాడు. తక్కిన విషయాలు మళ్లీ రాస్తా.

చిత్ర

5

విశాఖ
25-12-68

చిమ్మికి,

నువ్విక్కడికి రాసిన ఉత్తరాలు అందాయి. థాంక్స్. అయితే నడిచి కొండకి వెళ్ళి వచ్చావా? ఎవ్వో వెర్రి దానివి! నీలాంటి స్నేహితురాలు దొరకడం నా అదృష్టం.

హైదరాబాద్ నుంచి యీ వూరు వచ్చి పదిహేను రోజులైంది? నాజబ్బు యింకా పూర్తిగా నయమైపోలేదు. రోజూ ఇంజెక్షన్స్ తీసుకుంటున్నాను. చాలా ఖరీదైనవి. ఇవి కాన్సర్‌ని పూర్తిగా మాన్పలేకపోయినా. కంట్రోలు చేస్తాయిట. పోనీలే. యిలా ఒక పది సంవత్సరాలు యీ మందులతో కంట్రోలు చేసాను. ఇంతట్లో ఎవరేనా కాన్సర్‌కి మందు కనిపెట్టరంటావా? తప్పక పది సంవత్సరాలలో కాన్సర్‌కి మందు వస్తుంది. నా జబ్బు నయమవుతుంది.

మా ఇంటి గృహప్రవేశం అయింది. పూజ జరిగింది. పనివాళ్ళందరికీ భోజనాలు

పెట్టారు. చాలా సింపుల్‌గా జరిగి పోయింది. నేను బంతిపూలు దండలు గ్రుచ్చియిస్తే. వదిన గుమ్మాలకి కట్టింది' పచ్చటి మామిడితోరణాలు క్రింద రంగు రంగుల ముద్దబంతి పూలూ—గుమ్మాలు ఎంతో అందంగా వున్నాయి.

ప్రస్తుతం నేనూ. నాన్నగారూ ఇంటి ముందు తోట పెంచటానికి ప్రయత్ని స్తున్నాం.

నువ్వు మా ఇల్లుచూడటానికి రావూ? వేసంగి సెలవులు యివ్వగానే రా. నువ్వు వచ్చేసరికి ఎంత మంచి తోట పెంచుతానో చూడు! ముందంతా పూల మొక్కలూ. వెనక పెరట్లో కూరగాయలూ.

ఇంకేం రాయను? నా ఆరోగ్యం గురించి నువ్వేం బెంగపెట్టుకోకు. నేను బాగానే ఉన్నాను.

నా స్టూడెంట్ నా గురించి అస్త మానూ అడుగుతూ వుంటారా? నేను బాగున్నానని. వాళ్ళని ఎప్పుడూ తలుచు కుంటూ వుంటాననీ చెప్పు. బాగా చదివి. పరీక్షలలో మంచిమార్కులు తెచ్చుకోమని చెప్పు.

రామచంద్ర చాలా దిగులుగా కని పిస్తున్నాడా! నాకు ముల్లు గుచ్చుకున్నా అతను విలవిల లాడుతాడు. నువ్వు ధైర్యం చెప్పు. ఇప్పుడు నా కేమైందని అతను దిగులుపడటానికి? వుంటా.

ప్రేమతో

చిత్ర

6

విశాఖ

6-3-69

నిర్మల గారికి,

నా పేరు సావిత్రి. చిత్ర నాకు అక్క బదుచు.

రెండు రోజులనుంచి ఆలోచించి మీ కీ ఉత్తరం రాస్తున్నాను. మీరు బాధ పడ తారు. కాని చిత్ర ప్రాణ స్నేహితురా లైన మీకు యీ విషయం రాయడం భావ్యమనిపించింది నాకు.

ఇంపోజుబుల్

● ఉపాధ్యాయునితో విద్యార్థి :

"సినిమా డైరెక్టర్లు. నిర్మాతలు. నటీనటుల పేర్ల వివరాలడిగితే చెప్పగలను గానీ; రాష్ట్రపతి. ప్రధాన మంత్రి. మినిస్టర్ల పేర్లు చెప్పమంటే చెప్పలేను సార్...."

—వెలంపల్లి రవీంద్రనాథ్. అన్నమేడు.



చిత్ర ఇక లేదు. కాని చనిపోయిందని ఎలా రాయను? పువ్వులలో వర్షంలో తెల్ల మేఘాలలో నీలి ఆకాశంలో, వెన్నెల వెలుగులో చిత్ర కలిసిపోయింది. ప్రకృతిలో అందమైనది ఏది చూసినా చిత్ర కనిపిస్తుంది.

హైదరాబాద్ లోనే మేము చిత్ర జీవిస్తుందన్న ఆశ వదిలేసుకున్నాం. "ఈమె రెండు నెలలకంటే ఎక్కువ బ్రతకదు" అని డాక్టర్లు చెప్పినపుడు, నేనూ, వాళ్ళన్నయ్యా ఎంతో ఏడ్చాం. చిత్రని చూసినప్పుడల్లా నాకు గుండె పగిలేలా దుఃఖం వచ్చేది. పెద్దవారు మా అత్తగారి, మామగారి పరిస్థితి మరీ అన్యాయం. కాని మా కెవ్వరికీ చిత్రముందు కన్నీళ్ళు పెట్టుకునే సాహసం లేదు. నిర్మలంగా నవ్వుతూ జీవితంమీద కొండంత ఆశతో వుండే తనదగ్గిర ఏడ్చి, మా దుఃఖభారం తగ్గించుకుని తన మనసు ఎలా కష్టపెట్టగలం!

చివరి నెలంతా చిత్ర మంచంమీద నించి దిగలేదు. మనిషి పూర్తిగా పుల్లలా అయిపోయింది. ఎంత సన్నగా అయిపోయిందో మీరు ఊహించుకోలేరు. ఇరవై నాలుగేళ్ళ అందమైన చిత్ర అలా

అస్థిపంజరంలా అయిపోతూవుంటే చూసే వాళ్ళకు గుండెకోతగా వుండేది. చివరికి తనకు దగ్గూ, జ్వరం. వెన్నులో విప రీతమైన నొప్పి వచ్చేవి. కాని మాతో చెపితే మాకు కష్టంకలుగుతుందని ఎంతో ఓర్చుకునేది.

ఆ రోజు మార్చి ఒకటి. ఉదయమే రామచంద్ర వచ్చాడు. ఆయన తెచ్చిన గులాబిపూలు అందుకుని ఆప్యాయంగా వాసనచూసి నాకు యిచ్చింది. తన గది నిండా గులాబీలు అలంకరించాను. రోజంతా చిత్రగదిలోనే కూర్చున్నాము. తన కిష్టమైన పాటలన్నీ పాడాను నేను. రామచంద్ర తన కిష్టమైన కవుల రచ నలు చదివి వినిపించాడు. మామగారు భాగవతంలో పోతన పద్యాలు చదివారు. ఎప్పుడూ నోరువిప్పని మా అత్తగారు కూడా కూతురుకోసమని అధ్యాత్మ రామా యణ కీర్తనలు జ్ఞాపకంచేసుకుని పాడారు. చిత్రకి నిద్ర వస్తూంటే చివరకు రామ చంద్ర లేచాడు. అతనిచేతిని తనచేతిలోకి తీసుకుని, నవ్వి, చిత్ర కళ్ళుమూసుకుంది. తర్వాత నిద్రపోయింది. మెల్లిగా మేము బయటికి వచ్చాం.

కాని ఆ నిద్ర దీర్ఘనిద్ర అనీ, యింక లేవదనీ, నవ్వదనీ అప్పుడు మాకు అని పించనే లేదు.

చిత్రకి జీవితంలో అన్నీ లభించాయి. జీవితంమీద ఎంతో ఆశ. కాని తన మర ణాన్ని ఎంత ధైర్యంతో చిరునవ్వుతో ఎదుర్కోగలిగింది! చిన్నచిన్న ఎదురు దెబ్బలు తగిలితే అనుకున్నవి జరక్క పోతే కోరుకున్న స్వల్పకోరికలు తీరక పోతే మనం వ్యథతో కుమిలిపోతాం. చిత్రకి పూర్తి జీవితమే జారిపోయింది. సుఖప్రదమైన వర్తమానం. బంగారం లాంటి భవిష్యత్తు. జీవితం మోసం చేసింది. కాని. చిరునవ్వుతో ఓడిపోగలిగే ధైర్యం ఎంత గొప్పది! చివరిరోజులలో చిత్రకి తెలుసు తను చనిపోతుందని. కాని ఒక్కనాడూ నిరాశతో ఏడవలేదు నిర్వికారంగా, నిర్విచారంగా హృదయం నిండా శాంతితో తనువు చాలించడం ఎంత తపస్సు చేస్తే లభించేవరం! ఆ మనస్థయిర్యం తను ఎక్కడినించి సంపా దించింది?

చిత్ర చనిపోయింది. మా అందరికి బాధే. కాని తను మరణించిన తీరు మా అందరి హృదయాలలో అనుకోకుండానే శాంతిని నింపింది. అందుకే చిత్ర చనిపో లేదు. ప్రకృతిలో కలిసిపోయింది.

సావిత్రి

★

మనుమరాలు

(కేంద్రప్రభుత్వం అవార్డు పొందిన నాటకం)

(గత సంచిక తరువాయి)

రాజా: ఊఁ చెప్పవూ? సరే, నేనే వెదుకుతానులే నువ్వు మొకమాట పడుతున్నట్టున్నావు (లోపలికి నడుస్తూ) ఎక్కడున్నావే పిల్లా ఎక్కడున్నావే! (పాడాడు.)

మధు: రాజా! (వారించబోయాడు.)

(రాజారావు, మధుని నెట్టి లోపలి కెళ్ళాడు. శారద చాటుగా వచ్చి, మధుని కాపాడమన్నట్టు సైగతో ప్రార్థించింది. మధుకి ఏం చేయాలో తోచక లోపలికి చూసి శారదతో,)

మధు: వెళ్ళిపోండి. యిక్కడ నుండి పారిపోండి.

శార: ఏమండీ! అంతా చీకటిగా వుందండీ. ఈ చుట్టుప్రక్కల మరో యిల్లు కూడా లేదు. చాల భయంగా వుందండీ. నన్నెక్కడైనా దాచేయండి.

మధు: ఇక్కడ మిమ్మల్ని దాచటానికి రహస్య స్థలాలూ, సొరంగ మార్గాలు లేవు. నిజంగా తప్పించుకోవాలని వుంటే వెంటనే యిక్కడ నుంచి పారిపోండి ఊఁ.

శార: సరేనండి. వస్తానండీ. (కన్నీళ్ళతో బయటికి పోబోతున్నది.)

రాజా: (లోపలినుండి వస్తూ) ఆగు!

శార: (ఆగిపోయింది భయంగా)

రాజా: (మెల్లగా తూలుతూ ఆమె దగ్గరి కెళ్తూ)జారిపోయిందన్న కుందేలు వంటింట్లో దూరిందన్న మాట! భలే. యింక ఇప్పుడెక్కడికీ తప్పించుకోలేవు గాని నా బ్యూటిఫుల్ బుల్‌బుల్! పారిపోవాలని ప్రయాస పడకే రావే, నా గుండెల్లో గూడుకట్టుకోవే. నా హృదయాకాశంలో స్వేచ్ఛగా,హాయిగా విహరించే.

శార: (భయంగా మధు చాటుకు పోతూవుంది)

రాజా: ఓ నా రామచిలకా! జారిపోకే నామనస్సు కోయబోకే రా! నాతో కాస్సేపు లవ్వాడే నా గువ్వా! దా,దా! (బుజ్జగిస్తూ పిలిచి, కోపంగా) ఊఁ మంచిగా పిలుస్తుంటే రావేమే దెయ్యమా! నీలాంటి రంగేళీ రవ్వల్ని వివాహమే

చేసుకోవాలి, (ఆమెని వెంటతరిమి పట్టుకున్నాడు.) [యిప్పుడెక్కడికి కెళ్తావు! రా, స్వర్గలోకానికి దారి చూపిస్తాను. విలన్ లాగ వీడిక్కడ అడ్డమున్నాడు. రా, దూరంగా వెళ్ళిపోయి ఆ చీకటిలో కలిసి పోదాం.

[రాజారావు, శారదని బలంగా పట్టుకుని లాగుతున్నాడు. శారద, గింజుకుంటూవుంది. మధుకు ఏం చేయాడానికీ తోచక ఆగిపోయాడు. శారద, బలంగా రాజారావుని త్రోసేసి, మధు దగ్గరికొచ్చి)

శార: ఏమండీ! నన్ను రక్షించండి. నిస్సహాయురాల్ని, ఆడదాన్ని. అన్నలాంటివారు. మీ కళ్ళెదుటే మీ చెల్లెన్ని యిలా ఎవరైనా బలవంతం చేస్తూవుంటే ఊరుకోగలరా? ఏమండీ! నన్ను కాపాడండీ!

(శారద; "అన్నయ్య లాంటివారు" అనే సరికి, మధులో మార్పు కలిగింది. యింతలో రాజారావు వచ్చి, శారదను పట్టుకోబోయాడు. శారద, 'అన్నయ్యా'! అంటూ మధు కాళ్ళపై పడింది. మధు రాజారావు చేతిని పట్టుకుని ఆపి, రెండో చేతితో శారదను లేవదీస్తూ.)

మధు: లేమ్మా! నేనుండగ నీకే హానీ జరగదు. భయంలేదు లేమ్మా!

శార: (లేచి సంతోషంగా అతని దగ్గరికి జరిగి) అన్నయ్యా!

రాజా: (పెద్దగా నవ్వి) అన్న చెల్లి! ఓహో! ఆహా! తోడబుట్టిన చెల్లెలి లాగ అన్నచాటు కెళ్ళావా పిల్లా! ఆదేం లాభంలేదు. ఆ అన్నకి ఆడదంటే పడదు వాడితో ఎందుకు! రా, నేనే నీకు ఈడు జోడు. (ఆమె పైకి వెళ్ళబోయాడు)

శార: అన్నయ్యా! (మధు చాటు కెళ్ళింది.)

మధు. ఒరేయ్, రాజా! ఆగరా, ఆగు

రాజా: నో నో స్టాపింగ్ ఎక్స్ప్రెస్ కాదు మెయిల్ నోనో రాకెట్ లాగ వెళ్ళిపోతాం మేమిద్దరం నువ్వు చూస్తూ వుండు!

మధు: ఒరేయ్! నా మాట వినరా!

రాజా: వినను, ఒరేయ్! నా కలర్ ని నువ్వు కాజేయాలని పావేస్తున్నావు కదూ? అది నేను ఒప్పుకోను. ఒప్పుకోనంటే ఒప్పుకోను.

మధు: రాజా! చదువుకున్నవాడివి' సంస్కారం గలవాడివి, పెళ్ళిచేసుకున్నవాడివి, నువ్వుకూడా...

రాజా: ఎవడ్రా వీడు? పెళ్ళిచేసుకుంటే ఏంరా? పెళ్ళాం అడ్డొస్తుందా? పెళ్ళి చేసుకున్న వాళ్ళంతా ఒక్క పెళ్ళాంతోనే కాపురం చేస్తున్నార్రా? పిచ్చోడ!

మధు: రాజా! అభం శుభం తెలియని అమాయకురాలురా!

రాజా: ఆడది కదరా, అలాగే అనిపిస్తుంది.

మధు: అనిపించడం కాదురా. చూడు

రచన: విజయబాబు

నిన్ను చూసి బెదరి ఎలా వల్లడిల్లి పోతున్నదో!

రాజా: కొత్తలో అలాగే వుంటుంది లేవోయ్! అలవాటైతే భయం తీరిమనల్నే బెదరగొడ్తుంది. ఆడది అంతేరా బ్రదర్! నీకు తెలీదు. ఆడదాని సంగతి!

మధు: రాజా! నీ పరిస్థితి యిప్పుడేం బాగలేదు...

రాజా: ఏం? నాకేంరా! ఎక్కడైనా తాగొచ్చానేంటిరా యిలా మాట్లాడుతున్నావివాళ!

మధు: ఒరేయ్! నామాట విని పోయి రెస్టుతీసుకో; ఆమె ఎక్కడకీ పోదు. యిక్కడే వుంటుంది. రేప్రొద్దున్నే అన్ని విషయాలూ మాట్లాడుదాం.

రాజా: రేపా?! రేపంటూ ఒకటుంటుందో లేదో ఎవడికి తెలుసురా! నువ్వు గ్యారంటీ యివ్వగలవా? నో, యిప్పుడే, ఈ క్షణమే కావాలి. అదినాది కావాలి.

మధు: రాజా! ఏమిటిరా ఎప్పుడూ లేనిది ఈవాళ యింత మొండిగా ప్రవర్తిస్తున్నావు! నిస్సహాయురాలైన ఒక ఆడపిల్లని అన్యాయం చేసి ఆమె పవిత్ర జీవితాన్ని నాశనం చేయడం మంచిది కాదురా. క్షణికోద్రేకానికి లొంగిపోయి మనసుజారి, ఘోరమైన పాపాన్ని చేయొద్దు.

రాజా: (నవ్వుతూ) ఒరేయ్ మధూ! నీతులు చెప్పి నన్ను పంపించేసి నాచిలకని నువ్వు కొట్టేయాలని చూస్తున్నావు కదూ? నీ ప్లాను నాకు తెలుసులే!

మధు: రాజా! నా సంగతి పూర్తిగా తెలిసిన నువ్వు అనాల్సిన మాటలురా యివి? సరే, అంటే అన్నావులే వెళ్ళు, రేపు మాట్లాడుదాం.

రాజా: నో రేపు. టుడే. ఐ వాంట్ హెర్ నవ్ యిట్ సెల్ఫ్. యిప్పుడే కావాలి. (చిన్నపిల్లాడిలా) లెట్ మి ఎంజాయ్ విత్ హెర్!

మధు: (సీరియస్‌గా) నో ఐ ఓంట్ ఎలౌవ్. నేనది జరగనివ్వను.

రాజా: (మధుని నెట్టి) పోరా. మధ్య నువ్వు జరగనిచ్చేదేంటిరా! నిన్నెవరు లెఖ్ఖ చేస్తారు. ఏయ్ పిల్లా! (శారదని పట్టుకోబోయాడు.)

మధు: (అడ్డు నిలిచి) రాజూ! స్నేహితుడివి గనుక యింతగా చెప్తున్నాను. ఆమె కన్యాయం చేయకు 'అన్నయ్యా!' అని కాళ్ళపై పడింది. నేను మాటిచ్చి చేరదీశాను. నా చెల్లెలు నీకు మాత్రం

చెల్లెలుకాదూ? నా చెల్లెలికి అన్యాయం జరుగుతుంటే ఆదుకో వాల్సిన వాడివి, నువ్వే ఈనీచానికి పాల్పడటంమంచిదా?

రాజా: ఎవడ్రా వీడు త్రేతాయుగం కబుర్లు చెప్తాడు. ముక్కూ మొహం తెలి యని ఎవర్తో వచ్చి "అన్నయ్యా!" అని పిలిచిందంట. వీడు అన్నయ్య అయి పోయాడంట! వీడితో పాటు నేను కూడా దీన్ని చెల్లాయ్ అని చేరదీయా లంట! అన్నయ్యా అనిపిలిచే వాళ్ళంతా చెల్లెళ్ళయి పోతే-(నవ్వి) ఒకే మొద్దూ! నువ్వెన్ని నీతులు చెప్పినా దాన్నలా పిలవడానకి నామనస్సు ఒప్పడం లేదురా కావలిస్తే నిన్నే 'బావా!' అనిపిలుస్తాను నాకేం కష్టం వద్దులే. పిల్లని స్తేచాలు సరేనా?

మధు: రాజా!

రాజా: ఏం, తగనా? నా కంటే మంచి సంబంధం తెస్తా వేంటిరా మీచెల్లెలికి! నా కంటే డబ్బున్న వాడు చదువుకున్న వాడు, నాకంటే... ఆఁ ఎవడు దొరుకుతాడురా! ఒరేయ్! ముసలమ్మ మాటలు మాని నా పిల్లని నాకిచ్చేయి. ఎహే, నువ్విచ్చేదేం ఏంటి ఆ పిల్లని నేను తీసుకొచ్చాను, అందుకే అది నా స్వంతం, దాన్ని నేనే మైనా చేసుకుంటాను. ఎలాగైనా వాడు కుంటాను. అది నా యిష్టం, ప్లెజర్. (ఆమెని పట్టుకోబోయాడు.)

మధు: (ఆపి) ఒరేయ్ రాజూ! నా మాట వినరా!

రాజా: వినా|నా వినకంటే వినను యిప్పుడు నువ్వేం చెప్పొద్దు.

మధు: వినవా! యిన్నాళ్ళ మన స్నేహాన్ని ఒక అమ్మాయికోసం, క్షణిక సుఖం కోసం వదులు కుంటావా?

రాజా: ఓ యస్. నిరభ్యంతరంగా, ఈ సుందరికోసం నిన్నే కాదు, ఏమైనా వదులు కుంటాను. నాకొ్కవలసిందల్లా ఈరసగుల్లా!

మధు: సరే, నువ్వు మన స్నేహాన్ని వదులుకోడానికి సిద్ధపడినా, నేనీ మెని విడిచి పెట్టడానికి సిద్ధంగా లేను. నువ్వు వెళ్ళొచ్చు.

రాజా: ఓస్!ఓస్! ఊరికే వట్టి చేతు లతో వెళ్తానను కుంటున్నావా! ఈ చిల కని నా చేతి చిటికెన వ్రేలిమీద ఎక్కిం చుకుని జహాంగీరు చక్రవర్తి లాగ వెళ్ళి పోతాను.

మధు: ఈ అక్కరు పాడుపా వెళ్ళ నిస్తేగా!


రాజా: మధ్య నువ్వేమిటిరా వెళ్ళ నిచ్చేది! బ్రోకరువా, డాఫరువా? నేను దాన్ని తీసుకొచ్చాను. నేనే తీసు కెళ్తాను. (ముందుకు నడిచి శారదని పట్టుకోబోయాడు)

శార: అన్నయ్యా! (మధు చాటుకు వెళ్ళింది)

మధు: రాజా! (రాజారావు ని వెనక్కి నెట్టాడు.)

రాజా: (తూలి క్రింద పడ్డాడు.)

(సశేషం) జ్యోతి



సూపర్ సర్ఫ్‌తో
ఒక్కసారి ఉతికితే ఏ ఇతర
ఉతికే పౌడర్‌కన్నా
ఎక్కువ తెల్లదనం ఇస్తుంది.

సూపర్ సర్ఫ్ అన్నిటికంటే
అతి తెల్లగా ఉతుకుతుంది

(మరే ఇతర తెలుపు చేసే పౌడర్‌నూ చేర్చక్కర్లేదు.)

హిందుస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి

లింటాస్.SU. 116-77 TE

ఎవరో పాపం, ఒంటరిగా కనిపించిందని మాయమాటలు చెప్పి మోసం చేయాలని చూశాడు. ఆమె శీలాన్ని దోచుకోవాలని ప్రయత్నించాడు. నువ్వే చెప్పరా. అది మంచి పనా? నేను చేసింది తప్పంటావా?

మనో: తప్పేంలేదు, నువ్వేం బాధపడొద్దుగాని, యింతకీ ఈమె వాడికెక్కడ కనిపించిందంట?

మధు: ఈ అమ్మాయిది విశాఖపట్నం. ట్రెయిన్‌లో వస్తూంటే మనవాడు కనిపించి, ఉద్యోగం యిప్పిస్తానని నమ్మించి యింటికితీసుకొచ్చి బలాత్కరించబోతే తప్పించుకుని యిక్కడికొచ్చింది.

మనో: ఓహో! అర్థమైంది. యిక చెప్పొద్దు, నువ్వేం బాధపెడొద్దు, నువ్వు చేసింది. నూటికి నూరు పాళ్ళు మంచిపని అలాంటి వాళ్ళని అలాసత్కరించడమే చాల ఉత్తమమైన పని. (శారదతో) ఆఁ చూడండీ! మీ పేరేమిటన్నారు?

శార: శారదండీ.

మనో: శారద! మంచి పేరే. ఆఁ మీది విశాఖపట్నమా?

శార: అవునండీ.

మనో: చదువుకున్నారా?

శార: పి. యు. సి. వరకూ చదువుకున్నానండ


మనో: ఉద్యోగం కోసం ఈ ఊరొచ్చారా?

శార: నేను బయలుదేరింది. మద్రాసు కండి. అక్కడ నాతో చదువుకున్న ఓ అమ్మాయి ఉద్యోగం చేస్తూంది. ఆమె దగ్గరి కెళ్ళి ఏదైనా ఉద్యోగం ప్రయత్నం చేద్దామని బయలుదేరాను. ట్రెయిన్‌లో అతను కనిపించి ఈ ఊరిలో తన స్నేహితుడు పెద్ద పొజిషన్‌లో వున్నాడని, అతనిచేత ఉద్యోగం యిప్పిస్తానని చెప్పి తీసుకొచ్చాడండీ.

మనో: ఓహో! చూడండీ! మీరు చదువుకున్న వాళ్ళు ఒక యువకుడు ముక్కూ మొహం తెలియనివాడు, ఏదో చెబితే నమ్మి వాడి వెంటబడి రావడం అంత మంచి పనికాదని మీకు అనిపించలేదా?

శార: ఉద్యోగం కోసం నా ఆతృత అట్లాంటిదండీ. పైగా, అతనలాంటి వాడను కోలేదు. ఎంతో మర్యాదస్తుడిలా సంస్కారం వున్నవాడిలా ప్రవర్తించాడు. తన మాటలతో నాకు నమ్మకం కలిగించాడు. అతని భార్య నాలాంటి వాళ్ళని ఎంతో ఆదరంగా చూస్తుందని చెప్పాడు. పెళ్ళయినవాడు కదాఅని...

మనో: ఆహాఁ పెళ్ళయిన వాళ్ళంతా పెద్ద మనుషులే నన్నమాట! యిలాంటి పెద్ద మనుషులు మామగాళ్ళలోనే కాదు మీ ఆడవాళ్ళలో కూడా వున్నారులెండి ఆఁ మొన్న మొన్నటి వరకూ మా వాడుకూడా సెంట్ పర్సెంట్ పెద్ద మనిషేనండీ, కాని ఈ మధ్యే పెళ్ళిచేసు



కున్నాడు. మమ్మల్నెవర్నీ పిలవకుండా! ఆ పెళ్ళాం పిడికంటే వాళ్ళ అమ్మనే ఎక్కువగా ప్రేమిస్తున్నదండి. అందుకని పిన్ని యిల్లరికం రమ్మని అల్లరి చేస్తున్నారట. దాంతో మా వాడికి చత్రుపట్టు కొచ్చి త్రాగుడు కూడా అలవాటు చేసుకున్నట్టున్నాడు. యిక, అమ్మాయిల వెంటపడడం మీతోనే ప్రారంభోత్సవం చేసినట్టున్నాడు, ముహూర్తం మంచిది కాక కలిసి రాలేదు. పాపం, ఆం యిక ప్రారంభించిన తర్వాత. మీరు కాకపోతే మరొకరు. వయస్సులో మనసు, అదుపులో పెట్టుకోకపోతే జారుతూనే వుంటుంది!

మధు: మనూ! వాడిని తేలికగా అంచనా వేయకు పరిసితులలా చేశాయి. వాడలా మారడానికి కారణం వాడి భార్యే. మగవాడు బాగుపడటానికైనా చెడటానికైనా కారణం ఆడదే.

మనో: బాగుపడిన వాళ్లు నిల్. చెడే వాళ్ళు ఫుల్! అందుకే మనలా పెళ్ళే చేసుకోకుండా గడిపేసే వాడు ఘనుడు, ధన్యుడు! పైగా, బ్రహ్మచారిని ఏమన్నారో తెలుసా? కత్తితో పోల్చారు. అది పవిత్రమైన పదును కత్తి కానీ, మలిన పడిన మొద్దు కత్తి కాని, యితర్ల మీద ఆధారపడకుండా స్వంతంగా బ్రతికేయొచ్చే. కానీ పెళ్ళిచేసుకున్న వాడు కత్తెరలో ఒక ముక్కలాంటి వాడు రెండో ముక్క భార్య అది ఒక్కటిగా ఏంచేయలేదు. రెండో కలిస్తే సర్ సర్, సర్ సర్ కత్తిరించి పారేస్తాయి. కానీ, అందులో ఏ ఒక్కటి మొద్దయినా యిక యిక వాళ్ల జీవితమే మొద్దు శా్ర

పోతుంది. అయినా మన రాజా భార్యా, ఆడవాళ్ళలో స్పెషల్ క్వాలిటీ అయి వుండాలి!

శార: (కళ్ళల్లో నీళ్లు తిరిగాయి.)

మనో: (చూచి)అఁ అఁ మీరు బాధ పడ్డారెందుకు! మిమ్మల్ని కాదు. అబ్బ! చాల సెన్సిటివ్ గర్ల్‌లా వున్నారే! ఆడ వాళ్ళని శాస్త్ర విమర్శించానో లేదో స్త్రీ సహజమైన కన్నీరు సెకండ్సులో వచ్చే సింది! అనవసరంగా ఆ టియర్స్‌ని వేష్టు చేయొద్దుగాని, ఈ ఊర్లో మీకు తెలిసిన వాళ్లెవరైనా వున్నారా?

శార: (లేరన్నట్లు తలూపి, కన్నీళ్లు తుడుచుకుంటూ) ఈ ఊర్లోనే కాదు. ఈ భూమ్మీదే నాకెవరూ లేరు. నేనొక అనాథని.

మనో: ఏమిటి!?

మధు: అనాథ!

శార: అవునండీ. పుట్టినప్పుడే తల్లిని పోగొట్టుకున్నాను. నన్ను పోషించడాని మరో పెళ్ళి చేసుకున్నారు నాన్న. సవతితల్లి కన్నతల్లి ఎలా అవుతుంది. నేనంటేనే ఆమెకి గిట్టేది కాదు. ఎలాగో పెరిగి పెద్దనాన్నయ్యాను. గత సంవత్స రమే మా నాన్న కూడా పోయారు. మా నాన్నతో పాటు ఆకాస్త ఆదరణ, అండ లేకుండా పోయింది. నా సవతి తల్లికి చదువు లేని మొరటు తమ్ముడొక డున్నాడు. నన్ను వాడికిచ్చి కట్ట బెట్టా అని ముహూర్తం కూడా నిర్ణయించారు. ఆగడం తప్పించుకోవాలని, ఏదైనా ఉద్యోగం సంపాయించి నా బ్రతుకు నేను బ్రతకాలని, ధైర్యం చేసి బయలు దేరాను. ట్రెయిన్‌లో యితను కనిపిం చారు.

మనో: సినిమా స్టోరీలాగవుంది. మా మధు తల్లికూడా చిన్నప్పుడే పోయింది, వీడికి సవతి తల్లిని ప్రసాదించకుండానే వీడి విడిచిపెట్టి నాన్న ఎక్కడికో వెళ్ళి పోయాడు. అంత వరకు అదృష్టవంతుడే.

మధు: అందరూ నీ లాంటి అదృష్ట వంతులే వుంటార్రా? మా లాంటి దురద్రు...

మనో: అవునురా. నిజంగా నేను చాల అదృష్టవంతుడ్ని. మా అమ్మలాంటి అమ్మ ఎవరికి దొరకదు. దానికి ఎంతో పుణ్యం చేసి పుట్టాలి.

మధు: మేము పాపం చేసివుంటాంలే.

మనో: అహఁ. అది కాదురా. మా అమ్మ...

మధు: మరేలే చాల టైమయింది. ఆమె ఆ గదిలో పడుకుంటుంది. నీ బెడ్ యిక్కడికి తెచ్చుకో

(సశేషము)

జ్యోతి వెలగాలి!

జ్యోతి వెలగాలి!
ఖ్యాతి నిలపాలి!!
దేదీప్యమానంతో
దశ దిశల వెలగాలి!

అన్నార్తులెందరో
ఆహాంతౌతున్నప్పుడు
అన్నదమ్ముల ప్రేమ
అందరము చూపాలి!

చిమ్మ చీకట్లను
వెన్నంటి తరమాలి
చీకు చింతనలు
చిద్రుపలై పోవాలి!

సరిహద్దులలో మన
స్వాతంత్ర్య జ్యోతిని
నిర్విఘ్నముగ పైకి
వెలుగ నియ్యాలి!

జ్యోతి వెలగాలి!
ఖ్యాతి నిలపాలి!!

—తేన్నెల ఎలీషా

మాదిరెడ్డి సులోచన



(గత సంచిక తరువాయి)

ఫలహారం కాఫీ పూర్తి కాగానే, అన్నీ బయట పెట్టి వచ్చింది 'అచ్చి. అచ్చి' అంటూ రాజా మారాం మొదలు పెట్టి నాడు. "వాడు మీరు వెళ్ళినదగ్గరనుండి యెటూ వెళ్ళలేదు. అందుకే గొడవ, రాజా! నా బంగారు తండ్రీ. రేపు వెళ దామురా." నచ్చచెప్ప బోయింది. వాడు తిల్లాన మొదలుపెట్టాడు. "వాడికి దుస్తు లేసి నువ్వూ తయారుకావాలి అలా వెళ దాము. మరో అరగంటలో ముగ్గురూ కారులో షికారుకు బయలుదేరారు. పబ్లిక్ గార్డెన్స్, టాంక్‌బండ్ అన్నీ తిరిగినారు. యెక్కడా రాజా వారిని మాట్లాడనివ్వ లేదు. ఇంటికి తిరిగివచ్చాము, వాడికి అన్నం పెట్టి నిద్ర బుచ్చేసరికి, వారికి భోజనాల సమయం అయింది. యిద్దరూ భోజనంచేసి గది చేరినారు జాను ఫోను చేశాడు. "సుశీ! నిద్రపోయానని చెప్పు" అలాగే చెప్పి వచ్చింది సుశీల. "లైటు తీసి చిన్నలైటు వెయ్యి" అతను చెప్పి

నట్టే చేసివచ్చి కూర్చున్నది. అతను మళ్ళీ మొదలుపెట్టాడు. "కొన్నాళ్ళకు వాళ్ళు నన్ను గుమస్తాక్రింద చూడడం మొదలు పెట్టారు. పిన్నికి కూరకాయలు, పిల్లలకు కావల్సినవస్తువు తేవటము. బాబాయి బాకీలు వసూళ్ళు చెయ్యటం అన్నీ నా నెత్తిన పడ్డాయి. అంతవరకు యే పని చెయ్యని నాకు బేర, సారాలు యేం తెలిసేవి కావు. దానితో యింట్లోకి రాగానే, వస్తువులు తక్కువ ఉన్నాయనో, బాగా లేవనో చీవాట్లు పెట్టేవారు. అంతకు మునుపు నన్నో యువరాజుగా చూచిన పిన్ని అట్లా మాట్లాడటం సహించలేక పోయేవాడిని. జూన్ మాసంకొరకై ఎదురు తెన్నులు చూడసాగేను. చదువు మిషతో యెటన్నా వెళ్ళిపోవచ్చునని ఆశ. ఒక రోజు బాబాయి హడావుడిగా వచ్చాడు. "సుధీర్! త్వరగా తయారుకా. మనము ఒకచోటికి వెళ్ళాలిరా" అన్నాడు. ఎక్కడికని అడిగే అలవాటు లేదు. తయారయ్యాను. ఇద్దరమూ లజపత్ నగర్‌లో ఉన్న ఒక పెద్ద బంగళాకు వెళ్ళాము. ఓ పెద్ద మనిషి యెదురొచ్చి బాబాయిని కౌగిలించుకున్నాడు. నేను నమస్కరించగానే, నవ్వుతూ భుజం తట్టినారు. అందరము లోపలికి వెళ్ళాము. అందమైన ఓ కుంటి అమ్మాయి హాల్లో ఉంది. మమ్మల్ని చూడగానే తన కట్టెకాలుతో లేచివచ్చి నమస్కరించింది. మేడంతా చూపించినారు. వారికి రెండు మూడు కార్లున్నాయిట, బాబాయి చెపుతున్నారు. కాని నా మనసేం బాగుండలేదు. మాటి మాటికి అమ్మా, నాన్నా గుర్తు కొస్తున్నారు...."

"ఆ కుంటిపిల్లను మీకిచ్చి చేయాలని ప్లానా ఏమిటి!" మధ్యలో సుశీల అడిగింది.

"ప్లాను అయితే ఫరవాలేదు. అది ఎంత అసహజంగా అమల్లో పెట్టదలచారో విను. ఓ యువకుడు వచ్చి నాతో కరచాలనం చేశాడు. అందరమూ రాత్రికి ఆ యింటనే భోజనం చేశాము. ఆ అమ్మాయి నా వంక సిగ్గుతో చూడ్డం గమనించినా పట్టించుకోలేదు.

"ఏమిటి! వయసులో ఉన్న కుర్రవాడు అలా తింటున్నాడు?" వారి ప్రశ్న.

"వాళ్ళమ్మ ఆంధ్ర ఆవిడ. వాడుపుట్టి పెరిగినది ఆంధ్రలో. అన్నం తినటం అలవాటు. బాబాయి జవాబు. "అయితే ప్రెషర్ కుక్కర్‌లో అయిదు నిమిషాల్లో చేయిస్తాను." యిల్లాలు లేవబోయింది. వద్దని చెయ్యి కడిగాను. తిరిగి కరోల్ బాగ్‌లోని ఉన్న మా ఇంటికి వచ్చేసినాము. రెండవరోజు తోచక, మా పెద నాన్నగారి దగ్గరకు వెళ్ళాను. ఆయన ఆ మాటా, ఈ మాటా అడి.. చివరకు నా పెళ్ళిసంగతి యెత్తాడు.

సీరియల్

జరిగిన కధ

సుశీల చిన్నతనంలోనే తల్లి-తండ్రులను పోగొట్టుకొని మేనత్త కనకదుర్గమ్మ దగ్గర పెరుగుతుంది. విధివశాత్తు అరవై ఏళ్ళ చలపతితో వివాహం నిర్ణయమవటంతో యింట్లోంచి పారిపోయింది సుశీల. కారు యాక్సిడెంట్‌లో సుధీర్‌తో పరిచయమేర్పడుతుంది. శీలాన్ని పోగొట్టుకొన్న శశితో చలపతి వివాహమవుతుంది. సుధీర్ ఆదరణలో చదవటమేగాక అతన్ని వివాహం చేసుకుంటుంది సుశీల. దుర్గమ్మ కుటుంబ పరిస్థితి తారుమారైంది. శంకర్ శశికి మానసిక శత్రువైనాడు. కుమారుడు రాజా పెంపకంలో జాగ్రత్త తీసుకుంటోంది సుశీల. భర్త పూర్వ వృత్తాంతం అర్థం కాక సతమతమవుతుంది సుశీల. వర్షంలో తడుస్తున్న ఉమాపతి దంపతులను యింటికి తీసుకువస్తాడు సుధీర్. కోడలి జీవితాన్ని చూసి సంతోషించి కన్ను మూస్తాడు ఉమాపతి. సుధీర్‌పై పోలీసులు నిఘా వేశారు. గత జీవితాన్ని గురించిన ప్రశ్నలకు సుధీర్ సరైన సమాధానం యివ్వలేదు. తన పుట్టుక వృత్తాంతం చెబుతాడు.

——ఇక చదవండి.

"ఏరా! మీ నాన్న ప్రేమించిన అమ్మాయికోసం ఆస్తి, పాస్తులు వదులుకుంటే. నువ్వు ఆస్తి, హోదా వీటన్నిటి కోసం కుంటిపిల్లను పెళ్ళి చేసుకుంటున్నావా?" నేను ఆశ్చర్యంగా చూచాను.

ఆ కుంటిపిల్ల నా కళ్ళముందు కదలాడింది. "లేదు పెదనాన్నా. మీతో ఎవరు చెప్పారు?"


"ఒకరేమిటి? మీ బాబాయి చెప్పాడు ఆ అమ్మాయి తండ్రి చెప్పాడు. నిన్ను ఇల్లరికం తీసుకుని, మీ బాబాయి కూతుర్ని వారి అబ్బాయికి చేసుకుంటారట." వింతగా విచిత్రంగా వుంది. ఆయనతో నాకేం తెలియదని చెప్పి వచ్చేశాను. ముసుగులో గ్రుద్దులాట దేనికి? ఆయననే అడుగుదామని, బాబాయిగదిలోకి వెళ్లాను.

"రా సుధీర్, నీకు కబురు పంపుదామని అనుకుంటున్నాను" అని నవ్వుతూ పిలిచారు.

"అవసరమైన పని ఉందా బాబాయ్?" అన్నాను శాంతంగా.

"మీ నాన్న అన్నీ తలనొప్పి పనులే చేశాడురా. హైద్రాబాద్‌లో ఇల్లెందుకు చెప్పు? ఈ కాగితాలమీద సంతకం పెడితే చాలు. దాని ఖరీదు మనకు దొరుకుతుంది" కాగితాలవంక చూచాను. ఇల్లు నా పేరున వ్రాశారని అప్పుడే తెల్సింది.

"అమ్మటం దేనికి? అద్దెకిస్తే బావుంటుంది" అన్నాను.



"అద్దెల వసూళ్ళకు వాటికి యెవడు వెళ్తాడు? నువ్వు యెప్పటికి నా యింట్లో పడి తినలేవుకదా। దానికయినా డబ్బు కావద్దా? పెద్దవాడివి ఆలోచనలేకనే పనులు చేస్తానట్రా।"

"ఇల్లు సంగతి సరే బాబాయి. నాకు పెళ్ళి అంటున్నారు అందరు నిజమేనా?"

"నా మతిమరుపు చూడు. నిజమేరా! ఆస్తిలేదు. అణుకువ లేదు. యెలా బ్రతుకుతావో అని నాకు దిగులుపట్టుకుంది. నీ కాబోయే మామగారురా....మన పాలిట దేవుడు. సగంఆస్తి నీ పేర వ్రాస్తానంటున్నాడు. పిల్ల కుంటిదయితే నేం బంగారపు బొమ్మ. దానినే నమ్ముకోవాలని యెక్కడున్నది? మొగవాడికి స్వేచ్ఛా స్వాతంత్ర్యా లున్నాయి. నీ యిష్టమొచ్చినట్టు తిరుగవచ్చు" ఆయన మాటలు వింటుంటే నా తల తిరిగిపోయింది. నాన్నగారు చేసే వ్యాపారము పెద్దదే. తాతగారు నా కిచ్చిన ఆస్తి, యివన్నీ పోయాయి. నా ఖర్చుల నిమిత్తం హైద్రాబాద్ లో ఉన్న యిల్లు అమ్ముతున్నాడంటే తల తిరిగిపోక ఏం చేస్తుంది?"

"మీరు కొంచెం పెద్దవారేగా అడగలేక పోయారా?" సుశీల ఆదుర్దాగా చూచింది

"అడిగాను. ఆ కుంటిపిల్లను యే పరిస్థితులలోను చేసుకోనని. యిల్లరికం అల్లుడుగా వెళ్ళనని ఖచ్చితంగా చెప్పివేశాను. నా కొచ్చేది యిచ్చివేయమని

అడిగాను. ఆయన మండిపడ్డాడు. నాన్న గారి స్నేహితులంటూ నలుగురిని పరిచయంచేసి, వారితో హితవు చెప్పించినాడు. నా పట్టుదల సడలలేదు. దాంతో ప్లీడరుతో లాలూచీ పడి, నా ఆస్తి వివరాలకు సంబంధించిన కాగితాలు మాయం చేయించాడు. ఒక జత బట్టలతో ఇంట్లో నుండి తరిమివేశాడు. పెదనాన్నల దగ్గరకు పోయి నా గోడు చెప్పుకున్నాగా. "మీనాన్న నిన్ను అతనిచేతులో పెటారు. నిన్ను ఎలా చూసినా పడిఉండాల్సిందే. మధ్యన కలుగజేసుకోవడానికి మా కేం హక్కున్నది? అని అడిగారు. ఒకపూట వారింట ఆతిథ్యము ఇవ్వటానికి నిరాకరించారు. యమునానది ఒడ్డున కూర్చుని మొదటిసారిగా అమ్మ నాన్నలను తలచుకొని, ఆడపిల్లలా ఏడ్చాను. ఆదరించే ఆత్మీయులు లేరు. అవసరాలు గడిపే అర్థబలము లేదు. ఆకలి నక, నకలాడుతుంది. అదే ఆంధ్రలో అయితే రోజు కొక స్నేహితుని యింట్లో ఆతిధ్యము లభించేది. అంతా కొత్త. అక్కడెవరో మార్వాడీలు పెద్దల పేరుమీద మిఠాయి పంచుతున్నారు. నాకు యివ్వడానికి వచ్చారు. చేతులుచాచాను. వారు పెట్టివెళ్ళిపోయారు. ఆకలిని అభిమానం జయించింది. నా పుట్టిన దినాలనాడు అమ్మా, నాన్నా పంచిపెటే పళ్ళు, బట్టలూ గుర్తుకొచ్చాయి, వెంటనే అక్కడున్న బిచ్చపువాడికి అది యిచ్చి. కడుపునిండా నీళ్ళు త్రాగినాను. ...." అతని చేతిపై నీటి బింధువులు పడటంతో సుశీలవైపు పరీక్షగా చూచాను. ఆమె కనులు వర్షిస్తున్నాయి. "ఛ. అలా అయితే నేను చెప్పను" అన్నాను. ఆమె అతని చేతులు తన చెంపలకు రాసుకుంటూ "చెప్పండి. మీరుకూడా యిటువంటి పరిస్థితికి లోనయ్యారంటే కన్నీరు ఆపుకోలేక పోయాను" అన్నది.

అతను చేతులు విడిపించుకొని కన్నీరు తుడిచాను. "జీవితంలో యిలాంటిపరిస్థితి వస్తుందని తెలియదు. ఏం చెయ్యాలి? చేతిలో డిగ్రీ ఉన్నది. రికమండేషన్ లేనిదే కూలిపని దొరకని ఈ కాలంలో నాకు ఉద్యోగం ఎవడిస్తాను? సర్టిఫికెటు చూడక నా ఇంగ్లీష్ పరిజ్ఞానం చూచి, యెవరో ఉద్యోగం యివ్వడానికిది సినిమా

టైం పా స్

❀ భర్త : ఇందాక గంటనించి మాట్లాడుతున్నావు ఎవరితో ?

భార్య : ఆవిడ పక్కింటి పద్మనాభంగారి భార్య. ఇంట్లోకి రావడానికి టైము లేదంటే గుమ్మంలోనే మాట్లాడి పంపించేసాను.

—డి. వి. రత్నకుమారి (ఖురా రోడ్డు)

కాదు, కాళ్ళీడ్చుకుంటూ వచ్చి. ఆ రాత్రి జామా మసీదులో నిదురపోయాను. అప్పటికే రెండురోజు లయింది. తిండిలేక, లేనిబలం తెచ్చుకుని లేచి, మసీదులో ముఖం, కాళ్లు, చేతులు కడుక్కుని, చాందనీచౌకు వైపు వెళ్ళాను. ఉదయం తొమ్మిది గంటలు. అన్ని హోటళ్ళూ కొట్లూ తెరిచారు. వంటకాల వాసనలు ఆకలితో ఉన్న నన్ను తెగ ఊరించ సాగేయి. ఒక చిన్న సందులో సామానులు కొని తన కారువరకు మోసుకు పోలేక పోతున్నాడో వృదుడు, అతని ఆసహాయతను చూచి కూలీలు నానాగల్లంతు చేస్తున్నారు, అందరిని దూరంగాఉండమని సామానంతా కారులోకి చేర్చాను. అతను చిరునవ్వుతో నా వంక చూచి. నాలుగు అణాలు చేతిలోపెట్టి కారు స్టార్టుచేసి వెళ్ళిపోయాడు. నవ్వుకున్నాను. 'వీడి పోజు! వీడు యెప్పుడూ జేబులో ఎంతవుంటే అంతే వేస్తాడు బిక్షగాళ్ళకు. నాల్గు అణాలంటే మాటలా, డబ్బువిలువ తెలియదు. అయ్య సంపాదిస్తాడు, కొడుకు ఖర్చు పెడతాడు వెనుకటి స్నేహితులనే మాటలు గుర్తు కొచ్చాయి, డబ్బువిలువ తెలిసి వచ్చింది. నాల్గు అణాలు నా సంపాదన. అవి ఉపయోగించుకోవటానికి సిగ్గుపడ రాదు. రోడ్డుప్రక్కన అమ్మే టీఅతనివద్ద రెండణా లిచ్చి టీ త్రాగాను. రెండణాలు పెట్టి మూడు అరటిపళ్ళు కొని తిన్నాను. యెంతో శక్తి వచ్చినట్టు అనిపించినది.



అభిమానం చంపుకుని పిన్నిపెట్టే శాపనార్థాలు వింటూ యింట్లోకి వెళ్ళి నా సర్టిఫికెట్లు తెచ్చుకున్నాను, తెలిసినవారికి తెలియనివారికి చూపి ఉద్యోగంకోసం తిరిగాను. ఆ రోజు అలా గడిచిపోయింది.

పిక్కల మందిరంలోవెళ్ళి పడుకున్నాను. రెండవరోజు ఉదయం లేస్తూనే అలవాటు ప్రకారం చెయ్యిచూచుకున్నాను. నా కళ్లు మెరిశాయి. నా వాచి....నాకు ఎంతోబలం వచ్చింది. నిన్ననే ఆ సంగతి జ్ఞాపకం రానందుకు నన్ను నేను తిట్టుకున్నాను. అది తీసుకుని మార్వాడీదగ్గర కెళ్ళాను. సంఘంలో పెద్దమనుషులుగా చెలామణి అయ్యే సేట్లు. బొజ్జలు పెంచిన మహానీయులు, దొరతనముగా దొంగతనంచేసే మోసగాళ్లు. రెండువందల యాభై రూపాయల గడియారాన్ని యాభై రూపాయలు వెలకట్టి డబ్బు యిచ్చారు.''

''తాకట్టు పెట్టలేక పోయారా?'' అమాయకంగా అడిగింది సుశీల.

"తాకట్టులతోనే మన సంసారాలు చాలామటుకు నాశన మవుతున్నాయి సుశీ! నేను డబ్బు సంపాదించేసరికి, వడ్డి రెండువందలు అవుతుంది. తెగనమ్మి డబ్బు జేబులో వేసుకుని, హోటల్‌కు వెళ్ళాను. క్లుప్తంగా రెండు చపాతీలు చట్నీతో కడుపునింపుకుని మరల ఉద్యోగాన్వేషణకు బయలుదేరాను. నాకు మెకానిజమ్ తెలుసునని తెలుసుకొని, ఒక గుజరాతిఅతను తన మోటార్ కంపెనీలో పని ఇచ్చాడు. నా పని అతనికి నచ్చితే జీతం యెక్కువ ఇస్తానని, అంతవరకు నూట ఇరవై రూపాయలు ఇస్తానని చెప్పాడు. అదేచాలని సంతోషించాను. ఆ రోజే పనిలో చేరాను. మార్కెట్టురో పైనా పదిరూపాయలు పెట్టి ఖాకి నిక్కరు షర్టు కొన్నాను. ఓ టవల్ సబ్బు కొని, గదికొరకు బయలుదేరాను. స్టేషన్‌వద్ద 'షీలా టాకీస్' వెనక ఒక చిన్న రేకుల గది పది రూపాయలకు దొరికింది. పడుకోవడ మెలా ఢిల్లీలో విపరీతమైన చలి, కప్పుకోవడానికి ఏమీ లేదు. బాబాయి ఇంటికివెళ్ళి, నా బట్టలు నా కిమ్మంటే ఇవ్వడు. పైగా అవమానిస్తాడు. పరువు, పరపతి అన్ని పోయాక, బట్టలదేంగొప్ప. అనుకొని ఖాకీదుస్తులుపరిచి పడుకున్నాను. నేలనుండి చలి....ఇంతలో ఆ రేకుల గదికి అవతల గదిలో ఉండే గుర్రపుబండి తాత పిలిచాడు. విసుక్కుంటూ తలుపు తీశాను. ఓ నులక మంచము పట్టుకుని నిల్చున్నాడు.

''ఈ ఊళ్లో నేలమీద పడుకోవడం అసాధ్యం బాబా. ఈ మంచం ఉంచు. మంచం కొన్నాక ఇచ్చేద్దువుగాని. ఈ బొంత కప్పుకో. సందేహించకు. నేను, నా మనుమడు ఒకమంచములో పడుకుంటాం లే" అని హిందీలోచెప్పి ఇచ్చి, వెళ్ళాడు. అప్పుడు నా కా మంచం పట్టు పరుపులా అనిపించింది. నాన్న రోజూ పడుకోబోయేముందు వచ్చి నా దోమతెర సవరించి చేతులు దుప్పటిలోకి నెట్టి వెళ్ళిపోయేవారు. 'ఆ నాన్నే ఈ ముసలి రూపంలో వచ్చాడా!' అనిపించింది.




బొంత కప్పుకోలేకపోయాను. నా రెండు జత బట్టలే అడ్డదిడ్డుగా కప్పుకొని నిదుర పోయాను. మొద్దు నిదుర పోయాను. ఉదయం నా వళ్ళంతా దోమకాట్లతో ఎఱ్ఱబడింది. నవ్వుకున్నాను. పాపం! మనుష్యులు తోటి మనుష్యులను పీక్కు తినగా లేనిది. క్రిములు వాటికేం తెలుసు. పని అలవాటు లేకపోవడం మూలాన సాయంత్రము విపరీతంగా అలసిపోయేవాడను. యింత తిని నిదురపోయేవాడిని. జీతం అందగానే ఒక చవకరకం బ్లాంకెట్ తాతకు నాలుగు చుట్టలు కొనివచ్చాను. రెండునెలలు గడిచాయి. ఇంకో జతబట్టలు కొన్నాను. కాస్త గాలి, వెలుతురు వచ్చే

గదికోసం వెదకసాగేను. మా బాబాయి వెనకాలే ఉంటాడని తలచలేదు. ఒకరోజు ఉదయమే యెవరో కుదుపుతుంటే మెలు కువ వచ్చింది. కళ్ళు విప్పాను. యెదు రుగా పోలీసులు. అర్థంకాక కళ్ళు విప్పి చూచాను. రాత్రి బాబాయి ఇంట్లో దొంగ తనం జరిగిందట. నగలుపోయాయట నా పైనే అనుమాన ముందట. వెతుక్కో మన్నాను. ఇల్లంతా వెతికారు. ఒకే ఒక గది నా ఇల్లు. ఏం దొరకలేదు. మూలకు నేను క్రితంరోజు కొనితెచ్చుకున్న రేకు పెట్టె కనిపించింది. దాన్ని తీశారు. నేనే ఆశ్చర్యపోయాను. దానిలో వెండినగలు బంగారు నగలు ఉన్నాయి.''

''మీరు నిదురపోయాక, మీకు తెలియ కుండా పెట్టబడ్డాయి కాబోలు.''

''అంతే జరిగినది. నేను అరెస్టు అయ్యాను. నా తరఫున వాదించే వారెవరు? బాబాయి, యింటి నౌకరు నన్ను చూచానని, నేను తన్ను కొట్టి పారిపోయానని, సాక్ష్యమిచ్చాడు. అసహాయుడనై భగవంతుడిని ప్రార్థించాను. అతను నిదురపోతున్నాడో ఏమో, నా ప్రయత్నతం వృథా అయింది. ఒక సంవత్సరం శిక్ష విధించారు. విధికి తల వంచాను. అంద రితో పాటు నేను ఓ నంబరు బిళ్ళ మెడలో వేసుకుని పని చేసేవాడిని. గుడ్డి ప్రభుత్వ మంటే, చెవిటి చట్టాలంటే విముఖత పెరిగిపోయింది. ధనవంతుడయితే, మనిషి ఏం చేసినా, దాగి పోతుందనే సూత్రాన్ని నమ్ముకున్నాను. సంవత్సరం గడిచింది. నా దుస్తులు, నా జీతం డబ్బులు అరవై రూపాయలు యిచ్చినారు. నేను పనిచేసే కంపెనీకి కూడా వెళ్ళి లాభం లేదు. వేశ్య పొరుగు సహించగలరు కాని, దొంగ పొరుగు ఎవరూ సహించలేరు. చక్కగా హైద్రాబాద్ వచ్చేశాను. మా యింటికి వెళ్ళినాను. పాత వారిని ఖాళీ చేయించి కొత్త వారికిచ్చారట. నా యిల్లు అని చెప్పుకుని, వారి వద్ద కిరాయి వసూలు చేసుకోవాలంటే, కొంత డబ్బు కావాలి. అదెవరిస్తారు? మేనమామలున్నారు. వెళ్లా లనిపించలేదు. చక్కగా విశాఖపట్నం వెళ్ళాను. నాన్నగారిని ఎరిగిన వారినంద రినీ ఆశ్రయించి నా బాధ చెప్పుకున్నాను. అందరూ సానుభూతి చూపారు. కాని నాకు బ్రతుకు తెరువు మార్గం చూపలేదు. మా బాబాయితో లావా-దేవీలు వదులుకో మని సలహా యిచ్చారు. అదివరకే ప్రపం చపు తీరు చవిచూచిన నేను ఎక్కువగా ఆశ్చర్య పోలేదు. నిరాశగా సముద్రపు ఒడ్డున కూర్చున్నాను. చీకటి పడినటు కూడా గుర్తించలేదు. అప్పుడు ఆజాను బాహుడయిన నడివయసు వ్యక్తి చప్పట్లు కొట్టి పిలిచాడు. లేచి వెళ్ళాను. కొంచెం కారు త్రొయ్యటంలో సాయం చెయ్య మన్నాడు. అంగీకరించాను. ఎంతకూ కారు కదలలేదు అతన్ని జరగమని, ఇంజను పరీక్ష చేసి, అందులోని భాగాలు



విడిపోయినట్టు చెప్పాను. అతను నిస్పృహగా చూచాడు. మరో పది నిముషాలలో అవి సరిచేశాను. ఊరో వదిలి పెడతాను రమ్మని నన్ను పిలిచాడు. కార్లో నా విషయాలు అన్నీ తెలుసుకున్నాడు. తనింటికే తీసుకు వెళ్ళాడు. అతని కూడా హైదరాబాద్‌లో కంపెనీ ఉంది. దానిలో నాకు ఉద్యోగం యిస్తానన్నాడు. ఎంత సంతోషించానో....! ధనవంతులందరూ కఠినాత్ములుండరని నా నిర్ణయం మార్చుకున్నాను. అతనింట్లో రాత్రి గడిపి రెండవ రోజు యిద్దరమూ హైద్రాబాద్ ప్రయాణమయ్యాం. ఎలా తెప్పించాడో, నాన్నగారు నా పేర రిజిష్టర్ చేసిన కాగితాల నకలు తెప్పించాడు. మరో వారం రోజులలో యిల్లు నా స్వాధీనం అయింది. సంతోషంగా నా యింట్లో అడుగుపెట్టాను. నాకిల్లు యిప్పించిన నారాయణగారికి పాదాభివందనం చేశాను. అతడే నాకు సర్వస్వం అనిపించినాడా రోజు. అన్నట్టుగానే అతను తన రేడియో, రిపేరింగ్ షాపులో ఉద్యోగం యిచ్చాడు. నెలకు రెండు వందల రూపాయల జీతం. వేరే మనుషులున్నారు. ఐనా నాకు యిచ్చాడు. ఏమంత పని ఉండేది కాదు. ఇల్లు ఒక్కడినే ఉంచుకున్నాను. నారాయణగారే వంటకు మనిషిని కుదిర్చినారు. అంత వరకు సాఫీగానే జరిగిపోయినది జీవితం. అదృష్టమే అను, దురదృష్టమే అను ... ఆ తడవ ఆయన విశాఖపట్నం వెళ్తూ

నన్ను రమ్మన్నాడు. ప్రయాణమయ్యాం. దారిలో అతని ఉద్దేశం మారినది. ఇరువురం బొంబాయి, కలకత్తా వెళ్ళాలని చెప్పాడు మొదట కలకత్తా వెళ్ళాం. అక్కడ కొందరు నాన్నగారికి పరిచయ మున్నవారు కనిపించారు. ఒకతను నన్ను చాటుకు పిలిచాడు. 'జీబూతి' నుండి బంగారం తెచ్చాం. అమ్మి పెడితే నూటికి పది రూపాయలు యిస్తానన్నాడు. ప్రయత్నించాను, నారాయణగారు సహకరించారు. రెండు రోజులలో వెయ్యి రూపాయలు సంపాదించాను. మనిషి స్వాభావికంగా మంచివాడయినా కొన్ని ప్రలోభాలకు లొంగి పోతాడు. అలా లొంగక తల ఎత్తి నిల్చున్ననాడు అతడు మానవోత్తముడే అవుతాడు. నాలో రాజుకుంటున్న ధనవ్యామోహపు జ్వాల వెయ్యి రూపాయలతో బగ్గుమన్నది. నేను దొంగతనం చెయ్యటం లేదు, వ్యాపారం అని తృప్తి చెందినాను. డబ్బిచ్చి ఓటు కొనటం తప్పు కాదు, పరపతిని బట్టి పదవులు రావటం తప్పు లేదు. అవసరాన్ని బట్టి అమ్మే వస్తువు ధర హెచ్చటం తప్పు లేదు. జీవితాంతం తన తోడు నీపై ఉండే భార్యతో చరణం రాబట్టడం తప్పు లేదు. ఇన్ని సంఘంలో జరుగుతుండగా, నేను వ్యాపారం చేస్తే వచ్చిన తప్పేమిటో, మోసమేమిటో అర్థం కాలేదు. ఒక సంవత్సరంలో కొన్ని వేలు ఆర్జించినాను.... ఒకనాడు నా ముఖం చూడనొల్లని పెద్దలు నన్ను చూడగానే లేచి చేతులు కలుప సాగేరు. కారు కొన్నాను. బీద-సాదలకు ఏదో రూపంలో సహాయం చేయడం మొదలు పెట్టాను. బొంబాయి, ఢిల్లీ, కలకత్తా, మద్రాసు యివన్నీ నాకు వ్యాపార కేంద్రాలు అయ్యాయి. ఎప్పుడూ పెద్ద మనుషులనబడే చిన్న మనసుగల వారికి దూరంగా ఉన్నాను. నా యిష్టం వచ్చినట్టు తిరుగనిచ్చారు నారాయణగారు. ఆయన ఏ విషయంలో నన్ను ఆంక్షలు పెట్టలేదు. దహించే బాధలను, అవమానాలను నా గుండెలలో దాచుకోలేక, చెప్పుకునే ఆత్మీ

యుటిలైజేషన్

※ ఒక మాష్టారు నాలుగో తరగతి విద్యార్థులనిలా అడిగాడు :


'దంతముల ఉపయోగాలేమిటి?'

'గట్టి చేగోడీలు నమలటానికి సార్!' అన్నాడో కుర్రాడు.

'నెక్ట్స్?' అన్నాడు గట్టిగా.

'ఇష్టం లేనివారిని కసితీరా వెక్కిరించటానికి సార్!' అన్నాడా నెక్ట్స్.

—డి. వి. రత్నకుమారి (ఖుర్దా రోడ్డు)


కుటుంబము అంతటికి
ఫాస్ఫోమిన్
వల్ల ఆరోగ్యము కలుగును
SQUIBB
Phosfomin
VITAMINS ELIXIR
There's health in Phosfomin for all the family
ఫాస్ఫోమిన్‌లో విటమిను బి కాంప్లెక్సు మరియు మల్టిపుల్ గ్లిసరోఫాస్ఫేట్లు ఉండుట వలన అది మీ కుటుంబమును బలముగా, చురుకుగా మరియు ఆరోగ్యముగా ఉంచుతుంది. మీయింట్లో శక్తినిచ్చే టానిక్ అగు ఫాస్ఫోమిన్ ఉంటే అలసట మరియు నీరసము అనే మాట ఉండదు. ఫాస్ఫోమిన్ చురుకుదనమును తిరిగి యిస్తుంది. ఆకలిని అధికము చేస్తుంది. శక్తిని పెంపొందిస్తుంది. దేహములో రోగనిరోధక శక్తిని కలిగిస్తుంది. ఫాస్ఫోమిన్‌తో మీ కుటుంబములో అందరూ ఆరోగ్యముగా ఉంటారు.
ఫాస్ఫోమిన్..
ఆకుపచ్చని పండ్ల రుచిగల
విటమిన్ టానిక్
Shilpi-HPMA-31A/71

యులు లేక. వాటిని కాగితాలపైకి ఎక్కించాను ఒకసారి ఒక కథ తోచక పత్రికకు పంపినాను. అచ్చు అయినది. అడపా-దడపా సమయం చిక్కినప్పుడు ఏవో వ్రాస్తుండేవాడిని. ఒకరోజు అప్యాయంగా మేనమామ వచ్చి పలుకరించాడు. అతను వచ్చి చూచినట్టే అతనిని నేను అపరిచిత వ్యక్తిలా చూచి పంపివేశాను. వెధవ డబ్బు-పాపిష్టి డబ్బు అనే మాటలు నిరుపయోగం. డబ్బుకెంత విలువ ఉందో తెలిసి వచ్చింది. అందరికి దూరంగా నా ప్రపంచం నేను ఏర్పరుచుకొని ఉంటున్నాను. నాకు నమస్కరింపదగిన వ్యక్తి ఒక నారాయణగారే! నాతోపాటు అనేకులు ఆయన క్రింద ఉండేవారు.''

''మరి ఈ దొంగనోట్లకు-మీకు ఏమిటి సంబంధం?....'' ఆత్రంగా అడిగింది సుశీల.

''అదే చెప్పబోతున్నాను విను. అతని అపారమైన ఆదరణకు, అభిమానానికి పొంగిపోతూ, అతనికి ప్రతిగా ఏ విధమయిన సహాయం చెయ్యాలో తోచక కొట్టుకుపోయే వాడిని. అలాంటి సమయంలో నారాయణ నా సహాయం కోరినాడు. నేను సంతోషంగా అంగీకరించినాను. ఇరువురం అతని యింట్లో గల భూగృహం చేరినాం అక్కడి సరంజామా చూచి నా మతి పోయింది. దొంగనోట్లు అచ్చు వేసే యంత్రం. పది మంది పని వారు ఉన్నారు. 'బాస్!' అన్నాను నా ఆశ్చర్యాన్ని దాచుకోలేక. అక్కడ అందరూ అతన్ని బాస్ అనే సంబోధిస్తారు. 'ఏమిటి సుధీర్! అంత ఆశ్చర్యపోతున్నావు? రెండు సంవత్సరాల వరకు చక్కగా నోటు అచ్చు వేసే వారం.... యంత్రంలోని తంత్రములు తెలిసినతను కారు యాక్సిడెంటులో మరణించాడు. మూల పెట్టాం. నీకు మెకానిజమ్ తెలుసు. నీ సహాయం ఉంటే తిరిగి నా పని సాగుతుంది.' అతని మాటలు నోరు వెళ్ళబెట్టి విన్నాను. చరచరా పైకి వచ్చి హాల్లో కూలబడ్డాను. నా వెనకాలే నారాయణ వచ్చాడు. 'ఏమిటి సుధీర్! ఒంట్లో బాగుండలేదా?' నా భుజం తట్టాడు అతని చెయ్యి విదిలించి వేశాను అతను వచ్చి నా ఎదురుగా కూర్చున్నాడు. అంతవరకు నా పాలిట భగవంతుడుగా కనిపించిన నారాయణగారు యముడిలా కనిపించ సాగేరు. 'ఏమిటి సుధీర్! పని ఎప్పుడు ప్రారంభించాలని ...నీకు అనుకూలమైన సమయం చెప్పు?' అతను కుర్చీలో చేరబడి అడిగినాడు. 'నాకు అనుకూలమైన సమయమే లేదు. ఈ విషయంలో నన్ను క్షమించండి బాస్! ఈ మోసం నేను చేయలేను' అన్నాను. అతను పకపక నవ్వాడు. నేను ఆగిపోయాను. 'ఇప్పుడు చేస్తున్న వ్యాపారం మాత్రం న్యాయమైనదా సుధీర్? మనిషిని చూచి ఎప్పుడూ మోసపోవద్దు నేను ఎవరి విషయంలో



మోసపోలేదు గాని నీ విషయంలో మోస పోయాను. సాయం పొందేవాడివే గాని. అవసరమైతే సాయం చేసే వాడివి కావని తెలిసిపోయినది. పోనీలే! నాకేం బాధ లేదు. ఇంత తెలివితేటలున్నవాడు ప్రపంచంలో ఏ మూలనున్నా తన పొట్ట పోషించుకో గలడు.' అతని మాటలు విని సహించలేక పోయాను. అతని దగ్గరగా వెళ్ళి అతని చేతులు పట్టుకున్నాను. 'బాస్! అపార్థం చేసుకోవద్దు. నా సర్వస్వమూ మీది....దాన్ని అప్పగింపమన్నా యిస్తాను' అని ప్రాధేయ పడ్డాను. 'ఎందుకు సుధీర్, ఈ దుష్ప్రయత్నాలు! నీమీద నాకేం కోపంలేదు. వెళ్లు! నా పాట్లు నే పడతాను' అని అతను దూరంగా జరిగాడు. అతనికి ఆర్థిక యిబ్బందులే ఉండవచ్చునని తలిచాను. "బాస్! మీరు పొరపడుతుంటే చూస్తామా? బ్యాంకిలో యిరవై వేలుంది. తీసుకోండి. నా కారు అమ్మితే పది వేలు వస్తాయి. ఇప్పటి ధరలను బట్టి చూస్తే యింటికి యిరవై-ముప్పై కంటే ఎక్కువే వస్తాయి.... అవన్నీ తీసుకోండి' అన్నాను. అతను నావైపు తదేకంగా చూచి. 'సుధీర్! నీకు ఒక్క యిల్లుంది. నాకు యిక్కడా-విశాఖపట్నంలో కూడా మేడలున్నాయి. కార్లున్నాయి. అవి అమ్మితే వచ్చే డబ్బు ఏ మూలకు? లక్షలతో పని. ఇందులో నీకు ఇబ్బంది కలిగించే విషయమేమిటో అర్థం కావటం లేదు. నూటికి పది సీసి తెలుసా? మార్చినందుకు జాఘవాను, ..గ్గిస పది కానిస్తున్నాను. కావాలంటే, వ్రాసి యిస్తాను.' అతని మాటలు వింటుంటే ఏడ్వాలో నవ్వాలో తెలియలేదు

"నాకు డబ్బు అవసరము లేదు ప్రభుత్వాన్ని మోసగించడం కాదా? చట్టాన్ని వ్యతిరేకించటం కాదా! నన్ని రొంపిలోకి దించకండి" ప్రాధేయపడ్డాను.

"ప్రపంచము మోసంతో కూడుకున్నది సుధీర్. నీవు అన్నార్థుడివై అర్థించినవాడు యెవరయినా నీముఖంచూచారా! నేడు నీ కారు, నీ సూటు చూచి మోసపోతున్నారు. చట్టానికి వ్యతిరేకమైన పనులెన్నో చేస్తున్నాము. విదేశవస్తువులుతెచ్చి అమ్మమని చట్టము నిన్ను శాసించినదా! అనుమతించినదా? సుధీర్ ఒక్కటేమాట చెప్పు చాలు. నీవు నాకు సహాయం చేయాలని కోరుకుంటున్నావా? అవి హృదయపూర్వకంగా .... చెప్పు." నిలదీసి అడిగాడు. ఏం చెప్పను? ఎలా చెప్పను? ఎలా చెప్పితే అతడు నన్ను అర్థం చేసుకుంటాడు? "ఒక్క విషయము గుర్తుంచుకో సుధీర్! ఆ నాడు నేను గొప్ప సహాయం చేశానని అనటంలేదు కాని, నీకు దారి చూపాను. అదేగనక చెయ్యనట్టయితే, ఈ పాటికి నీ స్థితి యెట్లుండునో! బాబాయి మీది కసిచేత- హత్యో. ఆత్మహత్యోచేసి, చేసుకుని ఉండేవాడివి. మీ బాబాయి కొమ్ములుతిరిగిన బంటు. నువ్వుఏమాత్రం అతనిమీద దౌర్జన్యం చేస్తున్నావని తెలిసినా, ఏదో కేసుపెట్టి నిన్నుపది సంవత్సరాలపాటు కట, కటాలవెనుక ఉంచేవాడు. నీ జీవితం చీకటిలో గడిచేది." నాకు మండిపోయింది.

(సశేషము)

పదబంధ ప్రహేళిక

-శ్రీ శ్రీ

నవంబర్ పజిల్ క్లూ

అడ్డము

1. మావో
2. మగ శిల
6. హల్లు
7. చరఖా
9. మకరి
12. సుత్తి
14. వీడు
15. కరుణానిధి
16. హుకుం
17. పళ్లు
18. తెలుపు
20. వదినా
21. సమ్మె
22. రసికులు
23. డాంగే

నిలువు

1. మారీచసుబాహులు
3. గరిమ
4. లహరి
5. సఖా
8. రత్తి
10. కమ్యూనిజం
11. రెండు రెళ్ళు నాలుగే
13. ఆరుపులు
17. పని
18. తెమ్మెర
19. పుణుకు
20. వడి

ఈ నెల శ్రీశ్రీ పజిల్ ఒక తప్పుతో కూడా ఎవ్వరూ గెలుచుకోలేకపోయారు.

గమనిక !

అనివార్యకారణాలవలన ఈ నెల శ్రీశ్రీగారి పజిల్ పాఠకులకు అందించలేకపోయాము. వచ్చే నెలనుంచి మామూలే.

—మేనేజరు.

సినిమా

విశాలాంధ్ర అంతటా విజయవిహారం చేస్తున్న చిత్రం "పవిత్ర హృదయాలు"

శ్రీ విజయ వెంకటేశ్వర ఫిలింస్ "పవిత్ర హృదయాలు" సాంఘిక చిత్రం నవంబరు 24న విశాలాంధ్ర అంతటా విడుదలై విజయ విహారం చేస్తున్నది.

ఆంధ్ర, సీడెడ్ జయలక్ష్మి పిక్చర్స్ ద్వారా విడుదలైన ఈ చిత్రంలో పద్మశ్రీ ఎన్. టి. రామారావు, చంద్రకళ, గుమ్మడి, జమున, నాగయ్య, సత్యనారాయణ, రాజబాబు, సంధ్యారాణి, పెరుమాళ్ళు ముఖ్య పాత్రధారులు.

శ్రీ పి. యస్. రాజు నిర్మించిన ఈ చిత్రానికి సంగీతం టి. వి. చలపతిరావు, కథ: సూరన్న, కూర్పు: కందస్వామి, ఛాయ: కె. యస్. ప్రసాద్, దర్శకత్వం: ఎ. పి. త్రిలోక్‌చందర్ ఎం. ఏ. నిర్వహించారు.

కన్నతల్లి

భానూ మూవీస్ "కన్నతల్లి" చిత్రం యిప్పటికి దాదాపు పద్నాలుగు రీళ్లు పూర్తి అయింది. చిత్రంలో ఆరు పాటలలో ఐదు పాటలు చిత్రీకరించడం జరిగింది. మిగిలిన పాటను త్వరలో చిత్రీకరణకు సన్నాహాలు చేస్తున్నారు.

యువదర్శకులు శ్రీ టి. మాధవరావ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో శోభన్‌బాబు, సావిత్రి, చంద్రకళ, నాగభూషణం, ప్రభాకరరెడ్డి, పి. హెచ్. నారాయణరావు, రాజ్‌బాబు, పెరుమాళ్ళు, సంధ్యారాణి, రాధాకుమారి, పతకమూరి నాగభూషణం, మాస్టర్ విశ్వేశ్వరరావు, సెల్వం, రాము మున్నగువారు నటీనటులు.

శ్రీ పతకమూరి సుబ్బారాయుడు సమర్పిస్తున్న ఈ చిత్రానికి మాటలు-పాటలు: ఆచార్య ఆత్రేయ సంగీతం: కె. వి. మహాదేవన్; కెమెరా: మునీర్ అహ్మద్; కూర్పు: బి. గోపాలరావు; నిర్మాణ నిర్వహణ: పతకమూరి నాగభూషణం.

శ్రీయుతులు రుద్రరాజు సీతారామరాజు, డి. వివేకానందరెడ్డి యీ చిత్రనిర్మాతలు. అతి త్వరలో యీ చిత్రం పూర్ణా ద్వారా విడుదల కానున్నది.

రవీంద్ర ఆర్ట్సు పిక్చర్స్ 5వ చిత్రం షూటింగ్ ఆరంభం

రవీంద్ర ఆర్ట్సు పిక్చర్స్ బ్యానర్‌తో

తమ్మారెడ్డి కృష్ణమూర్తి నిర్మిస్తున్న 5వ చిత్రం షూటింగ్ ప్రారంభోత్సవం హైద్రాబాద్ సారథి స్టూడియోలో అక్టోబరు 25న భారీ ఎత్తున జరిగింది.

లక్ష్మి ఫిలింస్ మేనేజింగ్ పార్టనర్ శ్రీ శివరామకృష్ణయ్య, దర్శక-నిర్మాత శ్రీ వి. బి. రాజేంద్రప్రసాద్, బాబూ పిక్చర్స్ అధిపతి చేగొండి హరిబాబు, అన్నపూర్ణా ఫిలింస్ నిర్మాత డి. మధుసూదనరావ్ మొదలగు పెద్దలు, ప్రముఖులు విచ్చేసి తమ శుభాకాంక్షలు తెలిపారు.

పల్లెటూరులో హీరోయిన్ యింటి సెట్‌పై ఆరంభింపబడిన ఈ షూటింగ్‌కు లక్ష్మి ఫిలింస్ అధినేత, పార్లమెంటు సభ్యులు శ్రీ కె. యల్. యన్. ప్రసాద్ కెమెరా స్విచ్ ఆన్ చేశారు. విజయాధిపతి శ్రీ చక్రపాణిగారు క్లాప్ కొట్టారు. 25 నుండి 31 వరకు జరిగిన ఈ షెడ్యూలులో నాగేశ్వరరావు, వాణిశ్రీ, రావి కొండలరావు, బాలకృష్ణ, పద్మనాభం పాల్గొన్నారు.

పల్లెటూరి బావా-మరదళ్లుగా నాగేశ్వరరావు, వాణిశ్రీల సరసాలు ఈ షెడ్యూలులో చిత్రించిన హైలైట్ సన్నివేశాలు.

చదువుకోని సమర్థుడైన చలాకీ యువకుడు-పల్లెటూరి గడసరి పిల్లా మధ్య నడిచే నవరసభరిత గాథకు—ఆంధ్రప్రదేశ్ మారుమూల గ్రామకుటుంబ గాథ మూలం.

సారథి స్టూడియోస్‌లో హీరో యింటి సెట్‌పై నవంబరు 15 నుంచి 24 వరకు జరిగిన షూటింగ్‌లో మరికొన్ని రసవత్తర సన్నివేశాలను యువదర్శకులు టి. లెనిన్ బాబు ప్రతిభావంతంగా చిత్రీకరించారు.

సహకార దర్శకులుగా నాలుగు చిత్రాలకు పని చేసిన దర్శకుల్లో అతి చిన్నవాడైన శ్రీ లెనిన్‌బాబు దర్శకులుగా ఈ చిత్రనిర్మాణాన్ని ప్రతిభావంతంగా చకచకా సాగించడం మరో ప్రత్యేకత.

సహ తారాగణం - రామకృష్ణ, నాగభూషణం, సత్యనారాయణ, పద్మనాభం,

వారి .. తురు లక్ష్మి. రెండోవాడు రాము పొలంలో సేద్యం చేస్తూ మధును పట్నంలో చదివిస్తున్నాడు. ఆ ఊరు షావుకారు కూతురు రాధ రామూను ప్రేమించింది. కాని తన కుటుంబ శ్రేయస్సే లోకంగా కల రాము అది గుర్తించలేదు.

పొలం నుంచి వడ్లబండి తోలుకుంటూ రాము ఇంటికి వస్తున్నాడు. దారిలో చెట్టు మీద రాధ కూర్చుని మామిడికాయ తింటూంది. బండి చెట్టుక్రింద నుంచి వెడుతుంటే రాధ కర్రతో రాము తుండు గుడ్డ పైకి లాగింది. బండి ఆపి తువ్వా లిమ్మంటాడు. అందులో వడ్లు అమ్మిన డబ్బు కూడా వుంది. రామూ పైకి చూశాడు; రాధ నవ్వుతుంది.

రాము :—ఏయ్ రాధా! నువ్వా....! అప్పుడే తెల్లారిందా, చెట్లూ-పుట్టలూ ఎక్కి కోతిలా గెంతడానికి? తే-తే.... త్వరగా ఇంటికెళ్ళాలి.

రాధ :—ఊహూఁ.

రాము :—ఏయ్! నాతో తగాదా పెట్టు కున్నావా - నీ జడ పట్టుకుని చెట్టుకు కట్టే స్తాను.

రాధ :—అబ్బ! కబుర్లు చెప్పడమే కాని ముచ్చటకైనా ఆ పని చెయ్యలేడు పెద్ద మొగాడు.

రాము :—ఏం పొగరుగా వుందా వళ్ళు.

రాధ : ఊహూఁ - వగరుగా వుంది. కాయ కావాలా? అంటూ కాయ ఇస్తుంది. కొరికిన కాయ చూపి.—

రాము :—ఛీ-ఛీ, ఎంగిలి.

రాధ :—(నవ్వు)

రాము :—చెప్తుంటే నీ క్కాదూ - అందులో డబ్బుంది.

రాధ :—వచ్చి అందుకొంటే అంత కంటే విలువైనదే దక్కుతుంది.

రాము :—నిన్నూ విన్ను ఏం చేస్తానో చూడు - ఇస్తావా ఇవ్వవా?

రాధ :—ఇవ్వను.

రాము :—ఏయ్! ఇవ్వవూ! అంటూ బండి మీద నిలబడి కొమ్మ మీద నుంచి రాధను దింపుతాడు.



'పవిత్ర హృదయాలు'లో చంద్రకళ, శాంతకుమారి. ధూళిపాళ, జమున.

రాము :—అల్లరి చేస్తావా?

రాధ :—ఉండు నీ పని చెబుతా.

రాధను అల్లరి పెట్టి రాము తుండు తీసుకుంటాడు. రసవత్తరమైన ఈ సన్నివేశం నవభారత్ మూవీస్ వారి "రైతు కుటుంబం" లోనిది. రాముగా పద్మశ్రీ నటసామ్రాట్ అక్కినేని నాగేశ్వరరావు, రాధగా కాంచన నటించారు. వీరుగాక పద్మనాభం, రామకృష్ణ, సత్యనారాయణ, ధూళిపాళ, అంజలీదేవి, గీతాంజలి, సూర్యకాంతం, అనిత కూడా వున్నారు. అతిధి నటులుగా విజయలలిత, కృష్ణంరాజు, పద్మశ్రీ నాగయ్య పాల్గొన్నారు. సంభాషణలు; గొల్లపూడి; పాటలు: డాక్టర్ సి. నారాయణరెడ్డి, దాశరధి, కొసరాజు వ్రాయగా టి. చలపతిరావు సంగీతం సమకూర్చారు. దర్శకుడు: తాతినేని రామారావు. నిర్మాతలు: శ్రీ పి. ఏ. పూర్ణచంద్రరావు; లక్ష్మీ ఫిలింస్ ద్వారా డిసెంబరులో విడుదల కానుంది.

ప్రెస్ రిలేషన్స్ అండ్ పబ్లిసిటీ:— లక్ష్మీ ఎడ్వర్టయిజర్స్.

బుల్లెమ్మ—బుల్లోడు

నటుడు చలం సమర్పిస్తున్న రమణ చిత్ర వారి "బుల్లెమ్మ-బుల్లోడు" చిత్రం యిప్పటికి దాదాపు పూర్తి కావచ్చింది.

ఆరు పాటలు సర్వాంగ సుందరంగా చిత్రీకరించడం జరిగింది. జనవరిలో విడుదల కానున్న ఈ క్రొత్త తరహా చిత్రంలో చలం, విజయనిర్మల, విజయ లలిత (డబుల్ రోల్), బాలకృష్ణ, సాక్షి రంగారావు, సత్యనారాయణ, ధూళిపాళ, మిక్కిలినేని, రోజారమణి, పండరీబాయి ముఖ్య తారాగణం. కథ-మాటలు: రాజశ్రీ; సంగీతం: సత్యం; సహకార దర్శకుడు: సంతానం; దర్శకత్వం: పెండ్యాల నాగాంజనేయులు నిర్వహిస్తు న్నారు.

ఈ చిత్రం విశాలాంధ్ర అంతటా జనవరిలో శ్రీ ఫిలింస్ ద్వారా విడుదల కానున్నది.

శ్రీరామా ఆర్ట్సు

ప్రముఖ హాస్య నటుడు శ్రీ జి. వి. రామచంద్రరావు ఒక చక్కని సాంఘిక చిత్రాన్ని శ్రీ జి. వి. ఆర్. శేషగిరిరావు దర్శకత్వంలో నిర్మిస్తున్నారు. ఘంటసాల పాడిన శ్లోకంతో చిత్ర ప్రారంభోత్సవం జరిగింది. ఈ చిత్రంలో కృష్ణ, కాంచన ముఖ్య భూమికలు ధరిస్తున్నారు.

ఇల్లు - ఇల్లాలు

'అత్తలు-కోడళ్ళు' చిత్రం నిర్మించిన నందినీ ఫిలింస్ వారు తమ ద్వితీయ చిత్రం "ఇల్లు - ఇల్లాలు" షూటింగ్ అక్టోబర్ 25న విజయా కంబైన్స్‌లో శాస్త్రోక్తంగా ప్రారంభమయింది. ముహూర్తం షాట్‌లో కృష్ణ, వాణిశ్రీ, సూర్యకాంతం, రమాప్రభ పాల్గొన్నారు.

నవంబరు ఒకటినుంచి ఏనిమిది వరకు జరిగిన షెడ్యూలులో కృష్ణ, వాణిశ్రీలపై ఒక పాటను పిక్చరైజ్ చేయటం జరిగింది. ఇప్పటికి ఈ చిత్రం నాలుగు రీళ్ళు పూర్తయింది.

కె. వి. మహదేవన్ సంగీతసారధ్యం నిర్వహిస్తున్న ఈ చిత్రంలో మొత్తం ఆరు పాటలున్నాయి.

ప్రేక్షకుల అభిరుచికి అనుగుణంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి కథ: పి. మాలతీ దేవి, మాటలు: ఆరుద్ర, దర్శకత్వం: పి. చంద్రశేఖరరెడ్డి బి. ఏ., అసోసియేట్ డైరెక్టర్: పి. బ్రహ్మానందరావు.

కృష్ణ, వాణిశ్రీ, సూర్యకాంతం, రమాప్రభ, కృష్ణంరాజు, గుమ్మడి, లీలా రాణి, రాజబాబు, ప్రభాకరరెడ్డి ముఖ్య పాత్రలలో కనుపించనున్న ఈ చిత్రం అతి త్వరలో పూర్తిచేసి విడుదల చేసేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు.

చలన చిత్ర ప్రొడక్షన్ నెం 1

నూతన చిత్ర సంస్థ చలనచిత్ర వారు నిర్మిస్తున్న తమ తొలి చిత్రానికి యింకా పేరుఖాయంచేయలేదు. ఇప్పటికి ఏడురీళ్ళు పూర్తయింది. రికార్డు చేసిన అయిదు

పాటలలో ఒక పాటను రాజబాబు, లీలా రాణి, సంధ్యారాణి, రామ్మోహన్‌లపై చిత్రీకరించడం జరిగింది. ఎస్. హనుమంతరావు ఈ చిత్రానికి చక్కని సంగీత బాణీలు సమకూర్చుతున్నారు.

నాగభూషణం, కృష్ణంరాజు, నాగయ్య, రాజ్‌బాబు, లీలారాణి, సంధ్యారాణి, రామ్మోహన్, అల్లు రామలింగయ్య, రావి కొండలరావు, రమాప్రభ, ఛాయాదేవి, కె. వి. చలం, సాక్షి రంగారావు ముఖ్య పాత్రలలో కనుపించనున్న ఈ చిత్రాన్ని జనవరి 26న విడుదల చేయాలని నిర్మాత వి. జగన్మోహనరావు ప్రయత్నిస్తున్నారు. దర్శకత్వం: బి. వి. ప్రసాద్.

ఆంధ్ర విజయ పిక్చర్స్, రాయలసీమ బలరామ్ పిక్చర్స్ ద్వారా ఈ చిత్రం విడుదల కానున్నది.



పూర్ణా ఆర్ట్స
'కూతురు-కోడలు'లో
శోభన్‌బాబు, విజయలలిత.

అమ్మ మాట

"మా నాన్నని దేశాంతరాలు పట్టించిన ఆ ద్రోహుల సొమ్ముతోనే చదువుతున్నానమ్మా! నా కుటుంబాన్ని అధోగతికి లాగిన కిరాతకులు దానం చేసిన పుస్తకాలమ్మా ఇవి. నాకీ చదువూ వద్దు, ఈ పుస్తకాలూ వద్దు. వీటిని కాల్చి మసి చేసెయ్యాలి .. " అన్నాడు ఆవేశంతో రఘు.

"రఘూ! ఆ నీచుడి మీద కోపంతో చదువుల తల్లి సరస్వతినే కాలుస్తానంటావా? నావాళ్ళలో ఒక దుష్టుడుంటే ఈ కన్నతల్లినే కాలుస్తావురా?" అంది లక్ష్మి దుఃఖాన్నీ, ఆవేశాన్నీ దిగమింగుకుంటూ.

మరి 'అమ్మ మాట' మీద గురి కల ఆ కుమారుడు ఏం చేశాడూ అన్నదే ఈ చిత్ర కథాంశం. ఎంతో చిత్రవిచిత్రంగా వాస్తవికతకు దూరం కాని ఒక చక్కటి కుటుంబ ఇతివృత్తంతో బాటు, చిక్కటి తెలుగు వాతావరణాన్ని జత పరిచి-భమిడిపాటి రాధాకృష్ణ కథా సంభాషణలతో నిర్మింపబడిన ఈ చిత్రాన్ని వి. చంద్రరావు బి. ఏ. ఆనర్స్ దర్శ



చిత్రకళా ఫిలింస్ వారి "కిలాడీ బుల్లోడు"లో
ఒక చక్కని దృశ్యం.

ఇచ్చిన జి. వి. యస్. రాజుగారు విజయ లక్ష్మీ మూవీస్ బేనర్‌లో నిర్మించారు. సావిత్రి, శోభన్‌బాబు ఇరువురూ తల్లీ-కొడుకులుగా నటించిన ఈ చిత్రంలో వాణిశ్రీ, నాగభూషణం, ప్రభాకరరెడ్డి, సత్యనారాయణ, రాజబాబు, నాగయ్య, అల్లు రామలింగయ్య, సుజాత, లీలారాణి, బేబీ శ్రీదేవి ప్రభృతులు నటించారు. పాటలు: దేవులపల్లి, సి. నారాయణరెడ్డి; కొసరాజు; సంగీతం: రమేష్‌నాయుడు: ఛాయ: కన్నప్ప; కళ: వాలి; నృత్యం. వెంపటి సత్యం; కూర్పు: ఎన్. యస్. ప్రకాశం; సహ దర్శకత్వం: దుర్గా నాగేశ్వరరావు: ప్రొడక్షన్: నాగేంద్రరావు, శివరాజు; ప్రెస్ రిలేషన్: గోటేటి శ్రీరామారావు; అనిల్ ప్రకాష్ ఎంటర్‌ప్రైజస్ వారు నవయుగ ద్వారా ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నారు.

గోటేటికి 'విద్యా విశారద' ప్రదానం!

భీమవరం ఫిలిం ఫాన్సు అసోసియేషన్ కార్యదర్శి శ్రీ భట్టిప్రోలు మధుసూదనరావు యిలా తెలియ చేస్తున్నారు.

'మధురవాణి' పత్రికా సంపాదకుడూ. నవలా రచయితయైన గోటేటి శ్రీ రామా రావుకు మద్రాసులోని ఆయురైశ్వర్య ఆరోగ్య ఆశ్రమం అధ్యక్షులు శ్రీ స్వామి వేంకటేశ్వరానందుల వారు 'విద్యా విశారద' బిరుదు ప్రదాన మొనరించుట ఎంతగానో హర్షించదగినది.

ఎందర్నో అలరింప చేసిన "కుంతల" నవల రచనా వైశిష్ట్యాన్ని పురస్కరించుకుని - ఈ ఫౌండర్స్ అవార్డును గోటేటికి బహూకరించడం జరిగింది. రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి, సి. రాజగోపాలాచారి, బూర్గుల రామకృష్ణారావు, కె. ఎం. మున్షీ ప్రభృతులు లోగడ ఈ ఆశ్రమ కార్యకలాపాల్లో పాల్గొన్నవారు.

ఇంతటి విశిష్టత కల్గిన సంస్థ నుంచి శ్రీ గోటేటి గౌరవింపబడినందులకు ఆనందిస్తూ, వారికి పరమేశ్వరుడు ఆయురారోగ్య ఐశ్వర్యములు ప్రసాదించవలసినదిగా కోరుచున్నాం.

రిక్షా రాముడు

నవంబర్ 16న సెన్సారు కాబడిన శ్రీ విఠల్ అండ్ సేలం రాజకుమార్ ఫిలిమ్స్ వారి రంగుల చిత్రం "రిక్షా రాముడు" అన్నపూర్ణ ఫిలిమ్స్ ద్వారా అతి త్వరలోనే ఆంధ్రప్రదేశ్ అంతటా విడుదల కానున్నాడు.

'కొండ ప్రక్క తోటలో
కూనమ్రి చెట్టుంది



సత్యచిత్రా వారి 'తాసిల్దారుగారి అమ్మాయి'లో చంద్రకళ, శోభన్ బాబు.

కూనమ్రి చెట్టు కింద
లేడిపిల్ల నిలుచుంది
ఒడుపు చూచి వల వేస్తే
లేడిపిల్ల చిక్కుతుంది....'

—వంటి హృదయాలను పరవశింప జేసే పాటలతో ఎం. యస్. విశ్వనాథం, రాఘవులు కూర్చిన సుమధుర స్వరాలతో విడుదలకు సిద్ధంగా ఉన్న యీ చిత్రం విద్యాధికుడైన ఒక నవయువకుని రసమయ గాథ. చిరుద్యోగానికి వెరపక, రిక్షా తోలడానికి సంకోచించక, రిక్షా రాముడిగా నీతీ నిజాయితీలతో జీవనం సాగిస్తూండే

పరిస్థితుల్లో - తనకు అన్నం తెచ్చి పెడు తూండే తరుణీమణి అన్యాయాన్ని ఏ విధంగా ఎదుర్కొని న్యాయం చేకూర్చి నదీ - ఈ చిత్రం చెబుతుంది!

బి. విఠలాచార్య పర్యవేక్షణలో నవ రసభరితంగా తయారయిన ఈస్టుమన్ కలర్ చిత్రంలో ఎం. జి. రామచంద్రన్, పద్మిని. మంజుల, చో, అశోకన్, సుందర రాజన్, మనోహర్ ప్రభృతులు నటించిన యీ చిత్రంలో జ్యోతిలక్ష్మి, జయకుమారి లిరువురూ పసందైన నృత్యాలను చేశారు. మాటలు-పాటలు: రాజశ్రీ! ఛాయ: వి. రామమూర్తి; కళ: ఎస్. కృష్ణారావు; స్టంట్సు: శ్యామసుందర్; నృత్యం: చోప్రా, జయరాం; ప్రెస్ రిలేషన్: గోటేటి; దర్శకత్వం; ఎ. కృష్ణన్; నిర్మాతలు: ఎం. పి. కె. గోపాలస్వామి, బి. విఠలాచార్య.

బీదల పాట్లు


శ్రీ విఠల్ ప్రొడక్షన్సు అండ్ కో బేనర్‌లో పద్మశ్రీ అక్కినేని నాగేశ్వర రావు కథానాయకునిగా దర్శక-నిర్మాత శ్రీ బి. విఠలాచార్య నిర్మిస్తున్న సముజ్వల సాంఘిక చిత్రానికి "బీదల పాట్లు" పేరునే ఖాయం చేసినట్లు ప్రకటించారు. ఇంతవరకూ ఈ కథకు తగినట్లుగా ఎన్నో పేరులను పరిశీలనలో ఉంచారు. అన్నిట్లో కన్నా - అందరికీ అందుబాటులోనూ, ఆమోద యోగ్యంగా ఉండే 'బీదలపాట్లు' పేరునే నిర్ణయించారు.

'ఈ చిత్రంఆశించిన మేరకు వస్తూంది. పద్మశ్రీ అక్కినేని నాగేశ్వరరావుగారు ఎంతో చేలోడు వాదోడుగా ఉంటూ, తన పాత్రను అత్యంత నేర్పుతోనూ, శ్రద్ధతోనూ నటిస్తున్నారు. అనుభవ యోగ్యులైన పద్మశ్రీ నాగయ్యగారు కూడా ముఖ్య పాత్రను పోషిస్తున్న యీ చిత్రంలో గుమ్మడి, చంద్రమోహన్, రమణారెడ్డి, సత్యనారాయణ, రావుగోపాలరావు, సారధి, కాశీనాధ్ తాతా, ఏమూరి, చంద్రకళ, విజయలలిత, కృష్ణకుమారి, సూర్యకాంతం. బేబీ గౌరి, బేబీ మున్నీ, మాస్టర్ శేషగిరిరావు ప్రభృతులు నటిస్తున్నారు. రచన: డి. వి. నరసరాజు; పాటలు: సి. నారాయణరెడ్డి, కొసరాజు, జి. కె. మూర్తి; సంగీతం: కె. వి. మహదేవన్; ఛాయ: వెంకటరత్నం; కళ; జి. వి. సుబ్బారావు; సహకార దర్శకత్వం: జగన్నాధ్, జి. విశ్వనాధం: సహాయ దర్శకత్వం: అంజిబాబు. ప్రెస్ రిలేషన్: గోటేటి.

డిసెంబరులోనే పూర్తి కానున్న యీ చిత్రాన్ని 1972 సం॥ము ఫిబ్రవరి నెలలో అన్నపూర్ణ ఫిలిమ్సు వారు ఆంధ్ర ప్రదేశ్ అంతటా విడుదల చేయనున్నారు.

ప్రసాద్ ఆర్టు పిక్చర్స్
"భార్యా బిడ్డలు"

ఊహకి వాస్తవానికి మధ్య దూరం



శ్రీ సంజీవి మూవీస్ వారి "నీతి నిజాయితీ" చిత్రంలో కాంచన.

కొలపటం ఇంత సామాన్యమైన పని కాదు.

అందమైన వూహలతో గాలిలో తేలిపోతూ "జెర్ మోహన రంగా" అంటూ ఇంటి కొచ్చి వాలాడు—— ఎమ్మేస్సే ఫస్టు క్లాసులో పాసైన యువకుడు- మోహన్- రాగానే ఓ భయంకరమైన నిజం!

తల్లీ తమ్ముళ్ళు కూలి పనిచేసి తనను చదివించారన్నది!!

తెలియగానే హోరు గాలి దీపంలా వాణికి పోయాడు. చదువుకోవలసిన లేత వయసులో పసి పిల్లలు రెక్కలు ముక్కలు చేసుకుని తనని చదివించారన్నది తలచుకొని బాధపడ్డాడు.

తగిలిన వేలుకే దెబ్బ తగులు తుందన్నట్లు ఇంటి మీద జప్తు శేస్తామని బెదరించారు అప్పుల వాళ్ళు.

తర తరాల నుంచి వచ్చిన యింటిని

అమ్మేసి అప్పులు తీర్చి ఉద్యోగం వెతుక్కుంటూ మద్రాసు చేరాడు-మోహన్— "మిమ్మల్ని రెండు నెలలో అక్కడికే తీసుకుళతాను. మనం అక్కడే ఓ కొత్త ఇల్లు కొనుక్కుందాం— చెల్లెలి పెళ్ళి చేద్దాం— తమ్ముళ్ళని చదివిద్దాం'' అని కుటుంబానికి భరోసా యిస్తాడు.

ఉద్యోగాలు అంత సులభంగా బజార్లో దొరకవుగా! ధరపెట్టి ఉద్యోగాన్ని కొనుక్కొనే టాహతు మోహన్‌కు లేకపోయింది. ఆకస్మికంగా కలిసిన ఒక పాత స్నేహితుడు డా॥ మనోహర్ సాయంతో ఒక ఉద్యోగం దొరికే అవకాశం వచ్చింది. ఉద్యోగం యిస్తానన్న శ్రీమంతుడు రాజారావుకి ఓ కూతురుంది పేరు రాధ. తల్లి మరణం ఓ షాక్ కాగా కాళ్ళు చచ్చుబడిపోయాయి. ఆమె స్విజర్లండ్‌లో వ్యాధి నయం చేయించుకునేందుకు వెళ్ళింది. ఆ వ్యాధినయంకాదు-ఆమెనెప్పుడూ సరదాగా నవ్విస్తూ ఆడుతూ పాడుతూ ఉండేలా చేస్తే దానంతటదే తగ్గిపోతూందని నిపుణులు చెప్పారు. మొదటి పరిచయంలో కళాకీతనాన్ని గుర్తించిన రాజారావు ఉద్యోగం యిస్తానంటూ "నీకు పెళ్ళి అయిందా? మరేం లేదు—ఇంత పెద్ద ఆస్తినీ, ఉద్యోగాన్నీ చూసుకోవాలంటే ఇరవై నాలుగు గంటలూ ఇక్కడే ఉండాలి కనుక!'' అన్నాడు రాజారావు.

పెళ్ళి అయిందంటే ఉద్యోగం దొరకదేమోననే భయంతో భార్యా బిడ్డల్నీ తన్నే నమ్ముకున్న కుటుంబాన్నీ పోషించడం కోసం "పెళ్ళి కాలేదు" అని ఓ చిన్న అబద్ధమాడి ఉద్యోగం సంపాదించాడు. రాజారావు కూతురు రాధ స్విజర్లండ్ నుంచి వచ్చింది. నడవలేని ఆమె దీనస్థితి చూసి బాధ పడ్డాడు.

మానసికంగా ఆమెకే ఉద్రేకం వచ్చినా ఆమెకు ఫిట్సు వస్తాయి. కనుక జాగ్రత్తగా ఉండమన్న డాక్టరు సలహా మూలాన్న మోహన్ ఎప్పుడూ ఆమెను నవ్విస్తుండేవాడు.

కాలం గడిచింది. మోహన్ మూలంగా ఆమె పూర్ణారోగ్యవంతురాలై నడవడం ప్రారంభించింది..

అక్కడ పల్లెటూరులో మోహన్ భార్యా బిడ్డలు, మిగిలిన కుటుంబం మోహన్ని వెదుక్కుంటూ బస్తీ వచ్చారు. అనుకోకుండా వాళ్ళను కలుసుకొని మోహను వాళ్ళను మనోహర్ యింట్లో మకాం పెట్టాడు.

మోహన్ అంటే రాజారావుగారికి విపరీతమైన అభిమానం ఏర్పడింది. రాధ తనకు తెలియకుండానే మోహన్ని ప్రేమించడం మొదలు పెట్టింది. అది తెలిసి ఆమె నుంచి దూరంగాసాగాడు మోహన్. తనని నమ్ముకున్న భార్యాబిడ్డలు—తనని ప్రేమిస్తున్న రాధయిద్దరి మధ్య నలిగిపోయాడు-మోహన్ నిజంచెబుదామని ప్రయత్నించిన

కొద్దీ రాధ నగ్గర కాసాగింది. తనకూ భార్యా బిడ్డలున్నారని నిజం చెప్పేస్తే రాధ ఆషాక్‌కు తట్టుకోలేదు. ఆమె గుండె ఆగి పోతుంది. అలాగని తన భార్యా బిడ్డల్ని అన్యాయం చెయ్యలేడు. యీ పరిస్థితిలో "మీయిద్దరి మనసులు నాకు తెలుసు పెళ్ళికి ముహూర్తం పెట్టిస్తాను" అన్నాడు రాజా రావు.

రాధకు ఎంతో సంతోషం!!

తన భర్త రాధను పెళ్ళిచేసుకోబో తున్నాడని సుశీలకు తెలిసింది. రాజారావు నిర్చితార్థానికి ముహూర్తం నిర్ణయించాడు! మోహన్ ఏం చెయాలో తెలియక సతమత మౌతున్నాడు. రాధను పెళ్ళిచేసుకుంటే సుశీల మిగతా కుటుంబం గతేమిటి? రాధకు నిజం చెప్పేస్తే ఆమె స్థితి ఏమిటి??

నిజం తెలిసిన రాజారావు మోహన్ని ఏం చేస్తాడు?

చివరికి ఏమౌతుంది??

నిర్మాత: శ్రీ ఎ. వి. సుబ్బారావు. దర్శకుడు: తాతినేని రామారావు. రచన: ఆచార్య ఆత్రేయ. సంగీతం: కె. వి. మహాదేవన్. ఫోటోగ్రఫి: ఎస్. వెంకట రత్నం. ఆర్ట్: జి. వి. సుబ్బారావు.

తారాగణం: అక్కినేని నాగేశ్వరరావు. జగ్గయ్య. గుమ్మడి. రాజబాబు. జయల త కృష్ణకుమారి. సూర్యకాంతం మొదలగు వారు.

పగ పట్టిన పడుచు

లోగడ 'సతీ అనసూయ' చిత్రం నిర్మించిన శ్రీకాంత్ అండ్ శ్రీకాంత్ ఎంటర్‌ప్రైజెస్ వారు నిర్మిస్తున్న తాజా చిత్రం పేరు "పగ పట్టిన పడుచు"— లోగడ ప్రకటించినట్లు 'గుణ పాఠం' కాదు.

పడుచుపిల్ల మనసు ఎదురు లేని ప్రవాహం వంటిది పరిస్థితుల ప్రాబల్యం వల్ల ఆ పడుచుపిల్ల ఎంతకయినా వెను కాడదు. ముఖ్యంగా తన చుట్టూ వున్న సంఘం తనను మోసగించినపుడు. ఆ అబల సబలగా మారుతుంది. తన శక్తి చూపుతుంది....ఇదే యీ చిత్రంలోని ముఖ్యాంశం.

"పగ పట్టిన పడుచు" గా ఊర్వశి శారద నటిస్తున్న యీ చిత్రానికి హీరో హరనాధ్. ఇంకా ఎందరో అతిరధులు. మహారధులు నటిస్తున్న యీ చిత్రానికి దర్శకులు: శ్రీ వి. రామచంద్రరావు; నిర్మాతలు: శ్రీకాంత్ నహతా అండ్ శ్రీకాంత్ పటేల్; నిర్మాణసారధి: శ్రీ మధుభాయ్ పటేల్

డిసెంబరు-3 న "జేమ్స్‌బాండ్-777" విడుదల!

మయూర్ మూవీస్ వారు సర్వాంగ సుందరంగా నిర్మించిన "జేమ్స్‌బాండ్-777" చిత్రం డిసెంబరు-3వ తేదీన



ఎస్. ఆర్. కంబైన్స్ ప్రారంభోత్సవంనాడు స్విచ్ ఆన్‌చేస్తున్న అన్నపూర్ణా ఫిలింస్ డిస్ట్రిబ్యూషన్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కృష్ణప్రసాద్, కెమెరామేన్ కన్నప్ప తదితరులు.

ఆంధ్ర ప్రదేశ్ అంతటా విడుదల అవుతున్నది.

'చిన్నతనంలో, దారుణమైన పరిస్థితులలో తల్లిదండ్రులను పోగొట్టుకున్న కిషోర్ పెరిగి పెద్దవాడయి, తన తండ్రి వలె తాను కూడా బాధ్యతాయుతమైన ప్రభుత్వ అధికారిగా, దేశం కోసం, నేర నిర్మూలనం కోసం 'జేమ్స్‌బాండ్-777'గా చేసిన కృషి యీ చిత్రంలోని సారాంశం.

తెలుగు వారి అభిమాన జేమ్స్‌బాండ్ హీరోగా కృష్ణ. మూడు ముఖ్య భూమికల్లో ముగ్గురు సెక్స్ బాంబులు - జ్యోతిలక్ష్మి, విజయలలిత, విజయశ్రీ - పోటాపోటీల మీద నటించిన యీ చిత్రంలో ఒక నవ్యతతో పాటు ఎన్నో విశేషాకర్షణలు వున్నాయి. యువతరంచేత ఈలలు వేయిస్తూ, వయసుమళ్ళిన వారి మనసులు దోచుకుంటూ విడుదలవుతున్న యీ చిత్రానికి దర్శకత్వం శ్రీ కె. యస్. ఆర్. దాసు; నిర్మాతలు: శ్రీయుతులు బిక్కులాల్

అగర్వాల్, జి. పి. గుప్త. యు. యస్. నాయుడు....పూర్ణా విడుదల.

"నిజం చెబితే నమ్మరు"

హైదరాబాదు అజంతా స్టూడియోలో కృష్ణచిత్ర వారు నిర్మిస్తున్న తెలుగు సాంఘిక చిత్రం 'నిజం చెబితే నమ్మరు' షూటింగు పూర్తయింది. యీ చిత్రంలో హరనాథ్ ద్విపాత్రాభినయనం ఒక ప్రత్యేకత. దేవిక. విజయశ్రీ ముఖ్య పాత్రలు నిర్వహిస్తున్నారు. ఈచిత్రంలో శ్రీవిద్య. ప్రమీల. టి వి. భాను. విజయరేఖ. శ్రీనివాస్. సతీష్ అనేవారిని తెలుగుతెరకు తొలిసారిగా యీ చిత్రంలో పరిచయం చేస్తున్నారు.

ప్రముఖ హిందీ సంగీత దర్శకుడు పి. రామచంద్ర యీ చిత్రానికి సంగీతం. మాటలు గౌతమ్ వ్రాశారు. జి. కె. రెడ్డి నిర్మాత.

శ్రీ ఉమా ప్రొడక్షన్స్ ద్వితీయ చిత్రం

ఈస్టుమన్ కలర్ 'ఆది పరాశక్తి' సమర్పించిన శ్రీ ఉమా ప్రొడక్షన్స్. యిప్పుడు జేమ్సుబాండు టైప్ చిత్రాన్ని ఖాకీ, త్తున ఈస్టుమన్ కలర్‌లో శ్రీ ఎస్. వి. రంగారావు, కృష్ణ ముఖ్య భూమికలతో ప్రారంభించారు. కె యస్. ఆర్. దాస్ దర్శకత్వం వహిస్తున్న ఈచిత్రంలో జ్యోతిలక్ష్మి. విజయశ్రీ. జయకుమారి



శ్రీవిఠల్ & సేలం రాజకుమార్ ఫిలింస్ 'రిక్షారాముడు'లో మంజుల, ఎమ్. జి. ఆర్.

యింతవరకు ఎన్నికైన సెక్సీ బొంబులు ఒక కొత్త కథానాయికను యీ చిత్రంలో పరిచయం చేయదలచినట్లు నిర్మాత శ్రీ ఎస్. ఎస్. భట్ తెలిపారు. కథ.మాటలు. విశ్వప్రసాద్. సంగీతం: సత్యం. కెమెరా: కన్నప్ప నిర్వహించారు. ఎం. నాగేశ్వరరావు నిర్మాణ కార్యకలాపాలు చూస్తున్నారు. 1972 మార్చి నాటికి దీనిని రాజశ్రీద్వారా రిలీజ్ చేయనున్నారు.

"రంగేళి రాజా"

అచ్చమైన. స్వచ్ఛమైన తెలుగుభాషలోనే మన చిత్రాలన్నీ రూపొందింపబడుతున్నాయి. కాని, ఒక ప్రాంతానికిచెందిన



శోభన్‌బాబు చంద్రకళ జంట చూడముచ్చటగా వుంటున్నదట

విశిష్టలక్షణాలు గల భాషను ప్రయోగించి తద్వారా ఆంధ్ర ప్రజలను రంజింపజేసే ప్రయత్నం చాల తకు వచిత్రాలలో జరిగింది. ఈ ప్రయోగంతో అత్యుత్తమ ఫలితాన్ని పొందిన అద్వితీయ చిత్రం వసంత కుమార్ ప్రొడక్షన్స్ వారి 'రంగేళి రాణి'

ప్రఖ్యాత తార జయలలిత ప్రప్రథమంగా ద్విపాత్రాభినయం చేసిన యీ చిత్రంలో పల్లెటూరు రికార్డు డేన్సరుగా నటించిన పాత్రకు అచ్చమైన విశాఖజిల్లా భాష ఉపయోగించబడినది. ఇది ఆంధ్ర ప్రేక్షకు లందరినీ హాస్యాల్లో సొంతో ముంచెత్తగలదు.

ఈ చిత్రంలో నటించిన యం. రామచంద్రన్, ప్రఖ్యాత హాస్యన 'చో' అశోకన్. వి. కె. రామస్వా అందాలతార లక్ష్మి, సచ్చు తమ పాత్రలను అపూర్వంగా నటించారు.

ఒక సరికొత్తసాంఘిక ఇతివృత్తం అద్భుతమైన రంగులతో నిర్మించ యీ చిత్రానికి దర్శకుడు నీలకం సంగీత దర్శకుడు, యం. యస్. వి నాధం. సాహిత్యక ర్త: అనిసెట్టి, కూ కె. దాశరధి, నిర్మాత: వసంతకుమార్